ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
22-9-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 233 పేజీలు : 10+4 వెల : 6.50

కేంద్ర ప్రభుత్వం నుంచి స్మార్ట్‌ఫోన్లకు 'అలర్ట్‌మెసేజ్' 5లో
జినోమ్ వ్యాలీని 250 ఎకరాల్లో విస్తరిస్తాం: మంత్రి కెటిఆర్ 7లో

# మహిళకు పట్టం

## 'పెద్దలు' ఓకే



### చరిత్రాత్మక 33% మహిళా రిజర్వేషన్ బిల్లుకు పార్లమెంటు ఉభయ సభలు ఆమోదం

10 గంటలు పైగా సాగిన చర్చ

'నారీశక్తి వందన్ అధినియమ్' పేరుతో చట్టరూపం దాల్చనున్న బిల్లు

3 దశాబ్దాలు సాగిన నిరీక్షణకు తెర

బిల్లుకు మద్దతు ఇచ్చిన సభ్యులందరికి ధన్యవాదాలు తెలిపిన ప్రధాని మోడీ

**బిల్లుకు అనుకూలం-215: వ్యతిరేకం -0**

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాజ్యసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. చరిత్రాత్మకంగా నిలిచిన ఈ బిల్లు ఇపుడు చట్టరూపంలోకి వస్తోంది. నారీశక్తి వందన్ అధినియమ్‌పేరుతో కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్‌మేఘవాల్ ఈ బిల్లును గురువారం రాజ్యసభలో ప్రవేశపెట్టగా సుదీర్ఘంగాచర్చించారు. అనంతరం ఎలక్ట్రానిక్ పద్ధతిలో ఓటింగ్‌ప్రక్రియ నిర్వహించగా సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ బిల్లుకు అనుకూలంగా 215 మంది ఓటువేసారు. పార్లమెంటు ఉభయసభల్లోనూ ఈ చరిత్రాత్మక బిల్లు ఆమోదం పొందడంతో దాదాపు మూడుదశాబ్దాల నిరీక్షణకు తెరపడింది. జనాభా గణన, పునర్విభజన తర్వాత ఈబిల్లు చట్టరూపంలో అమలులోకి వస్తుంది. అంటే 2029 నాటికి మొత్తం పూర్తిస్థాయిలో 33శాతం మహిళలకు రిజర్వేషన్ అమలవుతుందని రూఢి అయింది. ఈబిల్లుపై పార్లమెంటులో చేపట్టిన చర్చల్లో ఉభయసభలనుంచి వివిధ పార్టీలకు చెందిన 132 మంది సభ్యులు భాగస్వాములయ్యారని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ఈ చర్చలోని ప్రతిపదం రాబోయే ప్రయాణంలో అందరికీ ఉపయోగకరమని ప్రతి విషయానికి దాని సొంతప్రాముఖ్యత విలువ ఉంటాయన్నారు. బిల్లుకు మద్దతు ఇచ్చినందుకు ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలుతెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ఈనెల 19న లోక్‌సభలో అర్జున్ రామ్‌మేఘవాల్‌ప్రవేశపనెట్టగా 20వ తేదీవరకూ చర్చజరిగింది. సుదీర్ఘ చర్చ అనంతరం నిర్వహించిన ఓటింగ్‌లో 454 మంది ఎంపిలు అనుకూలంగాను ఇద్దరు అంటేమజ్లిస్ పార్టీకి చెందిన ఇద్దరే ఇద్దరుసభ్యులు వ్యతిరేకంగా ఓటువేసారు.బిల్లును వచ్చే ఎన్నికల అనంతరం ఏర్పడే కొత్తప్రభుత్వం డిలిమిటేషన్‌కమిషన్ ఏర్పాటుచేస్తుందని, జనాభా గణనకూడా పూర్తయ్యాక పునర్విభజన కసరత్తు ప్రారంభం అవుతుందని, అంటే 2029 నాటికి మహిళా రిజర్వేషన్లు లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల్లో అమలు అవుతాయని లోక్‌సభలో ప్రసంగిస్తూ హోంమంత్రి అమిత్‌షా వెల్లడించిన సంగతి తెలిసిందే. ఒక ఒబిసిలకు ప్రత్యేకకోటా అమలుచేయాలని, 2024 ఎన్నికలకుముందునుంచే ఈ మహిళా రిజర్వేషన్ బిల్లును అమలుచేయాలని కాంగ్రెస్‌పార్టీతోపాటు ఇండియా కూటమి డిమాండ్‌చేసింది. బిల్లులోని లోటుపాట్లను సరిచేస్తామని అపోహలు వద్దని అమిత్‌షా సభ్యులకు విజ్ఞప్తిచేయడంతో ఓటింగ్‌లో పూర్తి మద్దతుతో బిల్లు ఆమోదం పొందింది. కొత్తపార్లమెంటు భవనంలో నిర్వహించిన ప్రత్యేకసమావేశాల్లో మొట్టమొదటి బిల్లుగా మహిళా రిజర్వేషన్ బిల్లుకు అపూర్వ మద్దతు లభించడంపట్ల ఎన్డీయే మిత్రపక్షాలతోసహా సంబరాల్లో మునిగిపోయాయి. ఐదురోజులపాటు నిర్వహించేప్రత్యేక సమావేశాల్లో ఇండియా పేరును భారత్‌గా మార్చేందుకు బిల్లు వస్తుందని, ఉమ్మడిపౌరస్మృతి సవరణ బిల్లు ప్రవేశపెట్టవచ్చని, ఒకే దేశం ఒకే ఎన్నిక బిల్లు ≫2

**కూలీ నం.1** 2లో



ఢిల్లీలోని ఆనంద్ విహార్ స్టేషన్‌లో గురువారం కొద్ది సేపు రైల్వే కూలీగా అవతారం ఎత్తిన రాహుల్

## కాసేపు రాహుల్ రైల్వే కూలీ!

# ఓటర్ నమోదుకు ఆధార్ ఐచ్ఛికమే!

స్పష్టం చేసిన ఇసి

సుప్రీం కోర్టుకు అండర్ టేకింగ్ సమర్పించిన కేంద్ర ఎన్నికల సంఘం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్21:** ఓటరు నమోదు కార్యక్రమానికి ఆధార్ కార్డు తప్పనిసరి కాదని, ఇది ఐచ్ఛికమని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఈ మేరకు ఫారమ్ 6బీలో అవసరమైన మార్పులు చేస్తామని సర్వోన్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టుకు తెలిపింది. ఓ రిటీ పిటీషన్ విచారణ సందర్భంగా సుప్రీం కోర్టుకు అండర్ టేకింగ్‌ను సమర్పించింది. ఇప్పటికే 66 కోట్లకు పైగా ఆధార్‌కార్డులను ఓటర్ కార్డులతో జత చేసినట్లు తెలిపింది. రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్ట్రోరల్స్ ≫2



## ముదిరిన రగడ

కెనడా పౌరులకు వీసాలు నిలిపివేసిన కేంద్రం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** ఖలిస్థానీ అంశంలో భారత్, కెనడా మధ్య నెలకొన్న దౌత్యపరమైన ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. భారత్‌కు వచ్చే కెనడా పౌరులకు వీసాల జారీని కేంద్ర ప్రభుత్వం నిలిపివేసినట్లు తెలుస్తోంది. నిర్వహణ కారణాలతో కెనడాలో వీసా సర్వీసులను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. తదుపరి నోటీసులు ఇచ్చేంత వరకు ఈ రద్దు కొనసాగుతుందని పేర్కొన్నాయి. దీనిపై కేంద్ర విదేశాంగ శాఖ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. అయితే కెనడియన్ల వీసా దరఖాస్తులను ప్రాథమికంగా పరిశీలించేందుకు ఏర్పాటైన ఓ ప్రైవేట్ ఏజెన్సీ మాత్రం తమ వెబ్ సైట్‌లో ఈ విషయాన్ని ప్రకటించింది.' నిర్వహణ కారణాలతో సెప్టెంబరు 21 నుంచి తదుపరి నోటీసు వచ్చే వరకు భారత్ వీసా సర్వీసులు రద్దు' అని ఆ ఏజెన్సీ వెల్లడించింది. ఖలిస్థానీ సానుభూతిపరుడు హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్యకు భారత్‌తో సంబంధం ఉందంటూ కెనడా ప్రధాని జస్టిన్‌ట్రూడో చేసిన ఆరోపణతో ≫2

## రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీ మృతి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:** రాజమండ్రి రూరల్ మండలంలోని ధవళేశ్వరానికి చెందిన గంజేటి వీరవెంకట సత్యనారాయణ (19) దోపిడీ కేసులో రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. ఇటీవల టైఫాయిడ్, రక్తపు వాంతులు కావడంతో చికిత్స పొందుతూ డెంగ్యూ రావడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. దీంతో అతడిని ఈనెల 19వతేదీ అర్ధరాత్రి కాకినాడ జీజీహెచ్‌కు చేర్చారు. ఈ మేరకు చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ఈ విషయం జైళ్ళ శాఖ డిఐజి రవి కిరణ్ మాట్లాడుతూ ప్లేట్లెట్స్ పడిపోవడంతో 7వతేదీన రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని అక్కడ పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం కాకినాడకు తరలించగా మృతి చెందాడని చెప్పారు. జైలులో దోమల నివారణకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

## నీట్ పిజి కటాఫ్ తొలగింపు

సున్నా మార్కులొచ్చినా నీట్ పిజి సీటు

ఎంసిసి కీలక నిర్ణయం

మూడో రౌండ్ కౌన్సెలింగ్‌కు తెలంగాణ హెల్త్ యూనివర్సిటీ నోటిఫికేషన్

**హైదరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** ఆ తెలంగాణ మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ (ఎంసీసీ) మూడో రౌండ్ కౌన్సెలింగ్ కోసం కీలక నిర్ణయం తీసుకుంది. నీట్ పీజీ మెడికల్ కౌన్సెలింగ్‌లో మూడోరౌండ్‌లో కటాఫ్ మార్కులను సున్నాగా ఎంసీసీ నిర్ణయించింది. ఇది అన్ని కేటగిరీలకు వర్తిస్తుందని స్పష్టం చేసింది. కటాఫ్ మార్కులను తొలగించిన నేపథ్యంలో మూడో రౌంట్‌లో పీజీ సీట్ల కౌన్సెలింగ్ కోసం కొత్తగా దరఖాస్తు చేసుకునేందుకు విద్యార్థులకు అవకాశం కల్పిస్తున్నట్టు ఎంసీసీ ప్రకటించింది. అయితే ఇప్పటికే 3వ రౌండ్ కౌన్సెలింగ్ కోసం దరఖాస్తు చేసుకున్న వారు కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని.. వారు కేవలం ఆప్షన్లను ఇస్తే సరిపోతుందని ఎంసీసీ స్పష్టం చేసింది. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ నిర్ణయం మేరకు అర్హత పరీక్షల మార్కులను తగ్గించినట్టు ఎంసీసీ పేర్కొంది. వాస్తవంగా ఈ ఏడాది నీట్ పీజీ కౌన్సెలింగ్ కటాఫ్ మార్కులను జనరల్ వారికి 291గా.. ఎస్సీ, ఎస్టీ, ఈసీలకు 257గాను.. దివ్యాంగులకు 274గా పేర్కొని మొదటి రెండు రౌండ్స్‌లో కన్వీనర్ కోటాలో సీట్ల భర్తీ పూర్తి చేశారు. అయితే మూడో రౌండ్‌లో నీట్ పీజీలో సున్నా మార్కులొచ్చినా.. కౌన్సెలింగ్‌కు అర్హత ఉన్నట్టుగా నిబంధనలను మార్చారు.

**13 వేల సీట్లు అందుబాటులో..**

దేశ వ్యాప్తంగా ఉన్న వైద్య కళాశాలల్లో మూడోరౌండ్ కౌన్సెలింగ్‌కు 13వేల సీట్లు అందుబాటులో ఉన్నాయి. దేశ వ్యాప్తంగా ఉన్న మెడికల్ కాలేజీల్లో కొన్ని పీజీ కోర్సుల్లో చేరేందుకు విద్యార్థులు ఆసక్తి చూపడం లేదు. వాటిలో పారాక్లినికల్, అనాటమీ, పిజియాలజీ, బయోకెమెస్ట్రీ వంటి కోర్సులున్నాయి.

నీట్ పీజీ కటాఫ్ మార్కులను తగ్గించిన నేపథ్యంలో మూడో రౌండ్ పీజీ సీట్ల భర్తీ కోసం విద్యార్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నట్టు కాళోజీ హెల్త్ యూనివర్సిటీ ప్రకటించింది. దరఖాస్తులను ఈ నెల 24 వరకు స్వీకరించనున్నట్టు వర్సిటీ ప్రకటించింది. ధృవపత్రాల పరిశీలన అనంతరం తుది మెరిట్ జాబితాను విడుదల చేయనున్నట్టు అధికారులు ప్రకటించారు.



## కాంగి'రేసు'లో 300 మంది!

వడివడిగా స్క్రీనింగ్ కమిటీ పరిశీలన

ఇంకా నడుస్తున్న బుజ్జగింపుల పర్వం

నెలాఖరులోగా 50 మంది పేర్లు వెల్లడి!

**హైదరాబాద్,సెప్టెంబర్ 21,ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభ ఎన్నికలలో గెలుపు అభ్యర్థుల ఎంపిక కోసం ఓవైపు స్రీనింగ్ కమిటి కసరత్తు చేస్తూనే మరోవైపు కత్తిమీద సాములా మారింది.స్క్రీనింగ్ కమిటీ న్యూఢిల్లీలో గురువారం నిర్వహించిన సమావేశంలో చైర్మన్ మురళీధరన్ ముందుకు 119 నియోజకవర్గాలకుగాను 300 పేర్లు పరిశీలనకు వచ్చాయి. ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ సిఫార్సు చేసిన మూడువందల పేర్లలో ఎన్నికల కమిటికి స్క్రీనింగ్ కమిటి నివేదించనున్నది. గురువారం సమావేశంకు తెలంగాణ నుంచి ఏఐసిసి ఇంచార్జ్ మాణిక్‌రావ్ ఠాక్రే, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సిఎల్‌పి నేత భట్టీ విక్రమార్క, కొమటిరెడ్డి వెంకటరెడ్డి, మధుయాష్కీ హాజరైనారు. స్క్రీనింగ్ కమిటీ వార్ రూమ్‌లో అభ్యర్థుల ఎంపికతోపాటుగా కాంగ్రెస్ పార్టీ విస్తృతంగా జనంలోకి వెళ్ళడానికి బస్సుయాత్ర వంటి ఎత్తుగడలు వేస్తూనే మరో వైపు ఎమ్మెల్యే అభ్యర్థుల ఎంపిక తరువాత తలెత్తే తిరుగుబాట్లు కనిష్ఠస్థాయికి తగ్గించే విధంగా వ్యూహాత్మకంగా పావులు కదుదపుతోన్నది. ఒకటి కంటే ఎక్కువ మంది దరఖాస్తు చేసుకున్న నియోజకవర్గాల్లో అదిష్ఠానం బుజ్జగింపుల పర్వం కూడా మొదలు పెట్టింది. ప్రత్యామ్నాయ ప్రతిపాదనలతో టికెట్టు తిరస్కరణకు గురికాబోయే వారిని మానసికంగా సన్నద్ధం చేస్తున్నది.27 నియోజకవర్గాల్లో అభ్యర్థుల ఎంపిక అత్యంత విషమ పరీక్షగా అదిష్ఠానంకు మారింది. శాసనసభకు టికెట్టు కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఎవరు కూడా అసంతృప్తి చెందకుండా,తిరుగుబాట్లు తలెత్తకుండా వివాదరహితంగా స్క్రీనింగ్ కమిటీ రూపొందించే జాబితా వుండేలా కమిటీ చైర్మన్ మురళీధరన్, సభ్యులు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు తెలిసింది. లోక్‌సభలో అభ్యర్థిగా, కొంత మందికి, ఎమ్మెల్సీలుగా మరికొంత మందికి, నామినేటెడ్ పదవులు ఆశ చూపుతూ సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిసింది. తిరుగుబాట్లు ప్రమాదంను కనిష్ఠస్థాయికి తగ్గించి కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటి జాబితా సమర్పించేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తాయని అందరు ఉత్కంఠంగా ఎదురురు చూస్తున్నారు. టికెట్ల కోసం దరఖాస్తులు చేసుకున్న రోజు నుంచి తమకే టికెట్టు వస్తుందని గట్టి నమ్మకంతో ఇప్పటికే ఆయా నియోజకవర్గాల్లో ప్రచారం కూడా మొదలు పెట్టినారు. మాజీ ఎంపిలు పొన్నం ప్రభాకర్, మధుయాష్కీ గౌడ్‌లు ఎమ్మెల్యేలుగా పోటీ చేయాలనుకోవడంతో ఆ రెండు నియోజకవర్గాల్లో ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ రెండు ధృవాలుగా చీలిపోయింది. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలో టికెట్టు ఆశించే ఇరువర్గాలు వీధుల్లో బలప్రదర్శనకు తోపులాటకు దిగుతున్నారు.2014లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపాలైన మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి స్థానికుడైన నన్ను కాదని కరీంనగర్ స్థానికుడికి ఎలా ఇస్తారనే ప్రశ్నను అధిష్ఠానంకు సందిస్తున్నారు. ప్రవీణ్‌రెడ్డి ఇప్పటికే ఆయన ఇలాఖాలో ప్రచారంతో ≫2

## ఆసిఫాబాద్ కలెక్టరేట్‌కు తాళాలు

11వ రోజుకు అంగన్వాడీ కేంద్రాల బంద్

**హైదరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణలో ఉద్రిక్తతల మధ్య అంగన్వాడీల సమ్మె కొనసాగుతోంది. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 70 వేల మంది అంగన్వాడీ ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె గురువారం నాటికి 11వ రోజుకు చేరింది. రాష్ట్రంలోని ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద గురువారం ఆందోళన చేస్తున్న అంగన్వాడీలపై పోలీసులు జులుం ప్రదర్శించారు. కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున అంగన్వాడీ టీచర్లు, ఆయాలు ధర్నాకు దిగారు. జిల్లా కలెక్టరేట్ గేట్‌కు తాళాలు వేసి లోపలి వైపు అధికారులు ఎవరూ వెళ్లకుండా బైఠాయించారు. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటలవ వరకూ నినాదాలు చేస్తూ భీష్మించుకుని కూర్చున్నారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి కలెక్టరేట్ గేటుకు వేసిన ≫2



## ల్యాండర్, రోవర్‌లపై ఉత్కంఠ

అందరి దృష్టి చంద్రయాన్-3పైనే

**శ్రీహరికోట (తడ), సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** అంతరిక్షంలో ప్రపంచ రికార్డు సాధించిన ఇస్రో శాస్త్రవేత్తలు జాబిల్లి దక్షిణ ధ్రువంపై నిద్రాణ స్థితిలోఉన్న విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లను మేల్కొలపడానికి కౌంట్‌డౌన్ మొదలుపెట్టారు. శుక్రవారం ఈ రెండు పరికరాలు మరోసారి రీఛార్జ్ అయి చంద్రునిపై పరిశోధనలు ప్రారంభిస్తే ప్రపంచ అంతరిక్ష శాస్త్రవేత్తల నూతన పరిశోధనలకు సరికొత్త ఆయుధం దక్కనుంది. గత నెల 23న చంద్రుని దక్షిణ ధ్రువంపై క్షేమంగా దిగిన భారత మూడవ చంద్రయాన్ అనుకున్న విధంగా లక్ష్యాన్ని సాధించింది.సాఫ్ట్ ల్యాండింగ్ కావడంతో పాటు 14 రోజుల ≫2

# 'హస్తం'వైపు 'కమలం' నేతల చూపు!

'విజయభేరి' తర్వాత మారుతున్న వ్యూహాలు

బిఆర్ఎస్‌కు కాంగ్రెస్సే ప్రత్యామ్నాయమని యోచన

గ్యారెంటీల ప్రచారానికి అక్టోబర్‌లో బస్సు యాత్ర



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్21:** కాంగ్రెస్ రాష్ట్రంలో ఇటీవల ఆరు గ్యారంటీల ప్రకటన, విజయభేరీ సభ విజయవంతం కావడంతో ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహంగా ఉన్నారు. టిక్కెట్ల ఖరారు కోసం ఆ పార్టీ స్క్రీనింగ్ కమిటీ రెండు రోజులుగా కసరత్తు చేస్తున్న విషయం తెలిసిందే. బిజెపి మాత్రం టిక్కెట ఎంపికపై ఇంకా దృష్టి పెట్టలేదు. మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్ ఆమోదించడంతో ఆ విషయాన్ని జనంలోకి తీసుకెళ్లేందుకు అక్టోబర్‌లో విస్తృతమైన కార్యక్రమాలను చేపట్టింది. ఈమేరకు తెలంగాణ రాష్ట్రంలో ప్రధాని నరేంద్రమోడీ, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపీ నడ్డా, కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షాలను రాష్ట్ర బిజెపి ఆహ్వానించి అక్టోబర్ మొదటి వారంలో పలు సభలు నిర్వహించేందుకు ప్రణాళికను రూపొందిస్తోంది. కానీ బిజెపిలో ఇంకా లుకలుకలు ఉండటంతో గ్రూప్ తగాదాలు అంతర్గతంగా పెరిగిపోతున్నాయి. ఈ నేపథ్యంలో పలువురు బిజెపి నేతలు, కొందరు మాజీ ఎంపీలు కాంగ్రెస్‌లో చేరేందుకు సన్నద్ధమవుతున్నారని సమాచారం. ≫2



ఢిల్లీలోని ఆనంద్ విహార్ స్టేషన్‌లో గురువారం రైల్వే కూలీల సమస్యలు వింటున్న రాహుల్‌గాంధీ

# కాసేపు రాహుల్ రైల్వే కూలీ!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గురువారం మాస్ లుక్కులో కనిపించారు. ఢిల్లీలోని ఆనంద్ విహార్ రైల్వే స్టేషన్‌లో కొద్దిసేపు కూలీగా పనిచేశారు. ఈ సందర్భంగా అక్కడి కూలీలతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. రాహుల్ తమను కలవాలని రైల్వే కూలీలు సామాజిక మాధ్యమంలో కోరిన విడియో ఇటీవల వైరల్‌గా మారిన విషయం విదితమే. దీనికి రాహుల్ స్పందించారు. గురువారం ఆయనే స్వయంగా ఆనంద్ విహార్ రైల్వే స్టేషన్‌కు వెళ్లారు. ఈ సందర్బంగా అక్కడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇందుకు సంబంధించిన విడియోను కాంగ్రెస్ పార్టీ తన అధికారిక ఎక్స్ ఖాతాలో పంచుకొంది. భారత్ జోడో యాత్రకు దీనిని కొనసాగింపుగా అభివర్ణించింది. ఆ విడియోలో రాహుల్ గాంధీ రైల్వే కూలీ వలే సామాన్లు మోస్తున్న దృశ్యాలు కూడా ఉన్నాయి. ప్రస్తుతం ఈ విడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. భారత్ జోడో యాత్ర ముగిసిన తర్వాత కూడా రాహుల్ ప్రజలతో మమేకమవుతూనే ఉన్నారు. అందుకు సంబంధించిన విషయాలను కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వేదికగా పంచుకుంటోంది.

# ఓటర్ నమోదుకు ఆధార్ ఐచ్ఛికమే!

≫ సవరణ రూల్స్ 2022 కింద ఆధార్ తప్పనిసరి కాదని పేర్కొంది. ఎన్నికల గుర్తింపుకార్డుతో ఆధార్ నెంబర్‌ను అనుసంధానం చేసేందుకు వీలుగా కేంద్రం గత ఏడాది జూన్‌లో ఓటర్ల నమోదు(సవరణ ) రూల్స్ 2022ని నోటిఫై చేసింది.తెలంగాణ కాంగ్రెస్ నేత నిరంజన్ అభ్యంతరం వ్యక్తం చేస్తూ రిట్ పిటీషన్ దాఖలు చేశారు. ఈ పిటీషన్‌పై చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్టీవాలా,జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ క్రమంలో కేంద్ర ఎన్నికల సంఘం అండర్ టేకింగ్‌ను సమర్పించింది. అండర్ టేకింగ్‌లో ఫారం 6,ఫారం 6బీలో అవసరమైన మార్పులు చేస్తామని తెలిపింది. ఓటర్ల నమోదు(సవరణ) రూల్స్ 2022లోని రూల్ 26బీ ప్రకారం ఆధార్ నెంబర్ సమర్పణ తప్పనిసరి కాదని తెలిపింది.

**ఫారం 6లో మార్పులు చేపట్టాలి, కేంద్ర ఈసీకి కాంగ్రెస్ నేత నిరంజన్ లేఖ**

ఓటరు నమోదు ఫారంలో స్పష్టమైన మార్పులు చేపట్టాలని సుప్రీమ్ కోర్టు ఆదేశించడంపై తెలంగాణ కాంగ్రెస్ హర్షం వ్యక్తం చేసింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ ఆధ్వర్యంలో జస్టిస్ మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం ఈ తీర్పు ఇవ్వడం అభినందనీయమని ఆ దిశగా చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ సీనియర్ వైస్ ప్రసిడెంట్ జి. నిరంజన్ భారత ఎన్నికల ముఖ్య ఎన్నికల కమీషనర్‌కు రాజీవ్ కుమార్‌కు లేఖ రాశారు.

ఓటరు నమోదులో ఆధార్ తప్పనిసరికాదని ఎన్నికల కమీషన్ సుప్రీమ్ కోర్టుకు తెలిపినపుడు ఫారం 6 లోఎందుకు మార్పులు చేయడంలేదని ప్రశ్నించారు. ఐదు రాష్ట్రాలో జరిగే ఎన్నికలకు ముందుగానే సవరించిన ఫారం 6 విడుదల చేయాలని ఆయన కోరారు. దేశంలో ఇప్పటి వరకు 66,23,00,000 మంది ఆధార్‌తో అనుసంధానం చేసుకున్నారని తెలిపారు. 2022 రూల్ 26బి ప్రకారం ఆధార్ తప్పనిసరికాదని కోర్టు చెప్పిన మాటలు నిరంజన్ వివరించారు.

# 'కమలం' నేతల చూపు!

≫ ఈ మేరకు పలువురు కాంగ్రెస్ పెద్దలతో సంప్రదింపులు జరిపారని సమాచారం. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడుగా ఉన్నప్పుడు పార్టీ ఎంతో ఉత్సాహంగా పనిచేస్తుందని, జనంలోకి బాగా వెళ్లిందని శ్రేణులు భావిస్తున్నారు. బండి సంజయ్‌ను రాష్ట్ర బిజెపి బాధ్యతల నుంచి తప్పించాక పార్టీ క్రియాశీలత తగ్గిందని, పలువురు నేతలు సైతం దూరం అయ్యే పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. ఇప్పుడు ఏకంగా పలువురు బిజెపి పెద్ద నేతలే కాంగ్రెస్‌లోకి వెళతారని తాజాగా ప్రచారం జరుగుతోంది.

కాంగ్రెస్ పార్టీ త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్ర చేపట్టేందుకు రంగం సిద్ధమవుతోంది. వచ్చే నెల మొదటి వారంలో ఈ యాత్రను నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని కీలక నేతలంతా ఇందులో కలిసి పాల్గొననున్నారు. ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు బిఆర్ఎస్ పాలనా వైఫల్యాలను ఎండగట్టాలని తీర్మానించారు. అక్టోబర్ తొలివారంలో మొదలు పెట్టి 10-12 రోజుల పాటు బస్సు యాత్ర చేపట్టాలని,యాత్ర రూట్‌మ్యాప్,షెడ్యూల్‌ను త్వరలో ఖరారు చేయాలని నిర్ణయానికి వచ్చారు.

**సొంత పార్టీ నేతలపై విజయశాంతి ఫైర్**

సొంత పార్టీ నేతలపై బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యురాలు విజయశాంతి ట్విట్టర్‌లో ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపికి రాములమ్మ దూరమన్న ప్రచారాన్ని విజయశాంతి ఖండించారు. చిట్‌చాట్‌ల పేరుతో ఏదో ఒక వ్యూహంతో చేసే కార్యాచరణ తనకు లేదని, పరోక్షంగా ఈటల రాజేందర్‌కు కౌంటర్ ఇచ్చారు. పార్టీకి ఏది ముఖ్యమో ఆ అంశాలను పార్టీ ప్రధాన నాయకులను ఈనెల 16న ముఖ్యనేతల సమావేశంలో నేను స్పష్టంగా తెలియజేయడం జరిగిందని, ఆ విషయాలు బయటకు లీకేజీల పేరుతో ఇవ్వడానికి నేను వ్యతిరేకిని పేర్కొన్నారు. కొంతమంది మా పార్టీలోని నేతలు పనిగట్టుకొని దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. బిజెపికి రాములమ్మ దూరమంటూ నాపై సోషల్ మీడియా ద్వారా చేయిస్తున్న ప్రచారం ఖండిస్తున్నానని ఆమె పేర్కొన్నారు.

# ఆసిఫాబాద్ కలెక్టరేట్‌కు తాళాలు

≫ తాళాన్ని పగలకొట్టారు. దీనిపై కార్యకర్తలు ఆందోళనను కొనసాగించడంతో బలవంతంగా వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీన్ని ప్రతిఘటించడంతో అంగన్వాడీ కార్యకర్తలు, పోలీసులకు మధ్య తోపులాటలు చోటు చేసుకుని తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. పోలీసుల జులుం నశించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పోలీసులు వారిని చెదరగొట్టే ప్రయత్నం చేసినప్పటికీ కలెక్టరేట్ గేట్లు సైతం ఎక్కి లోనికి వెళ్లేందుకు అంగన్వాడీ కార్యకర్తలు ప్రయత్నించారు. దీంతో పోలీసులు వారిని చెదరగొట్టే నేపథ్యంలో పలువురు అంగన్వాడీ కార్యకర్తలకు గాయాలు అయ్యాయి. కరీంనగర్ జిల్లాలోని ఐసీడీఎస్ రూరల్ కార్యాలయం ముట్టడికి అంగన్వాడీ ఉద్యోగులు ప్రయత్నించారు. కార్యాలయం అధికారులు, ఉద్యోగులను లోనికి వెళ్లనీయకుండా అడ్డుకున్నారు. అలాగే సంగారెడ్డి జిల్లా కేంద్రంలో సమ్మె సందర్భంగా అంగన్వాడీ ఉద్యోగులు రోడ్లు ఊడ్చి నిరసన వ్యక్తం చేశారు. ఇదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగులు చేస్తున్న ఆందోళనలు ఉద్రిక్తతలకు దారితీస్తున్నాయి. కాగా అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మెతో ఆయా కేంద్రాల్లో సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో సరుకులు, పౌష్టికాహారం అందక గర్భిణిలు, బాలింతలు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత పది రోజుల నుండి అంగన్వాడీ కేంద్రాల ద్వారా రోజువారీగా అందించే పప్పు, బియ్యం, చింతపండు, గుడ్లు, పాలు వంటి సరుకుల సరఫరా నిలిచిపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు ఇక్కట్లకు గురవుతున్నారు.

# శాన్‌ఫ్రాన్సిస్కో కాన్సులేట్‌పై దాడి

## నిందితుల జాబితా విడుదలచేసిన ఎన్ఐఎ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కో భారతీయ కాన్సులేట్‌కార్యాలయంపై దాడిచేసిన కేసులో ఎన్ఐఎ పది మంది అనుమానితుల ఫోటోలను విడుదలచేసింది. ఈ ఏడాది మార్చి నెల 19వ తేదీ ఖలిస్తాన్ సానుకూల వాదుల గ్రూప్ కాన్సులేట్‌పై దాడికి దిగింది. మరలా రెండోసారి జులై రెండవ తేదీ దాడిచేసిందని ఎ న్ఐఎ కేసులునమోదుచేసింది. ఈ ఫోటోల్లోని వ్యక్తులు ఆచూకీ తెలిసినవారు వెంటనే దర్యాప్తుసంస్థకు తెలియజేయాలని ఎన్ఐఎ ప్రకటన విడుదలచేసింది. అమెరికాలో కీలకమైన నగరంలో ఉన్న భారత కాన్సులేట్‌పై దాడిచేయడాన్ని అమెరికా చట్టసభల ప్రతినిధులు కూడా తీవ్రంగా ఖండించారు. గురువారం విడుదలచేసిన ఈ జాబితా మార్చి 19వ తేదీ దాడిచేసినవారుగా అనుమానిస్తున్నారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:21/09/23

DAY - SINGAM SERIES Dr No:205
1st Prize Rs.100000/- 429924
2nd Prize Rs.7000/- 02918
3rd Prize Rs.3500/-
15042 20745 31523 43726 67232
68352 70142 75463 81413 99613
4th Prize Rs.200/-
0031 0201 0687 1251 2182 2785 3209
3509 8019 9850
5th Prize Rs.100/-
1830 1923 1996 3046 5700 7474 8061
8920 9628 9773
6th Prize Rs.50/-
0257 1937 2734 4333 5555 7704 8868
0407 2082 2806 4416 5563 7727 9140
0421 2131 2988 4447 5767 7798 9387
0518 2308 3279 4475 6265 7816 9409
0787 2433 3428 4789 6463 8091 9426
0940 2442 3521 4804 6576 8201 9678
1415 2449 3557 4809 6667 8205 9798
1455 2453 3563 4969 6749 8227 9819
1557 2462 3647 5039 6800 8250 9889
1603 2490 3898 5094 6912 8277 9921
1676 2511 4066 5282 7024 8453
1706 2554 4146 5288 7187 8466
1852 2572 4151 5380 7314 8489
1864 2669 4232 5449 7357 8531
1904 2711 4298 5497 7508 8719

DAY - KUIL SERIES Dr No:205
1st Prize Rs.100000/- 613400
2nd Prize Rs.7000/- 77250
3rd Prize Rs.3500/-
02456 10637 12897 15607 26013
45048 64183 79999 89788 94106
4th Prize Rs.200/-
1231 1442 1972 2207 2639 4449 5779
6212 7140 9041
5th Prize Rs.100/-
0565 1437 1745 3901 3906 4405 4884
5028 5519 8512
6th Prize Rs.50/-
0039 1416 3419 4701 6692 8135 9143
0309 1427 3423 5099 6731 8194 9420
0379 1514 3525 5274 6744 8316 9544
0435 1557 3570 5407 6799 8345 9623
0437 1749 3635 5490 6992 8387 9659
0494 1810 3719 5798 7189 8400 9721
0712 1819 3778 5930 7251 8404 9762
0769 2042 3800 6206 7494 8463 9811
0770 2139 3822 6431 7530 8585 9837
1077 2195 4202 6552 7745 8758 9868
1101 2241 4299 6600 7751 8803
1117 2341 4312 6613 7899 8865
1118 2713 4330 6630 7923 8941
1193 2871 4546 6632 8012 8957
1317 2952 4641 6664 8030 9131

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:21/09/23

DAY - ROSA SERIES Dr No:205
1st Prize Rs.100000/- 831512
2nd Prize Rs.7000/- 67438
3rd Prize Rs.3500/-
09314 22639 53041 64143 73275
84713 87936 93420 93980 99680
4th Prize Rs.200/-
1380 1508 3699 3828 4655 5440 6297
6342 7096 8062
5th Prize Rs.100/-
0750 1361 2864 3052 3861 5409 6686
7222 7952 8954
6th Prize Rs.50/-
0072 1674 2568 3657 4949 6940 8831
0105 1695 2586 3685 5284 6985 8894
0110 1858 2610 3965 5614 7020 9001
0163 1887 2641 4035 5646 7267 9018
0417 1897 2809 4056 5749 7273 9264
0419 1914 2832 4068 5902 7354 9538
0760 1939 2843 4150 5912 7502 9643
0857 2047 2904 4210 5921 7534 9719
0973 2078 2990 4252 5989 7631 9725
1072 2079 3162 4284 6104 7795 9758
1119 2118 3219 4447 6124 7865
1137 2271 3273 4646 6346 8165
1418 2355 3607 4708 6551 8199
1611 2363 3621 4757 6655 8426
1643 2389 3632 4830 6672 8772

DAY - DEAR SERIES Dr No:205
1st Prize Rs.100000/- 248308
2nd Prize Rs.7000/- 03394
3rd Prize Rs.3500/-
19978 21944 48642 60371 61865
83241 86060 89490 92698 95727
4th Prize Rs.200/-
0210 0214 0370 1665 1818 3257 4182
8156 8648 9320
5th Prize Rs.100/-
0495 1106 1419 1557 4508 4613 6372
7446 9392 9916
6th Prize Rs.50/-
0037 1383 2745 4669 5754 7238 8834
0055 1458 2821 4703 5898 7241 8919
0116 1714 3102 4780 5931 7292 8932
0181 1716 3365 4788 5934 7413 8974
0269 1761 3428 4844 5997 7452 9261
0349 1836 3475 4847 6341 7592 9278
0774 1875 3490 5091 6349 7667 9448
0785 1996 3498 5105 6364 7811 9514
0885 2023 3556 5175 6616 7838 9523
0890 2036 3889 5343 6689 8043 9951
0904 2256 4092 5365 6762 8249
0937 2342 4102 5390 6979 8283
0940 2454 4310 5466 7036 8565
0976 2629 4378 5483 7121 8735
0992 2687 4485 5519 7193 8820

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:21/09/23

DAY - THANGAM SERIES Dr No:205
1st Prize Rs.100000/- 513103
2nd Prize Rs.7000/- 97749
3rd Prize Rs.3500/-
00606 18124 25444 27033 31684
47587 49591 91269 95557 99672
4th Prize Rs.200/-
0784 2468 3213 3458 3826 3860 4350
5359 8242 8735
5th Prize Rs.100/-
2089 2145 2692 3282 3714 4072 4458
6300 9329 9355
6th Prize Rs.50/-
0052 1956 3378 4213 5664 6981 9136
0343 2151 3410 4232 5740 7027 9224
0356 2161 3462 4302 5920 7036 9427
0538 2223 3578 4358 6180 7211 9431
0744 2265 3672 4425 6364 7219 9487
0760 2349 3836 4543 6422 7282 9524
0893 2512 3857 4598 6485 7316 9613
1103 2566 3879 4678 6503 7608 9692
1187 2596 3881 4716 6568 7887 9771
1258 2606 3911 4926 6696 7915 9915
1291 2936 3988 5096 6717 8100
1330 3169 4071 5187 6731 8329
1575 3252 4146 5454 6760 8679
1759 3328 4184 5534 6765 8790
1813 3366 4188 5609 6951 9135

DAY - VAIRAM SERIES Dr No:64
1st Prize Rs.50000/- 728967
2nd Prize Rs.7000/- 06544
3rd Prize Rs.3500/-
00905 02883 16298 17224 34020
54249 75365 90452 91447 91921
4th Prize Rs.200/-
0748 1422 5159 5553 6051 6366 6693
7888 9665 9714
5th Prize Rs.100/-
0856 1066 1515 3341 3507 4095 4252
6533 9118 9996
6th Prize Rs.50/-
0087 1463 2521 4685 5784 6838 8576
0203 1465 2756 4813 5824 7140 8955
0274 1511 2789 4834 6002 7169 9222
0318 1810 2813 4835 6038 7191 9263
0384 1848 3259 4883 6043 7219 9409
0401 1985 3647 5014 6150 7274 9459
0464 1991 3655 5198 6152 7315 9593
0545 2040 3791 5236 6236 7385 9596
0648 2052 3905 5329 6305 7427 9863
0812 2079 4196 5403 6373 7468 9994
0857 2134 4313 5506 6423 7474
0925 2135 4317 5720 6549 7633
0946 2315 4358 5727 6556 7640
1132 2442 4599 5731 6593 7777
1209 2462 4628 5733 6819 8007

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:21/09/23

DAY - NALLANERAM SERIES Dr No:205
1st Prize Rs.50000/- 716344
2nd Prize Rs.7000/- 11631
3rd Prize Rs.3500/-
19696 27082 27268 29860 42993
80114 80152 84035 85409 97238
4th Prize Rs.200/-
1143 2521 2796 3191 5604 6791 8664
8974 9144 9703
5th Prize Rs.100/-
0098 3872 4721 5104 5608 5619 6855
8164 8441 9419
6th Prize Rs.50/-
0544 1997 4019 4903 6623 8182 9590
0966 2024 4095 5170 6640 8264 9633
0973 2372 4225 5211 6748 8312 9723
1070 2401 4228 5243 6786 8343 9725
1114 2511 4296 5331 6823 8443 9783
1258 2833 4339 5518 6879 8501 9829
1286 2888 4447 5601 6931 8723 9863
1355 2896 4572 5715 7203 8739 9868
1364 2927 4601 5867 7451 8934 9919
1502 2937 4624 5935 7543 8998 9996
1549 3001 4674 6008 7571 9031
1637 3040 4696 6012 7728 9087
1727 3306 4823 6214 7853 9107
1804 3729 4859 6463 7890 9448
1992 3748 4884 6551 8034 9458

DAY - MANI SERIES Dr No:64
1st Prize Rs.50000/- 139906
2nd Prize Rs.7000/- 04825
3rd Prize Rs.3500/-
14730 26763 28394 31277 44424
70373 74909 80501 81606 84578
4th Prize Rs.200/-
0300 2410 2942 3053 3738 4117 6617
8801 9373 9996
5th Prize Rs.100/-
2993 3248 3250 3309 3847 4022 4120
4685 7130 7407
6th Prize Rs.50/-
0073 1153 2757 4767 6037 7781 8954
0096 1448 2802 4829 6116 7803 9031
0100 1470 2833 4832 6327 7858 9045
0241 1739 2885 4920 6460 8175 9054
0290 1764 2986 5072 6477 8238 9125
0371 1812 3047 5165 6524 8266 9170
0381 1849 3201 5185 6663 8268 9206
0386 1852 3237 5257 6680 8364 9360
0414 2119 3553 5389 6878 8411 9367
0494 2148 3586 5537 7210 8522 9831
0596 2168 4402 5550 7256 8564
0756 2234 4406 5715 7374 8693
0757 2277 4518 5756 7471 8744
0824 2679 4543 5837 7560 8781
0937 2739 4750 5920 7609 8930

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:21/09/23


DAY - KUMARAN SERIES Dr No:205
1st Prize Rs.50000/- 685125
2nd Prize Rs.7000/- 83447
3rd Prize Rs.3500/-
11143 41332 50419 55178 71680
72741 85124 90149 97133 97759
4th Prize Rs.200/-
2408 2678 2936 3660 5210 5382 5705
6173 6409 9905
5th Prize Rs.100/-
3375 4206 4750 4751 4834 7091 7736
8138 8992 9497
6th Prize Rs.50/-
0119 2162 3739 4804 6221 7427 8792
0324 2259 3874 4844 6261 7732 8828
0399 2324 4078 4919 6388 7737 8885
0748 2489 4093 4942 6441 7847 9018
0880 2535 4113 4993 6583 8013 9096
1051 2581 4185 5144 6601 8018 9180
1112 2602 4238 5622 6635 8020 9241
1252 2654 4316 5660 6722 8038 9450
1298 2677 4471 5674 6794 8243 9555
1595 2877 4510 5737 6862 8274 9765
1641 2972 4514 5808 6904 8360
1704 3063 4520 5857 7039 8399
1732 3268 4554 5959 7067 8560
1853 3269 4691 6025 7335 8597
1899 3428 4753 6068 7411 8778

DAY - VISHNU SERIES Dr No:205
1st Prize Rs.50000/- 172716
2nd Prize Rs.7000/- 65231
3rd Prize Rs.3500/-
04821 47656 49702 50384 54488
81178 85898 88575 90734 94499
4th Prize Rs.200/-
0693 0836 1272 1308 1668 3975 8153
8206 8271 9800
5th Prize Rs.100/-
0732 1333 2341 3308 3414 3665 7745
8262 9058 9089
6th Prize Rs.50/-
0057 1799 3126 4765 6117 7422 8737
0073 1816 3213 4768 6280 7434 9050
0112 1817 3395 4869 6447 7517 9114
0390 1938 3431 4902 6485 7526 9159
0535 2070 3548 4907 6506 7628 9172
0593 2186 3600 4990 6535 7649 9174
0768 2258 3671 5030 6636 7665 9333
0858 2304 3759 5144 6677 7696 9461
0860 2350 3888 5163 6969 7743 9530
0907 2492 4278 5219 7066 7851 9669
1031 2559 4326 5368 7133 7884
1037 2630 4554 5517 7143 8090
1375 2705 4598 5592 7185 8331
1526 2826 4612 5594 7205 8541
1588 3010 4666 6017 7353 8648

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:21/09/23

SWARNALAXMI SERIES Dr No:205
1st Prize Rs.50000/- 218733
2nd Prize Rs.7000/- 53743
3rd Prize Rs.3500/-
18423 29219 31327 42729 53117
64201 64619 75300 86465 97508
4th Prize Rs.200/-
0054 0232 1891 2286 5179 5264 7268
8355 8876 9565
5th Prize Rs.100/-
1346 2446 4006 4210 5403 5514 5565
7595 8489 9582
6th Prize Rs.50/-
0045 1005 2259 3928 5231 7286 8823
0048 1088 2308 3957 5295 7399 8891
0069 1101 2592 3964 5373 7431 8905
0079 1102 2806 4249 5405 7667 8920
0167 1273 3019 4308 5624 7696 9022
0382 1491 3164 4435 5640 7715 9136
0454 1534 3185 4452 5674 7813 9231
0476 1554 3319 4457 5744 7987 9573
0505 1569 3362 4555 5866 8021 9580
0536 1613 3371 4947 6101 8136 9927
0558 1911 3411 4999 6500 8361
0583 1945 3434 5032 6961 8472
0813 1977 3437 5034 6978 8700
0817 2010 3721 5153 7249 8702
0976 2186 3827 5228 7264 8814

DAY - LION SERIES Dr No:64
1st Prize Rs.50000/- 241123
2nd Prize Rs.7000/- 74657
3rd Prize Rs.3500/-
17369 17552 28544 39642 41919
52926 63220 63883 85671 96371
4th Prize Rs.200/-
0124 0166 1853 2620 3311 6090 6333
8280 9465 9960
5th Prize Rs.100/-
0577 0700 3616 5779 6759 7273 8556
8658 8758 8978
6th Prize Rs.50/-
0020 1115 2840 4073 5712 7406 8876
0082 1212 3001 4171 5774 7694 8882
0085 1248 3078 4198 5869 7745 9001
0123 1352 3147 4221 5987 7773 9006
0352 1393 3342 4280 6062 7823 9230
0408 1573 3349 4292 6064 7824 9258
0739 1794 3381 4361 6092 7963 9419
0775 1902 3395 4616 6106 8017 9732
0893 1918 3408 4633 6245 8032 9942
0900 2092 3514 4755 6584 8121 9985
0943 2116 3660 4813 6616 8418
0966 2350 3813 4852 6654 8688
0984 2357 3835 4904 6798 8763
1020 2528 3910 4919 7190 8798
1097 2733 3975 5592 7257 8821



మధ్యప్రదేశ్‌లోని ఓంకారేశ్వర్‌లో గురువారం ప్రారంభించిన 108 అడుగుల ఆదిశంకరాచార్య విగ్రహం

# ముదిరిన రగడ

≫ ఇరు దేశాల మధ్య వివాదం రాజుకున్న వేళ, ఈ పరిణామం చోటు చేసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. నిజ్జర్ హత్య విషయంలో భారత్‌పై తీవ్ర ఆరోపణలు చేసిన కెనడా, ఆ దేశంలో మన దౌత్యవేత్తపై బహిష్కరణ వేటు వేసింది. ఈ క్రమంలోనే ట్రూడో వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన భారత్ కూడా మన దేశంలో కెనడా రాయబారిని బహిష్కరించింది. అంతేకాకుండా కెనడాలో హింసాత్మక ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో అక్కడి ప్రవాస భారతీయులు, కెనడా వెళ్లాలనుకునేవారు అత్యంత అప్రమత్తంగా ఉండాలంటూ ఓ అడ్వైజరీ కూడా జారీచేసింది.

# మహిళకు పట్టం

≫ కూడా రావచ్చని అందరూ ఊహించారు. అజెండాలో కూడాఈ అంశాన్ని చేర్చలేదు. పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ 75 ఏళ్లప్రస్థానంపై చర్చించేందుకే ఈ ప్రత్యేక సమావేశాలు అంటూ ఉభయసభల సెక్రటరీజనరల్ల ఆధ్వర్యంలో అజెండా బుక్‌లెట్లు విడుదలచేసారు. అంతేకాకుండా సభ్యులందరికీ గడచిన సమావేశాల్లోని పెండింగ్ బిల్లులు కూడాప్రవేశపెట్టవచ్చని భావించారు. బహుశా ముగిగిపోయే ప్రమాదం ఉన్నందువల్లనే ఈ బిల్లులు ఆమోదింపచేసుకునేందుకు ఈ ప్రత్యేక సమావేశాలని భావించారు. అన్నింటికంటేముఖ్యంగా వన్ ఇండియా వన్ ఎలక్షన్ బిల్లుపైనే ఇండియా బ్లాక్ కూటమితోపాటు అన్ని పార్టీలు అంచనాలు వేసాయి. అయితే అందరి అంచనాలను తల్లకిందులుచేస్తూ మహిళా రిజర్వేషన్ బిల్లును ఒక్కసారిగాప్రవేశపెట్టారు. ఎగువసభ కంటే దిగువసభలోనే ఈ బిల్లుపై అత్యంత తారస్థాయిలో చర్చలుజరిగాయి. ప్రత్యేకించి విపక్షాలకు చెందిన ఎంపిలు కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీతోపాటుఎన్సీపీ ఎంపి సుప్రియా సూలే, డిఎంకె మహిళా ఎంపి కణిమోజితోపాటు బెంగాల్‌కు చెందిన టిఎంసీ ఎంపి కాకోలిఘోష్ దస్తీదార్‌లు బిల్లు ప్రయోజనాలు అధికాపార్టీకి ఎన్నికల్లో లబ్ధికోసమేనని ఆపార్టీప్రయోజనాలకోసమే బిల్లునుప్రవేశపెట్టారని, 2014నుంచి ఉన్న ఎన్డీయే కూటమి ఇపుడు హడావిడిగా ఈ బిల్లునుప్రవేశపెట్టడంలో అంతర్యం ఏమిటంటూ నిలదీసాయి. వీరందరికి కూడా లోక్‌సభలు కేంద్ర జౌళి స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి స్మృతి ఇరాని ఘాటుగా సమాధానం ఇచ్చారు.ఎవరు బిల్లు ప్రవేశపెట్టినా మాదే ఈ బిల్లు అని చెప్పుకోవడం అతిపెద్ద పార్టీకి అలవాటని పరోక్షంగా సోనియాపై ఛెళుకులు కూడా విసిరారు. మొత్తంగా ఐదురోజుల పార్లమెంటు సమావేశాల గడువుకు ఒకరోజు ముందే మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదింపచేసుకోవడంలో అధికార బిజెపి సఫలీకృతం అయిందనే చెప్పాలి.



గురువారం పార్లమెంటు వద్ద కేంద్రమంత్రి గడ్కరీ, శరద్‌పవార్, తదితర ఎంపీలు

# కాంగి'రేసు'లో 300 మంది!

≫ గోడలన్నింటిని నింపేసినాడు. హుస్నాబాద్ ఎమ్మెల్యేగా ఆ ప్రాంత అభివృద్ధికి పనిచేసిన అనుభవం వున్న ఆయన గత ఎన్నికల్లో 62వేల ఓట్లు పొంది టిఆర్ఎస్ అభ్యర్థి ఒడితెల సతీష్‌పై ఓటమిపాలైనారు. 2019లో కరీంనగర్ ఎంపిగా పోటీ చేసి ఓడిపోయిన పొన్నంప్రభాకర్ ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థికంటే అధికంగా ఓట్లు పొందారు. అందుకే ఈసారి ఎలాగైనా హుస్నాబాద్ నుంచి పోటీ చేయాలనే సంకల్పంతో ఆయన వున్నారు. హుస్నాబాద్ ఇద్దరు అభ్యర్థులకు కాకుండా పొత్తులో భాగంగా సిపిఐకి ఇచ్చే అవకాశం కూడా వుందని ప్రచారం జరుగుతున్నది. ఇక్కడ నుంచి పొత్తులో భాగంగా చాడావెంకటరెడ్డి (సిపిఐ) అవకాశం ఇస్తే గొడవే ఇక ఉండదు. ఎల్‌బినగర్‌లో మధుయాష్కీ పోటీ చేయాలను కోవడం కూడా వివాదం రాజేసింది. మల్‌రెడ్డి రాంరెడ్డి టికెట్టు వదులు కోవడానికి ససేమిరా అంటున్నారు. స్క్రీనింగ్ కమిటీ గాంధీ భవన్‌కు చేరుకున్న రోజునే మధుయాష్కీకి వ్యతిరేకంగా పోస్టర్లు వేశారు. మల్కాజిగిరి లో నందికంటి శ్రీధర్ గత ఐదు సంవత్సరాలుగా ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కోసం క్షేత్రస్థాయిలో పనిచేస్తూ వస్తున్నారు. బిఆర్ఎస్ నుంచి ప్యారాచూట్‌లాండింగ్ అయ్యే మైనంపాటి హనుమంతరావుకు ఇవ్వాలనే సంకల్పంతో కాంగ్రెస్ అగ్రనాయకత్వం వుండటంతో ఆయన అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. జూబ్లీ హిల్స్ నియోజకవర్గం కోసం అటు అజరుద్దీన్ ఇటు మాజీ మంత్రి పి జనార్ధన్‌రెడ్డి కొడుకు విష్ణువర్ధన్‌రెడ్డి, అమేర్‌జావిద్‌లు పోటీ పడుతున్నారు. ఇటీవల అజహర్, విష్ణువర్ధన్‌రెడ్డి గ్రూపులు ఇక్కడ ర్యాలీ తీసిన విషయంలో ముఖాముః తలపడినారు. చివరకు అజహారోద్దీన్ ర్యాలీ చేయడం విరమించుకున్నారు కూడా. జనగామ దాదాపు కొమ్మురి ప్రతాపరెడ్డికి టికెట్టు ఖరారు అయినట్లు ప్రచారం జరుగుతున్నది. పొన్నాల లక్ష్మయ్య కొమ్మురి ప్రతాపరెడ్డి తీవ్రంగా ప్రయత్నిస్తూనే వున్నారు. రేవంత్‌రెడ్డి ఆశిస్సులు కొమ్మురి ప్రతాపరెడ్డికి దండిగా వున్నాయి. పరకాల నుంచి కొండా మురళీధర్, ఇనగాల వెంకటరామిరెడ్డి, పోటీగా దరఖాస్తులు చేసుకున్నారు.వరంగల్ పశ్చిమ నుంచి సీనియర్ నేతలు జంగా రాఘవరెడ్డి, నాయిని రాజేందర్‌లు పోటీ పడుతున్నారు.వనపర్తి నుంచి చిన్నారెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి టికెట్టు ఆశిస్తున్నారు.కొల్లాపూర్ నుంచి మాజీ మంత్రి ఇటీవలే బిఆర్ఎస్ నుంచి దిగుమతి అయిన జూపల్లి కృష్ణారావు, 2014నుంచి కాంగ్రెస్ పార్టీ పునర్జీవం కోసం పాటుపడిన జగదీశ్వర్ మధ్య టికెట్టుకోసం పోటీ వుంది. కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు రేణుకచౌదరి ఖమ్మం లోక్‌సభ పై దృష్టిపెట్టారు. చామల కిరణ్ కుమార్ భువనగిరి ఎంపి టికెట్టు ఆశిస్తున్నారు. ఇదిఇలా వుంటే ప్రస్తుతం ఎంపిలుగా కొనసాగుతున్న టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గం ఆశిస్తూ దరఖాస్తు చేసుకున్నారు. ఆయనకు ఎదురు లేదు అక్కడ. అదేవిధంగా భువనగిరి ఎంపి కొమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ అసెంబ్లీనుంచి పోటీలో వుండాలనుకుంటున్నారు. నల్లగొండ ఎంపి ఉత్తం కుమార్‌రెడ్డి హుజుర్‌నగర్ నుంచి పోటీ చేయడానికి మక్కువ చూపుతున్నారు. కాంగ్రెస్ పార్టీని విస్తృతంగా జనంలోకి తీసుకెళ్ళడానికి జోరు పెంచుతున్నది. ఉత్తర తెలంగాణ నుంచి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సిఎల్‌పి నేత భట్టివిక్రమార్క, ఇతర సీనియర్ నేతలతో బస్సుయాత్ర చేపట్టడానికి అదిష్ఠానం వ్యూహరచనచేసింది.

## వారం - వర్జ్యం

**22-9-2023 శుక్రవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
భాద్రపద మాసం, వర్షఋతువు, శుక్ల పక్షం
సప్తమి మ.1.35; జ్యేష్ఠ మ.3.34
వర్జ్యం లేదు
దుర్ముహూర్తం: ఉ.8.22-9.10
మరల మ.12.24-1.12
శుభ సమయం: ఉ.6.00-7.10
రాహుకాలం: ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** వ్యూహ రచనలు చేస్తారు. పరపతిని ఉపయోగించి పనులు సానుకూలపరచుకుంటారు.

**వృషభం:** మొండివాళ్లను ఒప్పించాల్సిన బాధ్యత మీపై పడుతుంది. నూతన ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**మిథునం:** పారిశ్రామికవేత్తలకు అనుకూలం. వృద్ధుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాల్సి ఉంటుంది.

**కర్కాటకం:** వివాదాలను ఆదిలోనే పరిష్కరించుకుంటారు. ప్రైవేటు ఉద్యోగులకు అనుకూలం.

**సింహం:** శ్రమ అధికంగా ఉన్నప్పటికీ ఫలితాలు మెరుగ్గా ఉంటాయి. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**కన్య:** బాధ్యతలు పెరుగుతాయి. చేపట్టిన కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేస్తారు. బాకీలు వసూలవుతాయి.

**తుల:** మీ స్థాయి, గౌరవం పెంపొందుతాయి. కీలక వ్యవహారాల్లో సొంత నిర్ణయాలు తీసుకోవడం మంచిది.

**వృశ్చికం:** ఆశ్చర్యకరమైన సంఘటనలు చోటు చేసుకుంటాయి. ఆదాయ మార్గాలు కలిసి వస్తాయి.

**ధనుస్సు:** దూర ప్రాంత ప్రయాణాలకు అనుకూలమైన కాలం. పరిచయాలు, స్నేహాలు అభివృద్ధి చెందుతాయి.

**మకరం:** చిన్నపాటి ఒడుదుడుకులు ఎదురైనా పనులు పూర్తవుతాయి. దురభ్యాసాలకు దూరంగా ఉండండి.

**కుంభం:** స్పర్థలు తొలగుతాయి. విద్యార్థులకు శ్రమాధికం మీద ఫలితాలు చేతికందుతాయి.

**మీనం:** సాహస నిర్ణయాలు తీసుకుంటారు. ప్రయాణాలు లాభిస్తాయి. ప్రశాంతంగా గడుపుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ల్యాండర్, రోవర్‌లపై ఉత్కంఠ

≫ పరిశోధనలో చంద్రునిపై ఉన్న కీలక రహస్యాలను ఇస్రో శాస్త్రవేత్తలకు చేరవేసింది. అక్కడ ఆక్సిజన్, హీలియం వంటి వాటిని గుర్తించింది. పరిశోధనలలో చంద్రయాన్-3 ఎంతో ప్రజ్ఞ ప్రదర్శించింది. అయితే శాస్త్రవేత్తలు మరింత పరిశోధన కోసం చంద్రునిపై మళ్లీ సూర్యోదయం వస్తే విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లు పనిచేసే విధంగా కొంత సాంకేతిక పరికరాలను అమర్చారు. ఆ దిశలో ఇప్పుడు 14 రోజుల చీకటి తర్వాత శుక్రవారం వెలుగు రానుంది. చంద్రునిపై సూర్యోదయం జరుగుతున్న వేళ మళ్లీ విక్రమ్, ప్రజ్ఞాన్‌లు రెక్కలు విప్పుకొని పనిచేస్తాయని నమ్ముతున్నారు. అంటే సౌర పలకాల పనితీరు మెరుగ్గా ఉంటే ల్యాండర్, రోవర్‌లలోని బ్యాటరీలు సక్రమంగా పనిచేస్తే ఇంకో 14 రోజుల పాటు చంద్రుని దక్షిణ ధ్రువంపై పరిశోధనలు కొనసాగుతాయి. ఇప్పటికే చంద్రయాన్-3 నుంచి విడిపోయిన విక్రమ్ ల్యాండర్, అందులో నుంచి దిగిన ప్రజ్ఞాన్ రోవర్‌లు ఆశించిన ప్రకారం పరిశోధన చేశాయి. సుమారు 100 మీటర్ల దూరం రోవర్ జాబిల్లిపై తిరిగి విలువైన సమాచారం అందజేసింది.

భూకేంద్రాల నుంచి శాస్త్రవేత్తలు గురువారం చంద్ర పరిశోధనల కోసం మరోసారి ఛార్జింగ్ నింపే ప్రయత్నం చేశారు. ముఖ్యంగా ప్రజ్ఞాన్ రోవర్‌లో ఛార్జింగ్ ఎంతమాత్రం ఉన్నది తెలుసుకున్నారు.

## హీరో నవదీప్‌కు నార్కోటిక్ బ్యూరో అధికారుల నోటీసులు జారీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 21:** మాదక ద్రవ్యాల కేసులో హీరో నవదీప్‌కు నార్కోటిక్ విభాగం పోలీసులు 41ఏ నోటీసులు ఇచ్చారు. ఈనెల 23న బషీర్‌బాగ్‌లోని నార్కోటిక్ పోలీస్ స్టేషన్‌లో హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. మాదాపూర్ డ్రగ్స్ కేసులో హీరో నవదీప్‌ను పోలీసులు 37వ నిందితుడిగా చేర్చారు. పోలీసులు ఇప్పటి వరకు 11 మందిని అరెస్ట్ చేశారు. మత్తు పదార్థాలు విక్రయించే రాంచందర్‌తో నవదీప్‌కు ఉన్న పరిచయాలపై నార్కోటిక్ పోలీసులు అధారాలు సేకరించారు. వాట్సాప్ చాటింగ్‌తో పాటు... కాల్ డేటాను సేకరించారు. దీని ఆధారంగా నదదీప్‌ను పోలీసులు ప్రశ్నించనున్నారు. ఇదే కేసులో మరికొంత మంది ఉన్నట్లు పోలీసులు ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. పబ్ యాజమాని సూర్య,కలహార్‌రెడ్డి,శ్వేత,సినీ ఫైనాన్షియర్ రవి,కార్తీక్,శ్వేతలను డ్రగ్స్ వాడకందారులుగా చేర్చారు. వీళ్లంతా కూడా హైకోర్టును ఆశ్రయించారు. పోలీసులు అరెస్ట్ చేయకుండా ఆదేశాలు ఇవ్వాలని పిటీషన్ దాఖలు చేశారు. ఈ కేసుల్లోనూ నార్కోటింక్ పోలీసులు కౌంటర్ దాఖలు చేయనున్నారు. హీరో నవదీప్‌ను ప్రశ్నించడం ద్వారా డ్రగ్స్ కేసులో మరింత సమాచారం వచ్చే అవకాశం ఉందని నార్కోటిక్ విభాగం పోలీసులు భావిస్తున్నారు.

## దేశంలో కరోనా తాజా కేసులు-44

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 21:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 44 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,98,338కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,65,836 మంది కోలు కోగా 471 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,031కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,355కి చేరగా, 80, 22,605 మంది వరకు కోలు కున్నారు.1,48,561 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,275కి చేరింది. అం దులో 68, 35,212 మంది కోలు కున్నారు. 72,042మంది మరణించారు.

## రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా వెంకటయ్య నియామకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 21:** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ నూతన చైర్మన్‌ను, సభ్యులను ముఖ్యమంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖరరావు నియ మించారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా బక్కి వెంకటయ్య (ఎస్సీ మాల, మెదక్)ను, ముఖ్యమంత్రి కెసి ఆర్ గురువారం సాయంత్రం నియమించారు. సభ్యులుగా కుస్రం నీలాదేవి(ఎస్టీ గోండు, ఆదిలాబాద్), రాంబాబు నాయక్ (ఎస్టీ లంబాడా, దేవర కొండ), కొంకటి లక్ష్మీ నారాయణ (ఎస్సీ మాదిగ, కరీంనగర్),జిల్లా శంకర్(ఎస్సీ మాదిగ,నల్లగొండ జిల్లా), రేణికుంట ప్రవీణ్(ఎస్సీ మాదిగ,ఆదిలాబాద్)ను సిఎం నియమించారు. సిఎం కెసిఆర్ నిర్ణయం మేరకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉత్తర్వులు జారీ చేసింది.



## గోవిందుడికి నేడే గరుడసేవ!

### రాత్రి 7గంటలకు వాహనం ప్రారంభం

### 48 గంటల ముందే నిండిన కొండ

**తిరుమల,సెప్టెంబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** సప్తగిరుల్లో కొలువైన శ్రీవేంకటేశ్వరునికి జరిగే సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో అత్యంత కమనీయమైన,ప్రాధాన్యతవున్న ఐదవరోజు రాత్రి గరుడవాహనసేవ నేడు మాఢవీధుల్లో సాగనుంది. రాత్రి 7గంటలకు వాహనమండపం వద్ద నుండి ఈ గరుడవాహనసేవ మొదలవుతుంది. ఆలయమాఢవీధుల్లోని గ్యాలరీల్లో 2.10లక్షలమంది భక్తులు స్వామివారిని దర్శించుకునేలా ఏర్పాట్లుచేశారు. పెరటాసి మాసం మొదలవడం.....శుక్ర,శని,ఆదివారాలు వరుసగా సెలవులు రావడంతో గురువారం మధ్యాహ్ననికే భారీగా చేరిన తమిళ భక్తులతో తిరుమల భక్తజన సంద్రంగా మారిపోయింది. ఈ సారి బ్రహ్మోత్సవాలకు అదనంగా గ్యాలరీల్లో భక్తులను వాహనం వద్దకు అనుమతించేలా ఏర్పాట్లుచేశారు. వాహనం మొదలై దక్షిణమాఢవీధికి చేరుకుంటే తూర్పు మాఢవీధిలోని భక్తులను ఖాళీచేయించి ఆ గ్యాలరీల్లోకి భర్తీచేసేలా చర్యలు తీసుకున్నారు. అశేషభక్త లను దృష్టిలో ఉంచుకుని నాలుగుమాఢవీధుల్లో అధునాతన మరుగుదొడ్ల అందుబాటులో వుంచారు. నేటి ఉదయం 11గంటల నుండే భక్తులు గ్యాలరీల్లోకి చేరుకుని దాదాపు 10గంటల సమయం వేచివుండనున్నారు. నిరంతరాయంగా భక్తులకు సాంబారన్నం, పెరుగన్నం, బిస్మిల్లాబాత్, సాయంత్రం సుండలు, తదితర అన్నప్రసాదాలు,తాగునీరు, మజ్జిగ అందించేలా శ్రీవారి సేవకులు, టిటిడి అధికారులను నియమించారు. ప్రతిగ్యాలరీలో శ్రీవారి సేవకులు,పారిశుధ్య సిబ్బంది అన్నప్రసాదం సిబ్బంది వుంటారు.తిరుమలలో 10వేలవాహనాలు మించితే అలిపిరిలో నిలిపివేసి పార్కింగ్‌ప్రదేశాలకు పంపుతారు.

## చేతిలో చర్నాకోలు, యోగదండం

### కల్పవృక్షంపై రాజమన్నార్‌గా మలయప్ప

**తిరుమల,సెప్టెంబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** చేతిలో ఛర్నాకోలు...మరోచేతిలో యోగదండం కలిగి రాజమన్నార్ అలంకారంలో కలియుగవైకుంఠవాసుడు ఉభయదేవేరులతో కలసి కల్పవృక్షవాహనంపై భక్తులకు దర్శనమిచ్చాడు. క్షీరసాగరమథనంలో విలువైన వస్తువులెన్నో ఉద్భవించాయి. వాటిలో కల్ప వృక్షం ఒకటి. ఈ చెట్టునీడన చేరినవారికి ఆకలిదప్పులుండవు. పూర్వజన్మస్మరణ కూడా కలుగుతుంది. ఇతర వృక్షాలు తాము కాచిన ఫలాలు మాత్రమే ప్రసాదిస్తాయి. కల్పవృక్షం వాంఛిత ఫలాలన్నిటినీ ప్రసాదిస్తుంది. అటువంటి కల్పవృక్షవాహనాన్ని అదిరోహించి తిరుమాఢవీధుల్లో కలియుగప్రత్యక్షదైవం విహారించి భక్తులను కటాక్షించాడు. సప్తగిరుల్లో అత్యంత వైభవంగా జరుగుతున్న శ్రీవేంకటేశ్వరుని వార్షిక బ్రహ్మోత్సవాల్లో నాలుగవ రోజు గురువారం ఉదయం శ్రీమలయప్ప స్వామి శ్రీదేవిభూదేవితో కలిసి శ్రీరాజమన్నార్ అలంకారంలో ఆలయ నాలుగు మాడవీధుల్లో విహరించారు. వాహనం ముందు గజ రాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు చెక్కభజనలు,జీయ్యంగార్ల గోష్టితో స్వామివారిని కీర్తిస్తుం డగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడు గునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చినజీయర్‌స్వామి, టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఢిల్లీ స్థానిక సలహామండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, టిటిడి జెఇఒ సదాభార్గవి, వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు, సివిఎస్ఒ నరసింహాకిశోర్ పాల్గొన్నారు.



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** రైలు ప్రమాదాల్లో మృతులకు రైల్వేశాఖ చెల్లించే సాయాన్ని పదిరెట్లు పెంచుతూ రైల్వేబోర్డు నిర్ణయం తీసుకుంది. వివిధ స్థాయిల్లో తీవ్రస్థాయి గాయాలపాలయిన వారికి కూడా ఇదే తరహా పరిహారం అందించాలనిరైల్వే బోర్డు ఇటీవలే నిర్ణయించింది. మృతులకు సంబంధించి సహాయం ఇప్పటివరకూ చెల్లిస్తున్న 50 వేల రూపాయలను ఐదు లక్షలకు పెంచింది. ఒకమోస్తరు గాయాలు అయిన వారికి సాయం 25 వేలనుంచి

## రైలుప్రమాద మృతులకు పరిహారం పదిరెట్లు పెంపు

### రైల్వే బోర్డు సర్క్యులర్లు జారీ

2.5 లక్షలకు పెంచుతున్నట్లు వెల్లడించింది. స్వల్పగాయాలయినవారికి ఐదువేల నుంచి పరిహారం 50 వేలకు పెంచింది. 2012లో ఒకపర్యాయం, 2013లో మరోసారి రైల్వేబోర్డు ఈపరిహారం చెల్లింపులను సవరించింది. ఇందుకు సంబంధించి దేశవ్యాప్తంగా సర్క్యులర్లుకూడా జారీచేసింది. రైలు ప్రమాదాల్లో మృతిచెందిన లేదా తీవ్రంగా గాయపడిన క్షతగాత్రుల కుటుంబసభ్యులు ఈపరిహారం పదిరెట్లు పెంచి చెల్లించడం జరుగుతుందని రైల్వే బోర్డు తెలిపింది. ఈనెల 18వ తేదీ ఇందుకు సంబంధించిన సర్క్యులర్‌ను జారీచేసింది. ఈ సవరించిన పరిహారం, పునరావాస సాయం వంటివి మానవసహిత రైల్వేక్రాసింగ్‌ల్లో చనిపోయిన, గాయపడిన వారికి కూడా చెందుతాయి. రైల్వేప్రయాణీకుడు ప్రమాదాల కారణంగా ఆసుపత్రిలో 30 రోజులకుపైగా ఉండాల్సివస్తే అదనంగా రోజుకు మూడువేల రూపాయలు చొప్పున పంపిణీచేస్తారు. ప్రతి పదిరోజులకు ఒక పర్యాయం పంపిణీచేయాల్సి ఉంటుంది. లేదా డిశ్చార్జి అయిన వెంటనే ఏది ముందు అయితే అప్పుడు చెల్లించాల్సి ఉంటుంది. అంతేకాకుండా ఈసాయం అదనంగా మరో ఆరునెలలపాటు ఆసుపత్రి ఖర్చులుగా చెల్లిస్తారు. ఆ తర్వాత రోజుకు 750 రూపాయలుచొప్పున మరో ఐదునెలలు అదనంగా చెల్లిస్తారు. మనుషులులేని లెవెల్‌క్రాసింగ్‌లు, అక్కడకు చొరబడే ప్రయాణీ కులు ప్రమాదాలకు గురయితే ఎలాంటిపరిహారం చెల్లింపులు ఉండవు. భారతరైల్వే చట్టం 1989 ప్రకారమే ఈచెల్లింపులు ఉంటాయి. ఈచట్టంలోనే ప్రస్తుతం పరిహారం, ప్రయాణీకుల మృతి లేదా గాయాలకు సంబంధించి పూర్తి మార్గదర్శకాలు ఆనాడే జారీచేసింది. వీటికి అనుగుణంగానే ఇపుడు పరిహారం పదిరెట్లు పెంచి చెల్లించాలని రైల్వేబోర్డు నిర్ణయించింది.

## పెద్ద సౌండ్‌తో ఫోన్‌కు మెసేజ్.. ఉలిక్కిపడ్డ దేశ ప్రజలు

### ఎమర్జెన్సీ అలర్ట్ మెసేజ్‌కు మంత్రి కెటిఆర్ షాకింగ్ రియాక్షన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 21:** దేశంలో గురువారం ఆండ్రాయిడ్ ఫోన్ యూజర్లకు పెద్ద సౌండ్‌తో ఓ మెసేజ్ వచ్చింది. రెండ్ అండ్ బ్లాక్ కలర్స్‌తో స్క్రీన్‌పై ఈ సందేశం కనిపించడంతో వినయోగదారులు కొంత భయాందోళనలకు గురయ్యారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం వివరణ ఇచ్చింది. ఇది సాంపిల్ టెస్టింగ్ మెసేజ్ అని, దీని గురించి ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని వివరణ ఇచ్చింది. ఈ మెసేజ్‌పై స్పందించాల్సిన అవసరం లేదని, దానిని పట్టించుకోవద్దని యూజర్లకు సూచించింది. భూకంపం,సునామీ వంటి ఏదైనా ప్రకృతి విలయాలు, ఇతర అనూహ్య ప్రాణ నష్టానికి కారణమయ్యే విపత్తు తలెత్తే ప్రమాదాల సమయంలో దేశ ప్రజలను ఒకేసారి అప్రమత్తం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కొత్తగా ఒక అలర్ట్ సిస్టమ్‌ను రూపొందిస్తోంది. ప్రజలను అప్రమత్తం చేసి,వారిని ఆ ముప్పు నుంచి కాపాడే లక్ష్యంతో ఈ అలర్ట్ సిస్టమ్‌ను రూపొందించి ప్రయోగాత్మకంగా పరిశీలించారు. అందువల్లనే కొందరు కస్టమర్లకు ఈ అలర్ట్ మెసేజ్ వచ్చింది. ఇది టెస్టింగ్ పర్పస్‌లో భాగంగా పంపించిన మెసేజ్ మాత్రమేనని ప్రభుత్వం వివరణ ఇచ్చింది. టెలీకాం విభాగంలోని సెల్ బ్రాడ్ కాస్టింగ్ సిస్టమ్ ద్వారా ప్రయోగాత్మకంగా కొందరు మొబైల్ యూజర్లకు ఈ మెసేజ్‌ను పంపించారు. దీనిని పాన్ ఇండియా ఎమర్జెన్సీ అలర్ట్ సిస్టమ్‌గా పేరు పెట్టారు. ఈ సిస్టమ్ జాతీయ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో ఉంటుంది. అయితే ఈ మెసేజ్ చాలా మంది యూజర్లను గందరగోళానికి గురి చేసింది. కొందరు ఇది స్పామ్ మెసేజ్ అని, మరికొందరు వైరస్ మెసేజ్ అని భావించారు.అయితే దీనిపై ప్రభుత్వం వివరణ ఇవ్వడంతో వినియోగదారులు ఊపిరి పీల్చుకున్నారు.

స్మార్ట్ ఫోన్‌లలో ఎమర్జెన్సీ అలర్ట్ వినియోగదారులను గందరగోళానికి గురి చేసిన విషయం తెలిసిందే. చాలా మంది మొబైల్ ఫోన్లకు ఎమర్జెన్సీ అలర్ట్ వచ్చింది. తెలంగాణ ఐటీ మంత్రి కెటిఆర్ హైదరాబాద్‌లో ఓ సమావేశంలో మాట్లాడుతుండగా ఈ సందేశం వచ్చింది. ఆయన మాట్లాడుతుండగా కేంద్రం నుంచి వచ్చిన ఎమర్జెన్సీ అలర్ట్ సైరన్ మోగింది. అలర్ట్ సైరన్ గమనించిన మంత్రి కెటిఆర్ ఏమైనా ఫైర్ అలారామా? వెళ్లిపోదామా? అని ప్రశ్నించారు. అయితే స్పీకర్‌లో సౌండ్ వస్తుందని అధికారులు చెప్పగానే.. స్పీకరేనా, ఒకే.. ఇది క్లోజ్డ్ ఆడిటోరియం.. అందరికీ గుడ్‌లక్ అంటూ తన ప్రసంగాన్ని కొనసాగించారు. అయితే ఇది మొబైల్ ఫోన్‌లో వచ్చిన మొబైల్ అలర్ట్ అన్నది తర్వాత తెలిసింది.

## రాష్ట్రంలో అరాచక పాలన

### దరఖాస్తులు స్వీకరించకుండా దళితబంధు లబ్ధిదారుల ఎంపిక ఎలా చేస్తున్నారు?: ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తున్నదని జగిత్యాల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో గురువారం పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. నాలుగున్నరేళ్లుగా బిఆర్ఎస్ నాయకులు కుంభకర్ణుడిగా నిద్రపోయి ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఏదో చేస్తున్నామని ప్రజలకు భ్రమ కల్పించేందుకు బిసిబంధు, మైనార్టీ బంధు, దళితబంధు అంటూ ఆర్భాటాలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజలను మభ్యపెడుతున్నారని ధ్వజమెత్తారు. 2018 నుండి డబుల్ బెడ్ రూం పథకం ద్వారా పూర్తిగా నిలిపి వేశారు. పదేళ్లలో గృహ నిర్మాణ వ్యయం రెట్టింపు కాగా ఇంటి నిర్మాణం కోసం రూ.10 లక్షలు ఇవ్వాల్సిఉండిపోయి రూ.3 లక్షలు ఇస్తామంటున్నారని డబుల్ బెడ్‌రూం లబ్ధిదారుల ఎంపికలో ప్రజా ప్రతినిధుల జోక్యం లేకుండా కంప్యూటర్ డ్రా పద్ధతి చేపట్టామని మంత్రి కెటిఆర్ చెప్పారని,అది కేవలం హైదరాబాద్‌కు పరిమితమా అని నిలదీశారు. ఆశావాహుల నుండి దరఖాస్తులు స్వీకరించకుండా దళితబంధు లబ్ధిదారులను ఏవిధంగా ఎంపిక చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ గ్యారంటీ కార్డు,ప్రజల హక్కు పత్రం. ఇంటి ఇంటికి కాంగ్రెస్ గ్యారంటీ తీసుకెళ్తామని అన్నారు.

## పార్టీలకు అతీతంగా నిరుపేదల కలల సాకారమే లక్ష్యం

### అర్హులందరికీ విడతల వారీగా ఇళ్ల పంపిణీ

### డబుల్‌బెడ్ ఇళ్ల పంపిణీలో మంత్రి కెటిఆర్

**హైదరాబాద్ (దుండిగల్), సెప్టెంబరు 21, ప్రభాతవార్త :** పార్టీలకు అతీతంగా నిరుపేదల కలలను సాకారం చేయడమే ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష్యమని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటి,పురపాలకశాఖ మంత్రి కల్లకుంట్ల తారకరామారావు స్పష్టం చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్‌లో ఏర్పాటు చేసిన రెండవ విడత డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. స్థానిక ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీలు శంభీపూర్‌రాజు, నవీన్‌రావు, పార్లమెంటరీ ఇన్‌చార్జి రాజశేఖర్‌రెడ్డి, కంటోన్మెంట్ అభ్యర్థి లాస్యనందితలతో కలిసి ఆయన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను ప్రారంభించి లబ్దిదారులకు పట్టాలను అందజేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ సిఎం కెసిఆర్ సారథ్యంలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి జోడెడ్లలాగా దూసుకుపోతుందన్నారు. నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ఇల్లు కట్టి చూడు, పెండ్లి చేసి చూడు అని పెద్దలు చెప్పేవారని, ఈవిషయంలో పేదలు ఇబ్బందులు పడకూడదని భావించిన ముఖ్యమంత్రి కెసిఆర్ ఇల్లు కట్టించి, ఆడిబిడ్డల పెండ్లికి ఆర్థిక సాయం చేసి పెద్దబిడ్డగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. అర్హులైన వారందరికి ఇండ్లు ప్రభుత్వమే నిర్మించి ఇస్తుందని లక్కీడ్రాలో పేరు రానివారు నిరాశకు గురికావద్దన్నారు. వారికి సైతం తప్పకుండా ఇండ్లను కేటాయిస్తామని స్పష్టం చేశారు. కులమతాలు, పార్టీలకు అతీతంగా ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలను విజయవంతంగా అందించడంలో తెలంగాణ దేశంలోనే అగ్రగామిగా నిలిచింది. గడిచిన తొమ్మిదేళ్ళలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి



లబ్ధిదారులకు పట్టాలను అందజేస్తున్న మంత్రి కెటిఆర్ తదితరులు

కార్యక్రమాలను పూర్తి చేయడంతో పాటు నీటిగోసకు శాశ్వత పరిష్కారాం చూపాం. రాబోయే ఎన్నికల్లో మీ ఆశీర్వాదంతో హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా కెసిఆర్, ఎమ్మెల్యేగా వివేకానంద్ ఘన విజయం సొంతం చేసుకుంటారన్నారు.

**గ్యారెంటి లేని పథకాలు గారడీ మాటలు నమ్మద్దు..**

రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిపై మాట్లడే దమ్ములేక ప్రతిపక్షపార్టీలు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మంత్రి కెటిఆర్ మండిపడ్డారు. మీ ప్రభుత్వాల హాయంలో తెలంగాణ ఎట్లుండేది..కెసిఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక కేవలం తొమ్మిదేండ్ల కాలంలో ఎట్లుంది..కండ్లకు కనిపిస్త లేదా అన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను అభివృద్ధి చేసుకునే సత్తా మాకు ఉంది. పరిపాలన చేతకాదు అన్నోళ్ళ నోళ్లు మూసుకునే విధంగా సిఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ తొమ్మిదేండ్లలో గణనీయమైన అభివృద్ధిని సాధించి నేడు దేశానికే దిక్సూచిగా మారింది.

## దసరాకు ఆర్టీసి రాయితీ

**హైదరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** విజయదశమిని పురస్కరించుకుని రాను, పోను ఒకేసారి ఈ నెలారు లోగా ముందస్తు రిజర్వేషన్ చేసుకునే వారికి 10 శాతం రాయితీని ఇస్తూ ఆర్టీసీ నిర్ణయించింది. అక్టోబరు 15 నుండి 29 తేదీ మధ్యలో టికెట్ల బుక్ చేసుకుంటే తిరుగు ప్రయాణానికి ఈ రాయితీ వర్తిస్తుందని గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. అయితే ఆయా తేదీల్లో ప్రయాణించేందుకు ఈ నెలాఖరులోగా రిజర్వేషన్ చేసుకోవాల్సి ఉంటుందని అప్పుడే రాయితీ ఉంటుందని స్పష్టం చేసింది.

## సన్న బియ్యానికి రెక్కలు

**హైదరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణలో సన్న బియ్యం ధరలు పెరగడంతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నెల రోజుల వ్యవధిలో సన్న రకం బియ్యం ధరలు అమాంతంగా పెరిగాయి. బీపీటీ, సాయిరాం, హెచ్ఎంటి తదితర రకాల బియ్యం ధరలు క్వింటాలుకు 400 రూపాయలకు పైగానే పెంచారు. నెల రోజుల క్రితం క్వింటాల్ సాయిరాం రకం సన్న బియ్యం పాతవి 5,600 రూపాయల ఉండగా, ఇప్పుడు వాటిని వ్యాపారులు 6 వేల రూపాయలకు పైగా పెంచి అమ్ముతున్నారు. అదే హెచ్ఎంటి 4,600 రూపాయలు ఉండగా, అది 4,900 రూపాయలు, బీపీటీ 4 వేల రూపాయలు ఉన్న ధర 4,500 రూపాయలకు పెంచి విక్రయిస్తున్నారు. మార్కెట్‌లో 25 కిలోల సాయిరాం రకం సన్న బియ్యం ధర ఇప్పటి వరకూ 1,400 రూపాయలు ఉండగా, దాన్ని 1,650 రూపాయలు పెరిగింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కొందరు ట్రేడర్లు, మిల్లర్లు సన్న రకం బియ్యం నిల్వలను బ్లాక్ చేసి ఇష్టారాజ్యంగా రేట్లు పెంచుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కాగా సన్న రకం వరి పంటను సాగు చేయడం భారీగా పెట్టుబడి కావడం, తెగుళ్ల సైతం ఎక్కువగా సోకడమే కాకుండా పంట చేతికి వచ్చే కాలపరిమితి కూడా ఎక్కువ రోజులు ఉండటం వంటి వాటితో రైతులు వాటిని సాగు చేసేందుకు అంతగా ముందు రావడం లేదు.

## తెలంగాణలో మూడు రోజులు భారీ వర్షాలు

### ● పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

**హైదరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త :** తెలంగాణలో మూడు రోజుల పాటు భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని తెలిపింది. చాలా చోట్ల తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే వీలుందని వెల్లడించింది. రాష్ట్రంలోని ఆదిలాబాద్, వరంగల్, హన్మకొండ, ములుగు, సిద్దిపేట్, కరీంగనర్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడతాయని పేర్కొంది. ఈ మేరకు ఎల్లో అలర్ట్‌ను జారీ చేసింది. అత్యవసరం అయితేనే తప్ప బయటకు రావద్దని సూచించింది. ఇంకా మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మల్కాజ్‌గిరి, వికారాబాద, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జల్లాల్లో అక్కడక్కడ మూడు రోజుల ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే వీలుందని వాతావరణ శాఖ పేర్కొంది. అంతేకాకుండా ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్లా, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, రంగారెడ్డి, హైదరాబాద్, మల్కాజ్‌గిరి, కామారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే వీలుందని పేర్కొంది.

**వివిధ జిల్లాల్లో కురుస్తున్న వానలు**

కాగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో గురువారం ఉదయం నుండి ఉరుములు, మెరుపులతో కూడిన ఒక మోస్తరు వర్షాలు కురిశాయి. భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్ తదితర జిల్లాల్లో తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. ఈ జిల్లాలకు ఇప్పటికే వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో భారీగా వర్షం పడుతోంది. వరంగల్ జిల్లాలోని హన్మకొండలో ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. అలాగే ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా వర్షం పడుతోంది. గుడిహత్నూర్, ఇచ్చోడ, బోథ్‌జైనథ్ మండలాల్లో గురువారం తెల్లవారు జాము వరకూ వర్షం కురిసింది. సిద్దిపేట్ జిల్లా దుబ్బాకలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతోంది. కోరుట్ల ప్రాంతంలో ముసురుతో కూడిన జల్లులు పడుతున్నాయి. వాతావరణ కేంద్రం హెచ్చరికలతో వరంగల్ తదితర జిల్లాల అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. వరంగల్ మున్సిపల్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. ఉద్యోగులు 24 గంటల పాటు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంది.

## అగ్రికల్చరల్ వర్సిటీని సందర్శించిన వివిధ విభాగాల అధికారులు

**హైదరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** దేశంలోని వివిధ విశ్వ విద్యాలయాలు, కళాశాలకు చెందిన ఫాకల్టీ విభాగాలకు చెందిన 30 మంది అధికారులు, అధ్యాపకులు రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయంలోని అగ్రి హబ్‌ను సందర్శించి అక్కడ కార్యక్రమాలను పరిశీలించారు. వ్యవసాయ రంగం, గ్రామీణ ప్రాంతాల్లో ఎంటర్ ప్రెన్యూర్ షిప్‌ని ప్రోత్సహిచడానికి తాము తీసుకుంటున్న చర్యలను గూర్చి అగ్రి హబ్ మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ కల్పన వారికి వివరించారు. కాగా ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని హ్యూమన్ రిసోర్సెస్ డెవలప్మెంట్ సెంటర్ (హెచ్ఆర్‌డిసి), యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) సహకారంతో ఎంటర్ ప్రెన్యూర్ షిప్ డెవల ప్మెంట్ ప్రోగ్రాంపై 15రోజుల ఆఫ్‌లైన్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో దేశంలోని విశ్వవిద్యాలయాలు, కళాశాలకు చెందిన అధ్యాపకులు, అధికారులు అగ్రి హబ్‌ను సందర్శించారు.

## డిసిఎంను ఢీకొట్టిన ఆర్టీసి బస్సు

### 15 మంది ప్రయాణికులకు తీవ్రగాయాలు

**ఇబ్రహీంపట్నం సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** డ్రైవర్ నిర్లక్ష్యంతో ఆగిఉన్న డిసిఎంను ఆర్టిసి బస్సు ఢీకొట్టిన ఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి.స్థానికులు తెలిపిన వివరాల మేరకు...ఇబ్రహీంపట్నం నుండి ఎంజిబిఎస్ వెళ్తున్న ఇబ్రహీం పట్నం డిపోకు చెందిన ఆర్టిసి బస్సు చెరువు కట్టపై ఆగిఉన్న డిసిఎంను వెనక నుండి ఢీ కొట్టింది.దీంతో బస్సు ముందు భాగంలో ఉన్న 15 మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఆర్టిసి కండాక్టర్ బుగ్గరాములు పరిస్థితి విషమంగా ఉండటంలో నగరంలోని ఓప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.ఆర్టిసి బస్సు ముందు భాగం పూర్తిగా ధ్వంసమయ్యింది.

కాగా అందుకు సంబంధించిన వివరాలు వెల్లడించడంలో ఇబ్రహీంపట్నం పోలీసులు పూర్తిగా విఫలమయ్యారు.ప్రతిక ప్రతినిధిలు వివరాల కోసం సాయంత్రం వరకు వాకాబ్ చేస్తున్న పట్టించుకోలేదు.దీంతో సమగ్ర సమాచారం అందలేదు.



ఆగి ఉన్న డిసిఎంను వెనకనుండి ఢీకొట్టిన ఆర్టీసి బస్సు

**ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులోలేని డాక్టర్లు**

ఇబ్రహీంపట్నం చెరువుకట్టపై ఆగిఉన్న డిసిఎంను ఆర్టిసి బస్సు ఢీకొట్టిన ఘటనలో ప్రమాదానికి గురైన వారిని ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన విషయం తెలిసిందే. గాయాలైన వారికి చికిత్స అందించడానికి ఆసుపత్రిలో డాక్టర్లు లేక తీవ్ర ఇబ్బందులుపడ్డారు. క్షతగాత్రులను ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతిచందు పరామర్శించారు. క్షతగాత్రులకు వైద్యులేక సరైన చికిత్స అందిచక పోవడంతో ఆగ్రహించారు. ప్రమా దానికి గురైన కొంతమందిని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

## ఎగుమతి సుంకం పెంపుపై ఉల్లి వ్యాపారుల సమ్మె

**హైదరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** ఉల్లి ధరలను నియంత్రించేందుకు గాను ఎగుమతుల విషయంలో కేంద్రం పన్ను పెంచుతూ తీసుకున్న నిర్ణయంపై వ్యాపారులు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. కేంద్రం దిగొచ్చేంత వరకూ ధర్నా చేస్తామంటూ ఉల్లి వ్యాపారులు ధర్నాకు దిగారు. దీంతో ఉల్లిపాయల లావాదేవీలకు బ్రేక్ పడింది. దేశంలోనే అతి పెద్ద ఉల్లి మార్కెట్ అయిన మహారాష్ట్రలోని నాసిక్‌లో ఉల్లి వ్యాపారులు సమ్మె ప్రారంభించారు. పెరుగుతున్న ధరలకు కళ్లెం వేసేందుకు గాను కేంద్రం ఇటీవల ఉల్లిపాయల ఎగుమతులపై సుంకాన్ని 40 శాతానిక పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఇది ఈ ఏడాది డిసెంబరు నెలాఖరు వరకూ అమల్లో ఉంటుంది. ఈ నేపథ్యంలో ఉల్లి ఎగుమతులు చేస్తే పన్నుల భారం భారీగా పడుతున్నందున వ్యాపారులు ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఈ నేపథ్యంలో నాసిక్ జిల్లాలోని అన్ని వ్యవసాయోత్పత్తుల మార్కెట్ కమిటీలలో ఉల్లి వేలాన్ని నిలిపివేసినట్లు వ్యాపారులు ప్రకటించారు. ఎగుమతులపై పన్ను తగ్గించేంత వరకూ తమ నిరసన నిరవధికంగా కొనసాగుతుందని నాసిక్ జిల్లా ఉల్లి వ్యాపారుల సంఘం (ఎన్‌డిఒటిఎ) స్పష్టం చేసింది. మరోపక్క ఉల్లి వ్యాపారుల వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణిస్తూ అక్కడి ప్రభుత్వం సమ్మె చేస్తున్న వారి లైసెన్సులను సస్పెండ్ లేదా రద్దు చేయాలని సహకార శాఖ అధికారులను ఆదేశించింది. దీనికి సంబంధించి యాక్షన్ టేకెన్ రిపోర్డును శుక్రవారం కల్లా అందచేయాలని సహకార శాఖ జిల్లా సబ్ రిజిస్ట్రార్, సహకార సంఘాలు అన్నింటికీ ఉత్తర్వులు జారీ చేసింది.


తెలంగాణ ప్రభుత్వం

**నేరేడుచర్ల మునిసిపాలిటీ కార్యాలయం, సూర్యాపేట-జిల్లా**

**ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండర్ ప్రకటన**

ఈ క్రింది పనులకు టెండర్లు ఆహ్వానిస్తున్నారు. 01) నిట్ నం. E1/936/09/88/MCNDCL/2023-24, తేది: 21.09.2023. 02) పనుల సంఖ్య : 02 పనులు. 03) పనుల పేరు: 1) నేరేడుచర్ల మునిసిపాలిటీలో పట్టణ ప్రగతి గ్రాంట్ క్రింద, వార్డ్ నం.01 నుండి వార్డ్ నం. 07కు సిసి రోడ్‌లు/డ్రైన్‌లు వేయుట. 2) అదే మునిసిపాలిటీలో అదే గ్రాంట్ క్రింద వార్డ్ నం.08 నుండి వార్డ్ నం.15కు సిసి రోడ్‌లు/డ్రైన్‌లు వేయుట. 04) పనుల మొత్తం విలువ : 1) 38.00 లక్షలు. 2) 42.00 లక్షలు. 05) టెండర్ డాక్యుమెంట్‌ల డౌన్‌లోడింగ్ మరియు బిడ్ డాక్యుమెంట్‌ల దాఖలు: 22.09.2023 మ.3.00గం. నుండి 26.09.2023 మ.3.00గం. 06) టెక్నికల్ బిడ్ తెరచుట: 26.09.2023 మ.3.15గం. సూర్యాపేట జిల్లా, నేరేడుచర్ల మునిసిపాలిటీలో 2023-24, ఇ-ప్రొక్యూర్‌మెంట్ గవర్నమెంట్ పోర్టల్, తెలంగాణ ద్వారా. తదుపరి వివరాలకు దయచేసి https://tender.telangana.gov.in దర్శించండి.

సం/-. కమిషనర్, నేరేడుచర్ల మునిసిపాలిటీ.

DIPR.No.6945-PP/CL/Advt/1/2023-24 తేది: 21.09.2023

వార్త

శత్రువులోని మంచిని, మిత్రుడిలోని చెడును సమదృష్టితో చూడగలవాడు మహాత్ముడు.

-కన్ఫూషియస్

# ప్రజారోగ్యంతో ఎన్నాళ్లీ చెలగాటం?

జనారోగ్యమే జాతి మహాభాగ్యమనే ఆశయ లక్ష్యసాధన కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని, దేశ ప్రజలందరికి వైద్య సేవలు అందుబాటులోకి తెస్తామని పాలకులు ఎంతగా చెప్తున్నా స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఎన్నో లక్షల కోట్ల రూపాయలు వెచ్చించినా, వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. ముఖ్యంగా దేశానికి పట్టుగొమ్మలైన గ్రామసీమల్లో ఆరోగ్యవ్యవస్థ పరిస్థితి ఆందోళనకరంగా ఉందని చెప్పొచ్చు. అందరికి వైద్యం అనేది ఇప్పటికీ కనుచూపు మేరలో కన్పించడం లేదు. ఇన్నేళ్ల తర్వాత కూడా దాదాపు నలభైకోట్ల మందికిపైగా అత్యవసర మందులు భారత్‌లో అందుబాటులో లేవని అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా దేశంలో దిగువ, మధ్యతరగతి ప్రజలు పెట్టే ఖర్చులో దాదాపు డెబ్భైశాతంపైగా మందుల కొనుగోళ్లకే ఖర్చు చేస్తున్నారు. ఇటీవల కాలంలో అరవైఏళ్లు దాటిన వారికి వైద్య ఖర్చు అంచనాకు మించి పెరిగిపోయింది. ఈ మందుల్లో నాసిరకం, నకిలీవి కూడా ప్రజారోగ్యాన్ని పతనంఅంచుకు తీసుకుపోతున్నాయని, దేశంలోదాదాపు ఇరవైఐదువేల రకాలకు పైగా మందులు నమోదై ఉంటే అందుకు రెట్టింపు స్థాయిలో అనధికారికంగా నకిలీ, నాసిరకం మందులు చెలామణి అవుతున్నాయి. భారతదేశంలో నకిలీ మందుల వ్యాపారం విలువ దాదాపు పదిహేనువేల కోట్ల రూపాయలకు పైగా ఉండవచ్చునని అంచనా. ప్రజారోగ్యానికి తూట్లు పొడుస్తున్న ఈ నకిలీ మందులను మార్కెట్లోకి ఒక వ్యూహం ప్రకారం ప్రవేశపెడుతున్నారు. మందుల్లోప్రామాణికత దెబ్బతీయడం వల్ల చోటు చేసుకుంటున్న అనర్థాలు అన్నీఇన్నీకావు. గతంలో ఒకసారి ముంబాయిలోని ఒక ఆస్పత్రిలో మానిటాల్ అనే మెదడువాపునకు వాడే మందులో కల్తీ జరగడంతో ఏకంగా పధ్నాలుగు మంది మరణించారు. అప్పట్లో దేశంలో పెద్దఎత్తున నిరసనలు, ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ప్రభుత్వం జస్టిస్ లెంటిన్ కమిషన్‌ను నియమించింది. మంత్రిత్వస్థాయి నుండిదిగువ స్థాయి వరకు ఆరోగ్య ఔషధి విభాగాల్లో లొసుగులను, వైఫల్యాలను, అవినీతిని ఎత్తిచూపుతూ లెంటిన్ తన నివేదికలో స్పష్టంగా పేర్కొన్నారు. ఆ ప్రతిపాదనలు, సిఫారసులను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదనే చెప్పొచ్చు. నకిలీ మందుల వల్ల జరిగే దుష్ప్రభావాలు అటుంచి జబ్బు తగ్గకపోతే వైద్యుడి వైఫల్యమా? ఉపయోగించిన మందులు కారణమా? అర్థంకాక వైద్యులు మళ్లీ పరీక్షల మీద పరీక్షలు చేయించి ఇతర మందులతో రోగులపై ప్రయోగాలు చేస్తున్నారు. దీంతో ఆరోగ్యంతోపాటు ఆర్థికంగా కూడా కుప్పకూలిపోతున్నారు. అసలు వైద్యం, ఆరోగ్యం విషయంలో ఒక నిర్దిష్టమైన ప్రణాళిక ముందుచూపు లేకపోవడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. మొన్న కరోనా విజృంభించిన తరుణంలో భారతదేశ ఆరోగ్యవ్యవస్థ ఎంత అస్తవ్యస్తంగా ఉందో బలహీనంగా ఉందో బయటపడింది. మందులు, డాక్టర్లు అటుంచికనీసం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా లేదనే విషయం వెలుగుచూసింది. దాహం వేసినప్పుడు బావి తవ్వుకున్నట్లు కరోనా విజృంభించి వేలాది మందిని అస్వస్థతపాలు చేసిన తర్వాత కానీ పాలకులు కళ్లుతెరువలేదు. దేశవ్యాప్తంగా దారిద్ర్య రేఖకు దిగువనున్న కోట్లాది బడుగు వర్గాల కుటుంబాలకు వైద్యం ఇప్పటికీ అందుబాటులో లేదనే చెప్పొచ్చు. గ్రామాల్లో వచ్చీరాని వైద్యంతో డాక్టర్లుగా చెలామణి అవుతూ మందులు ఇచ్చేవారు కూడా తక్కువ సంఖ్యలో లేరు. కనీసం ఈ మందుల పేర్లు రాయలేనివారు కూడా డాక్టర్ల జాబితాలో చేరిపోతున్నారు. చిన్నచిన్న ఆపరేషన్లు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. అర్హతలేని వైద్యులు చేసే ఇలాంటి చికిత్సల్లో కొన్ని సందర్భాల్లో రోగుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. పరిస్థితి అంతకంతకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే విషయం. ప్రపంచఆరోగ్య సంస్థ గతంలో విడుదల చేసిన నివేదిక ప్రకారం అల్లోపతి వైద్యంచేసేవారిలో యాభైశాతానికిపైగా ఎటువంటి విద్యార్హతలు లేవని బయటపడింది. అలాగే వైద్యులుగా చెలామణి అవుతున్నవారిలో 18.8శాతం మందికి మాత్రమే అర్హత ఉన్నట్లు వెలుగుచూసింది. అలాగే అల్లోపతితోపాటు హోమియోపతి, ఆయుర్వేదం, యునాని, సిద్ధ, యోగా విధానాల్లో వైద్యులతో కలిపి భారత్‌లో లక్షమంది జనాభాకు కేవలం 80మంది మాత్రమే ఉన్నారు. వారిలో సంబంధిత పట్టా కలిగినవారు లక్షకు 36మంది మాత్రమే. రోగుల నిష్పత్తి ప్రతి వెయ్యిమంది రోగులకు ఒక డాక్టర్ ఉండాలి. కానీ భారత్‌లో లక్షాపద హారు వేల డెబ్భైనాలుగు మందికి ఒక డాక్టరు ఉన్నట్లు అంచనా. యేటా దాదాపు లక్షకుపైగా ఎంబిబిఎస్ పట్టాతో బయటకు వస్తున్నా అధికశాతం ప్రైవేట్ వైద్యకళాశాలలో చదివినవారే. భారీగా పెరిగిన రుసుములు, ఇతర ఖర్చులుపెట్టి డిగ్రీలు పొందినవారు ప్రభుత్వరంగంలో కానీ ముఖ్యంగా గ్రామీణప్రాంతాల్లో పనిచేయడానికి ఇష్టపడడం లేదు. ఏదోరకంగా విదేశాలకువెళ్లి తమ ప్రావీణ్యతను, చదువులను మరింతగా పెంచుకొని అక్కడి ప్రజలకు సేవ చేయడానికి ఆరాటపడుతున్నారు. వైద్యనిపుణులకు ఆ దేశాలు అందించిన సదుపాయాలు, జీతభత్యాలు భారత్‌లో సమకూర్చకపోవడమే ప్రధానకారణం. ఆకోణంలో చర్యలు తీసుకునేందుకు కేంద్రపాలకులు ఒక నిర్దిష్టమైన విధానాన్ని రూపొందించి ఆచరించేదిశగా అడుగులువేయాలి. వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పులు, కలుషితనీరు, ఆహారంలాంటి సమస్యలు ప్రజారోగ్యాన్ని చుట్టుముట్టి రకరకాలరోగాలతో దాడిచేస్తున్నాయి. భవిష్యత్‌లో అత్యంత క్లిష్టపరిస్థితులు ఏర్పడబోతున్నట్లు వైద్యనిపుణులు అభిప్రాయపడుతున్నారు. పాలకులు గత అనుభవాలతోనైనా పాఠాలునేర్చుకొని ప్రజారోగ్యంఎదుర్కోబోతున్నసవాళ్లకు అనుగుణంగా సమయాత్తంకావాల్సిన తరుణమిది.

ఈ ప్రపంచంలో రోత పుట్టించే దుర్మార్గాలు ఎక్కువగా మాటల మూలంగానే జనిస్తాయి.




బర్క్

నీ తప్పులను, నీ తెలివితక్కువ పనులను నీ ముందు నిదానంగా నివేదించేవాడే నిజమైన స్నేహితుడు.



జాన్ రస్కిన్

## ప్రజావాక్కు



### చేనేతకు పూర్వవైభవం కల్పించాలి

మనపూర్వీకులు ఎక్కువగా ఖాదీ ధరించడానికి మొగ్గుచూపేవారు. అందుకే చేనేత కార్మికుల జీవితాలు మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగిపోయేవి. ఒకనాటి మన జాతిపిత మహాత్ముడి పిలుపుతో అప్పటి ప్రజానీకం ఖాదీ ధరించడాన్ని ఒక హుందాగా, రాజసంగా భావించడమే కాక అది అంచెలంచెల దేశభక్తికి ఒక చిహ్నంగా భావించేవారు. కానీ కాలక్రమేణా అనేక రకాల ఫ్యాషన్ దుస్తులు రంగప్రవేశం చేయడంతో ఖాదీ బట్టలకు ఉన్న ప్రాధాన్యత క్రమక్రమంగా తగ్గుతూ వచ్చింది. దీంతో ఒక్కసారిగా చేనేత కార్మికుల జీవితాలు అస్తవ్యస్తంగా తయారై చివరకు వారిఉనికే ప్రశ్నార్థకంగామారే దౌర్భాగ్య పరిస్థితి దాపురించింది. ఏదిఏమైనాచేనేతరంగానికి తిరిగి పూర్వపు వైభవాన్ని తీసుకువచ్చేలా ప్రయత్నాలు ప్రారంభించాలి.

-బి. మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### దసరా కానుక

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులందరికీ ఉదయం అల్పాహారం అందించాలని నిర్ణయించింది. కేంద్ర విద్యాశాఖ ఇటీవల చేసిన సర్వేలో 30శాతానికి పైగా విద్యార్థులు పొద్దున ఏమి తినకుండానే బడులకు వెళ్తున్నారని వెల్లడించింది. చాలాగ్రామాల్లో ప్రజలందరూ ఉదయాన్నే వ్యవసాయ పనుల నిమిత్తం వేకువజామునే వెళ్తుంటారు. అందువల్ల పాఠశాలలకు వెళ్లే తమ పిల్లలకివండిపెట్టే వీలుండదు. కావునా వారందరూ మధ్యాహ్నా భోజనమే తింటున్నారు. ఈ సమస్యను గుర్తించిన ప్రభుత్వం అల్పాహారంపేరుతో వచ్చే దసరాపండగ నుంచి ఈ పథకాన్ని అమలు చేయడానికి జీవో జారీ చేసింది.

-ఎన్.శ్లోకారెడ్డి, హైదరాబాద్

### నిరుత్సాహపరచిన బిల్లు

ఎంతోకాలంగా ఔషధ పరిశ్రమవారు ప్రజారోగ్యరంగ కార్యకర్తలు, దేశ ప్రజలు ఎంతో ఆశగా ఎదురు చూసిన జనవిశ్వాస్ బిల్లు పార్లమెంటులో ఎటువంటి చర్చ లేకుండానే ఆమోదం పొందింది. కాగా ఈ బిల్లు మొత్తం మీద నిరాశనే మిగిల్చిందని చెప్పాలి. గత కొన్నేళ్లుగా 1094నాటి డ్రగ్స్ అండ్ ఫార్మసీ చట్టంలోని అనేక లొసుగుల కారణంగా దేశంలో కల్తీ మందులు, నాసిరకం ఔషధాల తయారీకి దారి తీస్తోంది. ఈ నేపథ్యంలో అటువంటి ప్రవృత్తికి అడ్డుకట్ట వేస్తుందనుకున్న సదరు బిల్లు మొత్తం మీద నిరుత్సాహపరచింది.

-కె.రామారావు, నల్గొండజిల్లా

### ప్రపంచ దృష్టికి కెనడా ఆగడాలు

భారత్‌ను లక్ష్యంగా చేసుకొని కెనడా చేస్తున్న ఆగడాలను మన దేశం ప్రపంచదేశాల దృష్టికి తీసుకువెళ్లాలి. కెనడాలో తలదాచుకుంటూ మనదేశంలో నేరాలకు దిగుతున్న ఖలిస్తానీ మాఫియా ముఠాలకు అడ్డుకట్టవేయాలి. అందుకు కెనడాను దౌత్యపరంగా ఒంటరిని చేయాలి. ఇందుకు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ప్రత్యేక చొరవ చూపాలి. ఇటీవల కాలంలో ఖలిస్తానీ ఉద్యమకారుల పోకడలు ఆందోళనకరంగా ఉంటున్నాయి. భారతీయ పౌరులు, భారత కార్యాలయాలు, దేవాలయాలను కేంద్రంగా చేసుకొని ఆగడాలు సృష్టిస్తున్నారు. కెనడాలో ఉంటున్న దాదాపు 14 లక్షల మంది భారతీయులు రక్షణ బాధ్యత కెనడా ప్రభుత్వానిదే. కెనడా వెళ్లిన భారతీయుల్లో అధిక శాతం విద్య, ఉపాధికి వెళ్లినవారే. దౌత్యసంబంధాలు మెరుగుపడే వరకు కెనడాలో ఉంటున్న భారతీయులు అప్రమత్తంగా ఉండాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ప్రాధాన్యత కల్పించాలి

గత దశాబ్దకాలానికిపైగా భారతదేశంలోమహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్‌లను కల్పించాలని ప్రయత్నాలు చేస్తూ చేసిన పోరాటానికి ఎట్టకేలకు కేంద్రప్రభుత్వం ఈబిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఆమోదం తెలపడానికి నిర్ణయం తీసుకోవడం హర్షణీయం. ఇక ఈ బిల్లు పార్లమెంట్‌లో పాసయ్యి అది చట్టరూపం దాల్చనుంది. దీనివల్ల అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మహిళలు పోటీచేయడానికి అవకాశంలభిస్తుంది. తద్వారా వీరుకూడా రాజకీయాల్లో రాణించవచ్చు. మనదేశ రాజకీయాల్లో ఆడవాళ్ల సంఖ్య కాలక్రమేణా తగ్గుతూ వస్తోంది. దీనివల్ల వీరు ఎన్నికల్లో పోటీ చేసి రాజకీయాల్లోకి రాలేకపోతున్నారు. కావునా ఈబిల్లు త్వరగా ఆమోదం పొంది వీలైనంత తొందరగా అమలు చేసే దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలి.

-కె.లిఖిత, కొండాపూర్, జనగామ జిల్లా

### వృద్ధులపై దయ చూపాలి

రాష్ట్రంలో వృద్ధులకు కలిగే ఇబ్బందులు సచివాలయం సిబ్బంది తొలగించాలి. ఒక వృద్ధునికి వయసు 60 సంవత్సరాలు దాటే ఉంది. అయితే అతనికి ఆధార్ కార్డులో 59 సంవత్సరాలు అని ఉంది. అందుకే నీకు వృద్ధాప్యపింఛన్ రాదని సచివాలయం సిబ్బంది, వాలంటీర్ అంటున్నారు. సచివాలయం, వాలంటీర్ల తప్పుకాదు. ఇటువంటి పరిస్థితుల్లో మెడికల్ ఆఫీసర్, తహాశీల్దార్‌ల వద్ద వయసు నిర్ధారించే పత్రాలు ఇవ్వాలని ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జి.ఓ.ను జారీ చేసి నకళ్లు పంపాలి.

-ఎస్. శ్రీనివాసరాజు, విజయనగరం జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆమోదించినా, మహిళాబిల్లు ఆలస్యమే!

**మహిళా రిజర్వేషన్ల బిల్లు ఆమో దం పొందడంతోనే మహిళల సమస్యలు పరిష్కారమైనట్లు కాదు. అది ఒక డిమాండ్‌ను సాధించుకోవడం మాత్రమే. నేటి భారత అర్థభూస్వామ్య వ్యవస్థలో స్త్రీ విలాస వస్తువుగా, పిల్లలను కనేం దుకు మాత్రమే చూడబడుతున్నది. భారత పవిత్ర రాజ్యాంగంలో స్త్రీ, పురుష సమానత్వం గురించి చెప్పినా అది ఎక్కడా అమలు జరగడం లేదు. అన్నిట్లోనూ వివక్షకు గురవుతున్నారు. పురుషాధి క్యత కొనసాగుతూనే ఉంది. అర్థభూస్వామ్య సంస్కృతి, సామ్రా జ్యవాద విషసంస్కృతి, దోపిడీ పీడనల నుండి బయటపడినప్పు డే స్త్రీ సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. అది నూతన ప్రజా తంత్ర వ్యవస్థ ఏర్పాటు ద్వారానే సాధ్యమవుతుంది. అందుకు మహిళలందరూ ఉద్యమించాలి.**

బొల్లిముంత సాంబశివరావు

త్వరలో పార్లమెంటుకు జరగనున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో పార్లమెంట్, అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ మోడీ ప్రభుత్వం పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టింది. బిల్లుపై చర్చ జరుగుతుందని ప్రకటించింది. ఈ బిల్లు ఎన్డీయే ప్రభుత్వానికి మహిళల ఎడల, వారి హక్కుల ఎడల గౌరవానికి నిదర్శనంగా పేర్కొన్నది. ఈ బిల్లు మహిళల కోసమా లేక ఎన్నికల కోసమా అన్నది ప్రజల మనస్సుల్లో ఉన్న అనుమానం. అందుకు ఈ బిల్లు చట్టంగా మారిన వెంటనే అమలుకు నోచుకోకపోవటమే. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు అన్న నినాదం వలస పాలనలోనే ముందుకు వచ్చింది. ఉమెన్స్ ఇండియా అసోసియేషన్, ఆల్ ఇండియా ఉమెన్స్ కాన్ఫరెన్స్, నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఉమెన్ ఇండియా సంఘాలు మహిళల ఓటు హక్కు కోసం డిమాండ్ చేస్తే అదే క్రమంలో కొన్ని సంఘాలు మహిళలకు మాత్రమే కొన్ని సీట్లు ఉండాలని డిమాండ్ చేయగా దాన్ని వ్యతిరేకించాయి. అయినా వలస ప్రభుత్వం 1935లో భారత ప్రభుత్వ చట్టం ప్రొవిన్షియల్ లెజిస్లేచర్లలో 41 రిజర్వు సీట్లు, సెంటర్ లెజిస్లేచర్లలో పరిమిత రిజర్వేషన్లు మహిళలకు కల్పించడం జరిగింది. దీని ద్వారా సంపన్న కుటుంబాలను సంతోషపెట్టి వారి మద్దతు పొందటం కోసం వలస పాలకుల నిర్ణయంగా ఉంది. వీటిలో సంపన్న కుటుంబాల మహిళలే సభ్యులుగా ఉంటారు. అధికార మార్పిడికి ముందు తర్వాత కూడా మహిళలకు చట్టసభల్లో ప్రత్యేకంగా రిజర్వేషన్లు కల్పించాలని ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ డిమాండ్ చేసింది. నిరంతరం విప్లవ పార్టీలు, వామపక్ష పార్టీలు మహిళా రిజర్వేషన్ల గురించి డిమాండ్ చేస్తూనే ఉన్నాయి. 2022 ప్రపంచ ఆర్థిక ఫోరం నివేదిక ప్రకారం ప్రపంచంలోని లింగ సమానత్వ సూచిలో భారతదేశం 146 దేశాల్లో 135వ స్థానంలో ఉంది. ఇందుకు నాలుగు ప్రధానాంశాలను పేర్కొన్నది. ఆర్థిక భాగస్వామ్యంలో 143వ స్థానంలో, రాజకీయ సాధికారిత అధికారంలో 48వ స్థానం, విద్యాభ్యాసంలో 107వస్థానంలో, వైద్యరంగంలో 146వ స్థానంలో ఉంది. స్త్రీ, పురుష సమానత్వంలోని పొరుగు దేశాలైన బంగ్లాదేశ్, నేపాల్ భారతదేశం కన్నా ముందు ఉన్నాయి. భారతదేశంలో లోక్‌సభ స్థానాలు 543. ప్రస్తుతం లోక్‌సభలో 81మంది, రాజ్యసభలో 29 మంది మహిళా సభ్యులు ఉన్నారు. అన్ని రాష్ట్రాల అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యేలు ఎనిమిది శాతంలోపు ఉన్నారు. 2022 లెక్కల ప్రకారం అమెరికా, ఐరోపా, సహారా ఎడారికి దక్షిణాన ఉండే సబ్ సహారా ఆఫ్రికా ప్రాంతాల్లో జాతీయ పార్లమెంట్‌లో, ప్రపంచ సగటు 26.2 శాతం కన్నా మహిళలు ఎక్కువ ఉన్నారు. నేపాల్‌లో 34 శాతం, బంగ్లాదేశ్ 21 శాతం, పాకిస్థాన్ 20 శాతం, భూటాన్‌లో 17 శాతంతో మహిళా ప్రాతినిధ్యంలో భారతదేశం కన్నా మెరుగ్గా ఉన్నాయి. భారతదేశం జనాభాలో 48 శాతం ఉంటే పార్లమెంట్‌లో వారి శాతం 11కాగా, 52శాతం ఉన్న పురుషుల ప్రాతినిధ్యం 89శాతంగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా జాతీయ పార్లమెంట్‌లో మహిళల ప్రాతినిధ్య విషయంలో 1998లో భారతదేశం 95వ స్థానంలో ఉండగా, 2021 నాటికి 148స్థానానికి దిగజారింది. మార్గరెట్ అల్వా నేతృత్వంలోని కమిటీ 1988లో




మహిళా హక్కుల కోసం నివేదిక రూపొందించింది. అందులో అందరికీ ఒకే చట్టం, మహిళల ఆస్తులు, చట్టసభల్లో సీట్లు, లింగ నిర్ధారణ, వరకట్న వేధింపులు వంటి 353 సూచనలు ఉన్నాయి. భారత రాజ్యాంగంలోని 73,73 చట్టాల సవరణ ద్వారా గ్రామ పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల మున్సిపల్ కార్పొరేషన్లలో మూడవ వంతు సీట్లు కేటాయింపులు జరిగాయి. మహిళా సంఘాలు, ప్రజాతంత్ర వాదులు, కమ్యూనిస్టులు మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని నిరంతరం ఆందోళన చేస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో 1996లో భారత పార్లమెంట్‌లో ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టబడింది. ఈ బిల్లును ప్రతిపక్షాలు వ్యతిరేకించాయి. ఆర్థికంగా వెనుకబడిన కులాలకు వారి జనాభాను బట్టి సబ్ కోటా ఉండాలని డిమాండ్ చేశాయి. ఫలితంగా బిల్లు ఆమోదం పొందలేదు. 1998, 1999లో కూడా రాజ్యాంగ సవరణ ద్వారా లోక్‌సభలో మహిళలకు మూడింట ఒకవంతు సీట్లు కేటాయించాలనే ఉద్దేశంతో బిల్లులు ప్రవేశపెట్టబడ్డాయి. 108వ రాజ్యాంగ సవరణ బిల్లులో పార్లమెంట్, అసెంబ్లీలో మూడవంతు సీట్లు మహిళలకు కేటాయించాలని, షెడ్యూల్ కులాలు, తెగలకు కేటాయించిన రిజర్వు స్థానాల్లో కూడా ఆవర్గాలకు చెందిన మహిళలకు మూడవ వంతు సీట్లు కేటాయించాలని ఆ బిల్లులో పేర్కొన్నారు. 2010లో యూపిఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లును రాజ్యసభ ఆమోదించింది. పార్లమెంట్‌లో వ్యతిరేకత వ్యక్తం కావడంతో బిల్లు ఆమోదం పొందలేదు. 2014 సాధారణ ఎన్నికల సందర్భంగా బిజెపి నాయకత్వాన ఏర్పడిన ఎన్డీయే కూటమి తన ఎన్నికల ప్రణాళికలో పార్లమెంట్, అసెంబ్లీల్లో మహిళలకు రిజర్వేషన్లు 33 శాతం నుంచి 50 శాతంగా ప్రకటించింది. మోడీ ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలకుపైగా ఎందరు డిమాండ్ చేసినా మహిళా రిజర్వేషన్ బిల్లు గురించి నోరు మెదపలేదు. కొద్ది రోజుల క్రితం జరిగిన పార్లమెట్ సమావేశాల్లో బిల్లు గురించిన ఊసేలేదు. సమావేశాలు ముగిసిన తర్వాత హఠాత్తుగా ప్రత్యేక పార్లమెంట్ సమావేశం జరిపి మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టడానికి కారణమేమిటి? 1996లో ప్రారంభమైన మహిళా రిజర్వేషన్ ప్రక్రియ 27 సంవత్సరాల తర్వాత పార్లమెంట్ ఆమోదం పొందడం పాలకుల చిత్తశుద్ధిని ప్రశ్నిస్తున్నది. బిల్లులో మైనార్టీలకు, ఒబిసిలకు ప్రత్యేక రిజర్వేషన్లు లేకపోవడంతో ప్రతిపక్షాలు విమర్శించాయి. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు మహిళా బిల్లును తమతమ ఖాతాల్లో వేసుకుని లబ్ధిపొందడానికి పోటీపడ్డాయి. బిల్లు ఆమోదం పొందినా వెంటనే అమలు సాధ్యం కాదని ప్రభుత్వం ప్రకటించింది. ఎన్నికలు అయిన తర్వాతే బిల్లు అమలు ఎప్పటి నుంచి ఎలా అమలు జరిగేది ప్రకటిస్తామని చెప్పింది. అవసరమైతే బిల్లులో మార్పులు చేస్తామని పేర్కొంది. ఈ నిర్ణయం ఆందోళనకరమైంది. ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఎన్డీయే కూటమి రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేస్తుందన్న నమ్మకం లేదు. వ్యవసాయ మూడు చట్టాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించినా, దొడ్డిదారిన ఆచరణలో పెడుతున్నది. మహిళా రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందడంతోనే మహిళల సమస్యలు పరిష్కారమైనట్లు కాదు. అది ఒక డిమాండ్‌ను సాధించుకోవడం మాత్రమే. నేటి భారత అర్థభూస్వామ్య వ్యవస్థలో స్త్రీ విలాస వస్తువుగా, పిల్లలను కనేందుకు మాత్రమే చూడబడుతున్నది. భారత పవిత్ర రాజ్యాంగంలో స్త్రీ, పురుష సమానత్వం గురించి చెప్పినా అది ఎక్కడా అమలు జరగడం లేదు. అన్నిట్లోనూ వివక్షకు గురవుతున్నారు. పురుషాధిక్యత కొనసాగుతూనే ఉంది. అర్థభూస్వామ్య సంస్కృతి, సామ్రాజ్యవాద విషసంస్కృతి, దోపిడీ పీడనల నుండి బయటపడినప్పుడే స్త్రీ సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. అది నూతన ప్రజాతంత్ర వ్యవస్థ ఏర్పాటు ద్వారానే సాధ్యమవుతుంది. అందుకు మహిళలందరూ ఉద్యమించాలి. ●

# షాపింగ్ మాల్స్‌తో చిరువ్యాపారుల బతుకులు వెలవెల

డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్


ఇటీవలకాలంలో మహానగరాలతోపాటు జిల్లాస్థాయి పట్టణాలలో కూడా షాపింగ్ మాల్స్ అనేకం వివిధ బ్రాంచీలతో విస్తరిస్తున్నాయి. దీనికితోడు ఇంటర్నెట్ సర్వీస్‌ల విస్తరణ పెరగడంతో బహుళజాతి సంస్థలు రంగప్రవేశం చేశాయి. ఇవి ప్రపంచవ్యాప్తంగా ఆన్‌లైన్‌లో వినియోగదారుల అవసరాలు తీర్చడానికి రీటైల్ రంగంలో అడుగుపెట్టాయి. క్రమంగా నానాటికీ విస్తరిస్తూ లక్షల మిలియన్ చదరపు అడుగులతో ఈ షాపింగ్ మాల్స్ పెద్ద, పెద్ద అడుగులతో విస్తరిస్తున్నాయి. దేశవ్యాప్తంగా షాపింగ్ మాల్స్‌కు ఎనలేని డిమాండ్ పెరుగుతుంది. వీటి పెరుగుదలకు అడ్వర్‌టైజ్‌మెంట్ సంస్థల యాడ్స్, హోర్డింగ్‌లు, టివి ప్రకటనలు, వివిధ సామాజిక మాధ్యమాల్లో వచ్చే ఆన్‌లైన్ వ్యాపార ప్రకటనలు ఇతోధికంగా తోడ్పడుతున్నాయి. మనదేశంలో రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా ఈ షాపింగ్ మాల్స్ కల్చర్ కూడా బాగా పెరుగుతుంది. వీటిని ఏర్పాటు చేయడానికి జాతీయ, అంతర్జాతీయసంస్థలు పోటీలు పడుతున్నాయి. 2027నాటికి మనదేశంలో ఏడు మెట్రోనగరాల్లో షాపింగ్ మాల్స్‌కు డిమాండ్ 43 శాతం వరకు పెరిగే అవకాశం ఉన్నదని జోన్స్‌లాంగ్ లా సేల్ (జెఎల్ఎల్) ఇండియా తాజాగా వెల్లడించింది. ప్రస్తుతం ఢిల్లీ, ముంబాయి, పూణె, బెంగళూరు, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్ నగరాల్లో ప్రస్తుతం 89 మిలియన్ల చదరపు అడుగుల విస్తీర్ణంలో షాపింగ్ మాల్స్ ఉన్నాయి. వచ్చే ఐదేళ్లలో కొత్తగా మరో 38 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో షాపింగ్ మాల్స్ అందుబాటులోకి రానున్నాయి. వీటిలో దేశరాజధాని ఢిల్లీ నేషనల్ క్యాపిటల్ రీజియన్‌లోనే 28 మిలియన్ల చదరపు అడుగుల విస్తీర్ణంలో షాపింగ్ మాల్స్ ప్రస్తుతం అందుబాటులో ఉంది. కాగా 2027 నాటికి కొత్తగా మరో 11.6 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో మాల్స్ రాబోతున్నాయని పేర్కొంది. అలాగే బెంగళూరులో 4.97 మిలియన్ చదరపు అడుగులు, చెన్నైలో 6.23 చదరపు అడుగులు, హైదరాబాద్‌లో 5.48 మిలియన్ చదరపు అడుగులు, కోల్‌కతాలో 2.98 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో మాల్స్ రాబోతున్నాయని పేర్కొంది. అలాగే ఆర్థిక రాజధాని ముంబైలో 2.5 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో షాపింగ్ మాల్స్ రానున్నాయి. అలాగే పూణేలో కూడా 2.32 మిగిలిన చదరపు అడుగుల్లో ఏర్పాటు చేయబోతున్నారు. ఇలా దేశీయ రిటైల్‌రంగం దినదినాభివృద్ధిని నమోదు చేసుకుంటూ ముఖ్యంగా కస్టమర్లకు నూతన షాపింగ్ అనుభవం కల్పించడానికి యజమానులు ప్రత్యేకదృష్టిని సారిస్తున్నారని జెఎల్ఎల్ పేర్కొన్నారు. అయితే పాశ్చాత్యీకరణ, నగరీకరణ విస్తరణతో ఈ షాపింగ్ మాల్స్‌సంఖ్య విపరీతంగా పెరుగుతున్నాయి. మొదట్లో మహానగరాల్లో కార్పొరేట్ నగర పరిధిలో స్థాపించబడి సమాజంలో ఆర్థికంగా, ఉన్నతవర్గాల ప్రజలకు మాత్రమైన అందుబాటులో ఉండేవి. క్రమంగా ఇవి ఎగువ, దిగువ, మధ్యతరగతి ప్రజలను కూడా విపరీతంగా ఆకర్షిస్తున్నాయి. ఇక్కడ దాదాపు దొరకని వస్తువు లేదు. అన్ని రకాల వస్తువులు, గృహసామాగ్రి, పరికరాలు, పండ్లు, కూరగాయలు, పాల ఉత్పత్తులు, కిరాణం సామాగ్రి ఒకే చోట ప్యాకింగ్ చేసిలభిస్తున్నాయి. ఎసి, రంగురంగు దీపాల వెలుగులో ఆకర్షణీయంగా పరిసరాలు ఉంటాయి. క్యాష్‌క్రెడిట్, డెబిట్‌కార్డులతో వస్తువులు కొనుగోలు చేయవచ్చు. ఆన్‌లైన్ యాప్‌ల ద్వారా పేమెంట్ చేయవచ్చు. ఒకే వస్తువు అనేక రంగుల్లో, సైజుల్లో, వివిధ మోడల్స్‌లో వివిధ బ్రాండ్ కంపెనీల ఉత్పత్తులు విరివిగా దొరుకుతాయి. ప్రతి వస్తువుపై నిర్ణీతధర ఉంటుంది. కొన్నింటిపై డిస్కౌంట్‌లు కంపెనీలు ప్రకటించేవి పరిమితకాలానికి లభిస్తాయి. ధరలవిషయంలో వినియోగదారుడి బేరసారాలకు అవకాశం లేదు. ఒక వస్తువు కొనడానికి పోయిన వినియోగదారులు షాపింగ్ మాల్ మాయాజాలంలో చిక్కుకొని ఏదోఒకవస్తువును తనకు ప్రస్తుతం అవసరం లేకున్నా భవిష్యత్తులో అవసరంరాబోతుందా అన్నభ్రమలోపడి కొనేస్తాడు. ఒకప్పుడు షాపుయజమానితో వినియోగదారునికి మానవసంబంధాలు ఉండేవి. పరస్పర నమ్మకం, రుణసౌకర్యం ఉండేవి. పల్లెల నుండి పట్టణాల ఇరతరాష్ట్రాలలో పలుపేర్లతో పిలవబడే వ్యాపారులు ఉండేవారు. వారు తరతరాలుగా ఒకే కులం వారు వ్యాపారాలు చేసేవారు. కొద్దిపాటి లాభాలతో నాణ్యమైన సరుకును అమ్మేవారు. వ్యాపారికి, వినియోగదారునికి శాశ్వతమానవ సంబంధాల బంధం ఉండేది. ఈషాపింగ్ మాల్స్‌వల్ల ఆన్‌లైన్ కొనుగోళ్ల వల్ల మనదేశంలో సంప్రదాయబద్ధంగా తమ దుకాణాలకు కిరాయిలుచెల్లించి వ్యాపారంచేసుకొనే కోట్లాది మంది పేద, మధ్యతరగతి, చిన్న కిరాణం వ్యాపారులు నష్టపోతున్నారు. వారిపై ఆధారపడిన చిరుఉద్యోగులు ఎకౌంటెంట్లు గుమస్తాలు, ఇతర చిన్నపాటి ఉద్యోగులు ఇప్పుడు వ్యాపారాలు లేక వీధినపడ్డారు. ఈ జిఎస్టీ వంటి పన్నుల విధానంకూడా జిల్లా, మండల, గ్రామాలలో ఉండే చిరు వ్యాపారులను బాగా కృంగదీసింది. కొనుగోళ్లు బాగాదెబ్బతిన్నాయి. షాపులకిరాయి పెరిగింది. గుమస్తాల కనీస వేతనాలు కూడా వ్యాపారులకు భారమైంది. దానితో నలుగురు గుమస్తాలతో నడిచేషాపులు ఒకరితో సరిపెట్టుకునే స్థితివచ్చింది. ఇలా ఎన్నోకోట్ల మందిని, వారి కుటుంబాలను పోషించిన వ్యాపారసంస్థలు ఈ విదేశీ, స్వదేశీ షాపింగ్ మాల్స్‌ల విస్తరణ పెను తుఫాన్ హోరులో కొట్టుకుపోతున్నాయి. మనదేశ ఆర్థిక వ్యవస్థకు మూలమైన ఈ సంప్రదాయ వ్యాపారులను కాపాడే బాధ్యత కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. ●



# రైతుల జీవితాలతో ఆటలాడొద్దు!

డా.యం.సురేష్ బాబు

ఉమ్మడి అనంతపురం జిల్లాలో గత రెండు రోజుల్లో ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. గత జనవరి నెల నుండి సుమారు 76 మంది రైతులు అప్పుల ఊబిలో చిక్కి, బలవన్మరణాలకు పాల్పడ్డారు. లక్షలలో రైతులు అప్పుల ఊబిలో చిక్కుకొని సతమతమవుతున్నారు. వ్యవసాయం దండగ అని భావించి పొలాలను బీడుపెట్టి కూలీ పనులకు, బేల్దార్ పనులకు వెళ్తున్నారు. ఆలస్యమైన వర్షాలు, అలాగే తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా నిరాశకు గురయ్యారు. దీనివల్ల రైతు ఆత్మహత్యలు చోటు చేసుకుంటున్నాయి. రైతు ఆత్మహత్యలు పత్తి, వేరుశనగ, వరి వంటి కొన్ని నిర్దిష్ట పంటలకు లేదా కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితం కాదు. అన్ని జిల్లాల్లో వ్యాపించి, అన్ని రకాల పంటలు పండించే రైతులు ఏదో ఒక ఆర్థిక ఇబ్బంది కారణం చేత ఆత్మహత్య చేసుకుంటున్నారు. రైతులు, రైతుకూలీల ఆత్మహత్యలు ఎక్కువగా ఉన్న రాష్ట్రాల జాబితాలో మహారాష్ట్ర 4064 బలవన్మరణాలతో మొదటిస్థానంలో ఉంది. ఈ జాబితాలో 1065 ఆత్మహత్యలతో ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో, 889 ఆత్మహత్యలతో తెలంగాణ నాలుగోస్థానంలో ఉన్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో వందలాది మంది రైతుల ఆత్మహత్యలు నమోదయ్యాయి. రైతు చనిపోతే రూ.7 లక్షలు అన్న జగన్ సర్కారు బతికి ఉండగా ఎందుకు పట్టించుకోరు? గత కొన్నేళ్లుగా తెలుగు రాష్ట్రాల్లో రైతుల ఆత్మహత్యలు అధికంగా ఉంటున్నాయి. వాటిని నివారించేందుకే తెలంగాణలో 2018లో కెసిఆర్ ప్రభుత్వం రైతు బంధు పథకం ప్రవేశపెట్టింది. 2019లో ఆంధ్రప్రదేశ్ రైతు భరోసా పథకం ప్రవేశపెట్టింది. ప్రభుత్వ చర్యల కారణంగా గత యేడాది రైతుల ఆత్మహత్యలు తగ్గాయని తెలంగాణ మంత్రులు చెబుతున్నా వాస్తవ పరిస్థితి వేరుగా ఉంది. రైతుబంధు, బీమా పథకాలు, సాగునీటి ప్రాజెక్టులు సకాలంలో పూర్తి చేయడం, సకాలంలో విత్తనాల సరఫరా, మద్దతు ధరకే పంటలను కొనుగోలు చేయడం, వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించని కారణంగా రైతుల ఆత్మహత్యలు తగ్గాయి. ఆంధ్రప్రదేశ్‌లోరైతులకు ప్రతికూల పరిస్థితి కొనసాగుతోంది. గత నాలుగు సంవత్సరాలుగా సూక్ష్మ బిందు సేద్యానికి, డ్రిప్, స్ప్రింక్లర్, మల్చింగ్ షీట్ ఇతర ఉపకరణాలకు నయాపైసా కేటాయించలేదు. లక్ష లోపు రుణాలకు వడ్డీ మాఫీ చేశారు. దీనికితోడు కేంద్రం ప్రవేశపెట్టిన రైతు వ్యతిరేక పథకాలకు మద్దతు తెలుపుతున్నారు. వ్యవసాయ బోర్లకు మీటర్లు



బిగిస్తున్నారు. భూమి లేని కౌలు రైతులకు, ఆదివాసీ ప్రాంతాల రైతులకు రైతుబంధు, రైతుబీమా అమలు కావడం లేదు. మహిళా రైతులను రైతులుగా గుర్తించడం లేదు. కౌలురైతులు, పోడు రైతులను గుర్తించి వారికి రైతుబంధు, రైతుభరోసా ఇవ్వగలిగి, బీమా పథకం వర్తింపచేస్తే రైతు ఆత్మహత్యలు మరింత తగ్గుతాయని ప్రజాసంఘాలు అభిప్రాయపడుతున్నాయి. వ్యవసాయ కూలీలకు సమగ్ర సాంఘిక సంక్షేమ పథకం అమలు చేయాలి. ఈ కుటుంబాలకు కూడా బీమా పథకం అమలు చేయాలి. నూతన ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందాలంటే వ్యవసాయ రంగం మూలాధారం. వ్యవసాయరంగంలో పరిశోధనలు, అభివృద్ధిలో పెట్టుబడులు పెంచడం, వ్యవసాయవిస్తరణకు ఆ వ్యవస్థ బలోపేతం చేయడం, పండించిన పంటకు మద్దతు ధర కల్పించడం, నిల్వసామర్థ్యం పెంచడం వంటి చర్యలు తీసుకోవాలి. రైతుకు మెరుగైన జీవితం గడపడానికి అవసరమైన ద్రవ్యాన్ని ఇచ్చేది గిట్టుబాటు ధర కానీ మార్కెట్లో ధరలు పడిపోయి రైతుతీవ్రంగా నష్టపోయే పరిస్థితుల్లో ప్రభుత్వం రైతులకు కొంత సహాయం లేదా వెసులుబాటు కల్పించే నిమిత్తం మద్దతు ధరను ప్రకటిస్తుంది. ఇది గిట్టుబాటు ధరకాదు. ప్రజలకు ఆహారాన్ని అందించడానికి రైతులు శ్రమపడుతున్నారు. రైతు శ్రమను, కష్టాన్ని ప్రభుత్వం, సమాజం గుర్తించాలి. వ్యవసాయం రైతుకు గిట్టుబాటు కావాలి. అభివృద్ధి చెందిన దేశాలు వ్యవసాయరంగానికి పెద్దఎత్తున ప్రోత్సాహకాలు, సబ్సిడీలు ఇస్తున్నాయి. దేశంలో అన్ని రకాలుగా వనరులు పుష్కలంగా ఉన్నప్పటికీ రైతులు అష్టకష్టాలు పడుతున్న వారిని అన్ని రంగాల్లోనూ సంపూర్ణంగా ఆదుకోవడానికి ప్రభుత్వ విధానాలు, చట్టాలు సవరణలు చేయాల్సిన అవసరం ఉంది. సాగు వ్యయం భారీగా పెరిగింది. పోషకాహార ఆధారిత సబ్సిడీపథకం ప్రవేశపెట్టిన తర్వాత ఎరువుల ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. గత యేడాది కాలంలో డిఎపి ఎరువుల ధర రెండింతలు పెరిగింది. అంతేకాకుండా గత ఐదేళ్లలో విత్తనాల ధరలు వందశాతం పెరిగాయి. వర్షాధార ప్రాంతాల్లో రైతులు మునిగిపోతున్న బోర్‌వెల్‌ల కోసం పెద్దమొత్తంలో ఖర్చు చేశారు. అన్ని పంటల సాగు ఖర్చు పెరగడం, నాన్-రిమ్యునరేటివ్ ధరలు, నిలకడలేని పంట విధానాలు, ఉత్పత్తి పద్ధతులు, వర్షాధార ప్రాంతాల్లో పత్తి, ఇతర వాణిజ్య పంటల మోనో-క్రాపింగ్ ఆధారపడడం, సంస్థాగత రుణం వంటి రైతులకు మద్దతు వ్యవస్థలు లేకపోవడం, కౌలు రైతులకు గుర్తింపు లేకపోవడంతో రైతులు నానా కష్టాలు పడుతున్నారు. ప్రభుత్వం తక్షణ చర్యగా కనీసం గత మూడేళ్లలో పంటనష్టపోయిన రైతులందరినీ గుర్తించి, కౌలు రైతులను కలుపుకుని ఎకరాకు కనీసం రూ.15వేలు పరిహారం అందించాలి. ప్రభుత్వం వెంటనే పంటనష్టాన్ని అంచనా వేసి ఎలాంటి జాప్యం లేకుండా అందచేయాలి. ●

# తీవ్రవాదులకు స్వర్గధామంగా కెనడా



భారత విదేశాంగ శాఖ ధ్వజం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** ఖలిస్థానీ అంశంపై కెనడా వ్యవహరిస్తున్న తీరును భారత్ మరోసారి తీవ్రంగా తప్పుబట్టింది. ఆ దేశం తీవ్రవాదులు, అతి వాదు లకు స్వర్గధామంగా మారిందని ధ్వజ మెత్తింది. ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు నెలకొన్న వేళ కేంద్ర విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చి ఈ వ్యవహారంపై మీడియాతో మాట్లాడారు. ఖలిస్థానీ సానుభూతిపరుడు హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య వెనుక భారత్ హస్తం ఉందన్నట్లుగా కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన ఆరోపణలు, రాజకీయ ప్రేరేపితమేనని దుయ్య బట్టారు. ఇక భద్రతాపరమైన పరిస్థితుల కారణంగానే కెనడియన్లకు వీసా సర్వీసులను నిలిపివేసినట్లు ధ్రువీకరించారు. భారత్‌పై కెనడా చేసిన ఆరోపణలు రాజకీయ ప్రేరేపితమేనని అనిపిస్తోంది. హర్‌దీప్ సింగ్ నిజ్జర్ ఘటన గురించి ఆ దేశం ఎలాంటి అధికారిక సమాచారం ఇవ్వలేదు. కానీ కెనడా గడ్డపై జరుగుతున్న నేరపూరిత కార్యకలాపాలు, వ్యతిరేక శక్తులకు సంబంధించి అన్ని ఆధారాలను ఆ దేశానికి ఇచ్చాం. గత కొన్నేళ్లుగా దాదాపు 20,25 మంది వ్యక్తులను మనదేశానికి అప్పగించాలని కెనడాను కోరాం. అయితే అటువైపు నుంచి ఎలాంటి స్పందనా లేదు. మన డిమాండ్లపై కెనడా ఎలాంటి చర్యలు చేపట్ట లేదు. ఆ దేశం వ్యవస్థీకృత నేరాలకు అడ్డాగా మారుతోంది. తీవ్రవాదులు, అతివాదులకు స్వర్గధామంగా ఉంటోంది. అంతర్జాతీయంగా పోతున్న పరువు గురించి కెనడా ఆలోచించుకోవాలి అని బాగ్చి దుయ్యబట్టారు. ఆ దేశంలో మన హైకమిషన్లు, కాన్సులేట్లను లక్ష్యంగా చేసుకుని బెదిరింపులు పెరుగుతున్నాయి. ఈ పరిణామాలు సాధారణ కార్య కలాపాలకు ఆటంకం కలి గిస్తున్నాయి. భద్రతా పరమైన ఉద్రిక్తత కార ణంగానే కెనడియన్ల వీసా దరఖాస్తుల ప్రక్రియలను హైకమిషన్లు, కాన్సులేట్లు పూర్తిచేసే లేకపోతున్నాయి. అందుకే అన్ని రకాల వీసా జారీలను నిలిపివేశాం. ఇతర దేశాల నుంచి దరఖాస్తులు చేసుకునే కెనడియన్లకు కూడా వీసాలు ఇవ్వలేం. కెనడియన్ల భారత్‌కు రాకుండా అడ్డుకోవాలనేది మా విధానం కాదు. సరైన వీసాతో వారు ఎప్పుడైనా ఇండియాకు రావచ్చు. కానీ ఆ దేశంలోని పరిస్థితులు మన హైకమిషన్ కార్యకలాపాలకు ఆటంకం కలిగిస్తున్నాయి అని బాగ్చి వివరించారు. కెనడాలో ఉన్న మన దౌత్యవేత్తల కంటే భారత్‌లో ఆ దేశ దౌత్యవేత్తల సంఖ్య చాలా ఎక్కువ. ఈ విషయంలో ఇరు దేశాల మధ్య సమానత్వం ఉండాలి. అంతేగాక కెనడా అంతర్గత వ్యవహారాల్లో కెనడా దౌత్య వేత్తలు జోక్యం చేసుకుంటున్నారు. కెనడా తమ దౌత్య సిబ్బందిని తగ్గించు కోవాల్సిన అవసరం ఉం ది. ఇక మనదేశంలో ఉన్న విదేశీ దౌత్యవేత్తలకు పూర్తి భద్రత కల్పి స్తున్నాం. కెనడా కూడా మన దౌత్య వేత్తల భద్రత పట్ల అంతే నిబద్ధతతో ఉండాలని మేం కోరు తున్నాం అని బాగ్చి వెల్లడించారు. ఇక ట్రూడో ఆరోపణ లను ప్రధాని దృష్టికి తీసుకెళ్లా మని, ఆయన తోసి పుచ్చారన్నా రు. కెనడాలోని భారత పౌరు లకు అడ్వైజరీ జారీ చేశామన్నారు.

# చర్చించే ధైర్యం మాకుంది! చైనా సరిహద్దు వివాదంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** చైనా నుంచి ఎదురవుతున్న సరిహద్దు సవాళ్లపై పార్లమెంటులో చర్చకు నరేంద్ర మోదీ ప్రభుత్వం నిరాకరిస్తోందంటూ ప్రతిపక్షాలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం కొనసాగుతున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఈ అంశం మరోసారి తెరపైకి వచ్చింది. అంతరిక్ష రంగంలో భారత విజయాలపై రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ లోక్‌సభలో చర్చను ప్రారంభించగా ఈ క్రమంలోనే కాంగ్రెస్ ఎంపీ అధిర్ రంజన్ చౌదరి కల్పించుకుని చైనాతో సరిహద్దు ప్రతిష్టంభనను ప్రస్తావించారు. దీనిపై కేంద్రమంత్రి స్పందిస్తూ చైనాతో సరిహద్దు వివాదంపై చర్చించే ధైర్యం తమకు ఉందని వ్యాఖ్యానించారు. చంద్రయాన్ 3 సహా భారత్ సాధించిన ఆయా అంతరిక్ష విజ యాలపై కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ లోక్‌సభలో చర్చను ప్రారంభించారు. దేశ సరిహద్దు భద్రత, దేశ సరిహద్దును రక్షించడంలో సైన్స్ పాత్రను ప్రస్తావించారు. ఈ సందర్భంలో లోక్‌సభలో విపక్ష నేత అధిర్ రంజన్ చౌదరి జోక్యం చేసుకుంటూ చైనాతో సరిహద్దు వివాదాన్ని లేవ నెత్తారు. ఈ అంశంపై పార్లమెంటులో చర్చించాలని డిమాండ్ చేశారు. దీనికి రాజ్‌నాథ్ సింగ్ స్పందిస్తూ నాకు ధైర్యం ఉంది. చర్చించేందుకు నేను సిద్ధంగా ఉన్నాను అని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా 2020లో గల్వాన్ ఘర్షణ అనంతరం భారత్, చైనాల ఉద్రిక్త పరిస్థితులు తలెత్తిన విషయం తెలిసిందే. ఇరుదేశాల సైనిక అధికారుల మధ్య విడ తలవారీ చర్చలతో సరిహద్దులోని కొన్నిచోట్ల వివాద పరిష్కారాలు జరిగాయి. అయితే ఇప్పటికీ అయి దారు ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నట్లు ఇటీవల విదేశీ వ్యవహారాలమంత్రి జైశంకర్ వెల్లడించారు.

# కొత్త పార్లమెంట్ భవనం వద్ద మెరిసిన తమన్నా

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** సినీనటి తమన్నా నూతన పార్లమెంట్ భవనాన్ని సందర్శించారు. తనకు అందిన ఆహ్వానం మేరకు పార్లమెంట్ కొత్త భవనానికి విచ్చేసిన ఈ జైలర్ నటి ఎర్రరంగు చీరలో మెరిశారు. ఆమె పార్లమెంట్ భవనం వద్దకు రాగానే అక్కడ ఉన్న మీడియా ప్రతినిధులు ఆమెను పలకరించారు. ఈ సందర్భంగా తమన్నా మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందడం శుభపరిణామమన్నారు. ఈ చారిత్రక బిల్లును తీసుకొచ్చిన మోడీ సర్కార్‌పై ప్రశంసలు కురిపించారు. తాజా రిజర్వేషన్ల బిల్లుతో మహిళలకు మరింత సాధికారత లభిస్తుందని ఈ బిల్లు సామాన్యులు సైతం రాజకీయాల్లో చేరేలా స్ఫూర్తి నిస్తుందని వ్యాఖ్యానించారు. తమన్నాతో పాటు మరో నటి దివ్యాదత్తా కూడా ఉన్నారు. మరోవైపు నూతన పార్లమెంట్ భవనంలో సభా కార్యకలాపాలు మొదలైన తర్వాత బాలీవుడ్ నటి కంగనా రనౌత్ ప్రత్యేక సెషన్‌కు హాజరైన విషయం తెలిసిందే. అలాగే సినీతారలు షెహనాజ్ గిల్, భూమి పెడ్నేకర్ నిన్న పార్లమెంట్ భవనం వదనదకు విచ్చేసి కేంద్రం తీసుకొచ్చిన మహిళా రిజర్వేషన్ బిల్లుపై ప్రశంసలు కురిపించారు. ఈ బిల్లు ఓ కీలక ముందడుగు అని మహిళలకు హక్కులు, సమానత్వం కల్పిస్తే తల్లిదండ్రులు కూడా ఆడపిల్లలకు అండగా ఉంటారన్నారు. తద్వారా దేశంలో చాలా మార్పులు వస్తాయని షెహనాజ్ గిల్ అన్నారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన మహిళా రిజర్వేషన్ల బిల్లు గురువారం రాజ్యసభ ముందుకొచ్చింది. కేంద్ర



## మహిళా బిల్లుపై హర్షం

న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ఈ బిల్లు ఎగువ సభలో ప్రవేశపెట్టారు. అనంతరం సభ్యులు దీనిపై చర్చ చేపట్టారు. ఇప్పటికే ఈ బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందిన విషయం తెలిసిందే. రాజ్యసభలోనూ చర్చ పూర్తయిన అనంతరం ఓటింగ్‌ప్రక్రియ చేపట్టి బిల్లులను ఆమోదించనున్నాయి. అయితే ఉభయ సభల్లో ఈ బిల్లు ఆమోదం పొందినపనపటికీ దీని అమలు మాత్రం 2029 తర్వాతేనని ఇప్పటికే కేంద్రం స్పష్టం చేసింది. 2024 ఎన్నికలు కాగానే జనగణన, డీలిమిటేషన్ ప్రక్రియలు చేపట్టి సాధ్యమైనంత త్వరగా చేపడతామని కేంద్రం చెబుతోంది. అయితే ఈ బిల్లును అమలులో ఆలస్యం చేయడం ద్వారా మహిళల్ని మోడీ సర్కార్ తప్పుదోవ పట్టిస్తోందంటూ పలు విపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి.

# జనవరిలో పాకిస్థాన్ ఎన్నికలు:వెల్లడించిన ఆ దేశం ఎన్నికల సంఘం



**ఇస్లామాబాద్, సెప్టెంబరు 21:** పాకిస్థాన్‌లో సాధారణ ఎన్నికల నిర్వహణపై ఆ దేశ ఎన్నికల సంఘం క్లారిటీ ఇచ్చింది. వచ్చే యేడాది చివరి వారంలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ప్రకటించింది. తమ దేశంలో నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన పనులను సమీక్షించామని, డీలిమిటేషన్ చేసిన నియోజకవర్గాల తొలి జాబితాను సెప్టెంబర్ 27న ప్రచురించనున్నట్లు పిఇసి తెలిపింది. అభ్యంతరాలు, సలహాను స్వీకరించిన అనంతరం నవంబర్ 30న తుది జాబితాను జారీ చేయనున్నట్లు వెల్లడించింది. పాకిస్థాన్‌లో ప్రస్తుతం ఆపద్ధర్మ ప్రభుత్వం కొనసాగుతున్న విషయం తెలిసిందే. పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీ ఆగస్టు 9న ముందస్తుగా రద్దు కావడంతో 90 రోజుల్లోగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. అయితే గత ప్రభుత్వ పదవీకాలం పూర్తవడానికి కొద్దిరోజులముందే జనాభా లెక్కలు పూర్తి చేసి కొత్త నియోజకవర్గాలను ఏర్పాటు చేశాకే ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు.

నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ పూర్తి కావడానికి దాదాపు నాలుగు నెలల సమయం పట్టే అవకాశం ఉన్నందున 90 రోజుల్లోగా జరగాల్సిన ఈ ఎన్నికలు నిర్ణీత గడువు కన్నా మరింత ఆలస్యం కావచ్చునే చర్చ జరిగింది. మార్చి, ఏప్రిల్‌లలో ఇంటింటికి తిరిగి సేకరించిన జనాభా లెక్కలకు ఇప్పటికే ఆమోదం లభించింది.

# కేంద్ర ప్రభుత్వం నుంచి స్మార్ట్‌ఫోన్లకు 'అలర్ట్ మెసేజ్'

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** చాలా మంది స్మార్ట్‌ఫోన్ యూజర్లకు ఎమర్జెన్సీ అలర్ట్ పేరుతో ఒక మెసేజ్ వస్తుంది. పెద్ద సౌండ్‌తో ఒక ఫ్లాష్ మెసేజ్ వస్తోంది. ఎమర్జెన్సీ అలర్ట్ సర్వ్ పేరుతో వస్తున్న ఈ మెసేజ్ చూసి చాలా మంది స్మార్ట్‌ఫోన్ యూజర్లు ఆందోళన పడుతున్నారు. జులై 20, ఆగస్టు 17వ తేదీల్లో కొంతమంది స్మార్ట్‌ఫోన్ యూజర్లకు ఈ మెసేజ్ రాగా, ఇప్పుడు మళ్లీ వస్తోంది. ఈ మెసేజ్ ఎవరు పంపారనేది తెలియక స్మార్ట్‌ఫోన్ యూజర్లు గందరగోళానికి గురవుతున్నారు. కానీ ఈ మెసేజ్ గురించి తాజాగా అసలు విషయం బయటపడింది. కేంద్ర ప్రభుత్వమే ఈ మెసేజ్ పంపిస్తుంది. భూకంపాలు, వరదల సమయంలో ప్రజలను అప్రమత్తం చేసేందుకుగాను టెస్టింగ్‌లో భాగంగా ఇలా మెసేజ్‌లు పంపుతున్నారు. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలో ఎమర్జెన్సీ అలర్ట్‌ను కేంద్ర ప్రభుత్వం ఇటీవల రూపొందించింది. ఇది పనిచేస్తుందా? లేదా అనేది తెలుసుకునేందుకు పరీక్షించేందుకు ఇలా మెసేజ్‌లు పంపిస్తున్నారు. ఎమర్జెన్సీ అలర్ట్ సిస్టమ్‌ను టెస్టింగ్ చేసేందుకు ఈ మెసేజ్ పంపుతున్నామని, దీనిని పట్టించరుకోవద్దని మెసేజ్‌లో ఉంది. వరదలు, భూకంపాల సమయంలో అలర్ట్ చేసేందుకు ఈ వ్యవస్థ ఉపయోగపడుతుందని రాసి ఉంది. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ దీనిని రూపొందించిందని ఆ మెసేజ్‌లో ఉంది. కొంతమందికి దీని గురించి తెలియక ఎమర్జెన్సీ అలర్ట్ అని రాగానే భయపడుతున్నారు. తమ ఫోన్‌కు ఏదో అయిందని ఆందోళనకు గురవుతున్నారు. కానీ ఆ తర్వాత అసలు విషయం తెలయడంతో ఊపిరిపీల్చుకుంటున్నారు. దేశవ్యాప్తంగా దశలవారీగా కేంద్ర ప్రభుత్వం ఎమర్జెన్సీ అలర్ట్ వ్యవస్థను టెస్టింగ్ చేస్తోంది. అందులో భాగంగా గురువారం ఉదయం కొంతమందికి మెసేజ్‌లు వచ్చాయి.

# ఇక మేము ఆయుధాలివ్వం.. ఉక్రెయిన్‌కు షాకిచ్చిన పోలండ్!

**కీవ్, సెప్టెంబరు 21:** ఉక్రెయిన్‌కు పొరుగు దేశం పోలాండ్ దిమ్మతిరిగే షాకిచ్చింది. ధాన్యం వివాదం ముదిరితే, తాము భవిష్యత్తులో ఉక్రెయిన్‌కు ఎటువంటి ఆయుధాలను సరఫరా చేయలేమని తేల్చి చెప్పింది. ఈ విషయాన్ని పోలాండ్ ప్రధాని మతౌజ్ మోరవియోకి సోషల్ మీడియాలో ప్రకటించారు. ఉక్రెయిన్ ఓ పక్క రష్యాపై ఎదురుదాడులను మెల్లగా పెంచుతున్న సమయంలో పోలాండ్ ప్రకటన దానికి భారీ షాక్‌గా మారింది. రష్యా యుద్ధం ప్రకటించిన నాటి నుంచి చాలా దేశాలు భయపడుతున్న సమయంలో కూడా ఉక్రెయిన్‌కు బలమైన మద్దతుదారుగా పోలాండ్ నిలిచింది. ఉక్రెయిన్‌కు ఆయుధాలు సరఫరా చేయడానికి మిగిలున్న అతి తక్కువ మార్గాల్లో పోలాండ్ ఒకటి. నాటో నుంచి ఇక్కడికి తరలించిన ఆయుధాలను రైలు, రోడ్డు మార్గాల్లో ఉక్రెయిన్‌కు చేరుస్తున్నారు. దీంతో పాటు పోలాండ్ కూడా సొంతంగా కొన్ని ఆయుధాలను ఉక్రెయిన్‌కు అందిస్తోంది. ఈ యేడాది ప్రారంభంలో ఉక్రెయిన్ నుంచి ధాన్యం దిగుమతులపై ఐరోపా సమాఖ్య నిషేధాన్ని విధించింది. ఎందుకంటే చౌకగా లభించే ఉక్రెయిన్ ధాన్యం స్థానిక మార్కెట్లలోకి వస్తే స్థానిక రైతుల ఉపాధి దెబ్బతింటుందనే భయాలు ఈయూ దేశాల్లో ఉన్నాయి. కానీ గత వారం ఐరోపా సమాఖ్య ఈ నిషేధాన్ని ఎత్తివేయాలని నిర్ణయించింది. దీనిని పోలాండ్, హంగేరీ, స్లోవేకియా దేశాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. తాము ఎట్టి పరిస్థితుల్లో ఉక్రెయిన్ ధాన్యాన్ని తమ దేశంలోకి రానీయబోమని చెప్పారు. మరోవైపు ఈ మూడు దేశాలపై ఉక్రెయిన్ నుంచి తీవ్ర నిరసన ఎదురైంది. అంతేకాకుండా, ఈ మూడు దేశాలపై దావాలు కూడా దాఖలయ్యాయి. ధాన్యం వివాదంపై ఐక్యరాజ్యసమితిలో జెలెన్‌స్కీ మాట్లాడుతూ ఈ దేశాలను పరుషపదాలతో విమర్శించారు. ఓ దశలో రష్యాకు సాయం చేస్తున్నాయని ఆరోపించారు.' రాజకీయంగా సాయం చేస్తున్నట్లు కనిపించినా, ధాన్యం నుంచి లబ్ధి పొందాలని చూస్తున్నారు. వారు సొంతంగానే తమ పాత్ర పోషిస్తున్నట్లు కనిపిస్తున్నా, మాస్కోలోని వారి కోసం అసలు వేదికను సిద్ధం చేస్తున్నారు' అని ఎద్దేవా చేశారు. జెలెన్‌స్కీ పరుషంగా మాట్లాడడంపై పోలాండ్ తక్షణమే స్పందించింది. ఆయన వ్యాఖ్యలను ఖండించింది. అంతేకాకుండా ఉక్రెయిన్ దౌత్యవేత్తకు సమన్లు జారీచేసి నిరసన తెలిపింది. మరోవైపు పోలాండ్ ప్రధాని మతౌజ్ మోరవియోకి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ,' ఉక్రెయిన్ ధాన్యం దిగుమతుల కోసం స్థానిక మార్కెట్‌ను అస్థిర పర్చలేను. కానీ మా రవాణా మార్గాలను ఉపయోగించుకొని ఆ దేశం ఎగుమతులు చేసుకోవడానికి అడ్డం చెప్పం. అలాగని ఆ ఖర్చును మేము భరించబోం. అవసరమైతే వాటి ద్వారా ఆదాయం సంపాదిస్తాం. అంతేకాదు మేము ఉక్రెయిన్‌కు ఇక ఆయుధాలు ఇవ్వబోం. మమ్మల్ని మేము అత్యాధునిక ఆయుధాలతో బలోపేతం చేసుకోవడంపై దృష్టిపెడతాము' అని వివరించారు. దీంతో పాటు ఉక్రెయిన్ ఒలిగార్క్‌లు అక్కడి ధాన్యాన్ని పోలిష్ మార్కెట్, స్థానిక రైతుల పరిస్థితులను పట్టించుకోకుండా తమ దేశంలోకి డంప్ చేస్తున్నారని ఆరోపించారు. నల్ల సముద్రం ధాన్యం డీల్‌ను రద్దు చేసుకొని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ విసిరిన



పాచిక పారింది. ఇది ఉక్రెయిన్ మిత్రపక్షాల మధ్య బంధం బీటలు వారేట్లు చేసింది. వాస్తవానికి పుతిన్‌కు ఒకప్పటి సోవియట్‌లోని భాగమైన తూర్పు ఐరోపాప దేశాల మార్కెట్లపై మంచి అవగాహన ఉంది. దీంతో ఉక్రెయిన్ ధాన్యాన్ని నల్లసముద్రం వైపు ఎక్కువగా రానీయకపోతే, అది భూమార్గంలో పోలాండ్ సహా ఇతర దేశాలవైపు వెళ్లాల్సి ఉంటుంది. అప్పుడు ఆయా దేశాల స్థానిక రైతులు గగ్గోలు పెట్టడం మొదలైతే, అక్కడి ప్రభుత్వాలపై ఒత్తిడి పెరుగుతుందన్నది పుతిన్ వ్యూహం. తాజా పరిణామాలు మాస్కోకు కలిసొచ్చే అవకాశం ఉంది.

# కెనడాలో మరో ఖలిస్థానీ సానుభూతిపరుడి హత్య



**టొరంటో, సెప్టెంబరు 21:** ఖలిస్థానీ అంశంలో భారత్, కెనడా మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ మరో ఘటన చోటుచేసుకుంది. కెనడాలో మరో ఖలిస్థానీ సానుభూతిపరుడు హత్యకు గురైనట్లు తెలుస్తోంది. విన్నిపెగ్‌లో బుధవారం ప్రత్యర్థి గ్యాంగ్ జరిపిన దాడిలో గ్యాంగ్‌స్టర్ సుఖ్‌దోల్ సింగ్ అలియాస్ సుఖా దునెకే మరణించినట్లు నిఘా వర్గాల నుంచి సమాచారం. అయితే దీనిపై అధికారిక ప్రకటనేదీ వెలువడలేదు. కాగా ఈ హత్య తమ పనేనని లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ సామాజిక మాధ్యమాల్లో ప్రకటించుకుంది. పంజాబ్‌లోని మోఘా జిల్లాలో దేవిందర్ బంబిహా గ్యాంగ్‌కు చెందిన సుఖా దునెకేపై భారత్‌లో పలు క్రిమినల్ కేసులున్నాయి. 2017లో అతడు నకిలీ ధ్రువ పత్రాలతో కెనడాకు పారిపోయినట్లు సమాచారం. అక్కడకు వెళ్లిన తర్వాత కెనడా కేంద్రంగా పనిచేస్తున్న గ్యాంగ్‌స్టర్ అర్షదీప్ సింగ్ ముఠాలో చేరినట్లు నిఘా వర్గాల సమాచారం. ఖలిస్థానీ ఉద్యమంలో సుఖా కీలకంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. పంజాబ్‌కు చెందిన దాదాపు 30 గ్యాంగ్‌స్టర్లు ప్రస్తుతం భారత్‌లో కేసుల నుంచి తప్పించుకునేందుకు వివిధ దేశాలకు పారిపోయినట్లు నిఘా వర్గాల సమాచారం. వీరు తప్పుడు ప్రయాణ పత్రాలతో లేదా దేశ సరిహద్దులు దాటి నేపాల్ మీదుగా ఇతర దేశాలకు వెళ్లి అక్కడ అక్రమంగా ఆశ్రయం పొందుతున్నట్లు తెలుస్తోంది. వీరిలో 8 మంది కెనడాలో ఉన్నట్లు తెలిసింది. అందులో ఒకడైన సుఖా తాజాగా కాల్పుల్లో మరణించినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య కేసులో భారత్, కెనడా మధ్య వివాదం రాజుకున్న వేళ ఈ ఘటన చోటు చేసుకోవడం విశేషం. ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్ అధినేత అయిన నిజ్జర్ ఈ యేడాది జూన్‌లో కెనడాలో హత్యకు గురయ్యాడు. బ్రిటిష్ కొలంబియాలోని సర్రే ప్రాంతంలో ఓ గురుద్వారా వెలుపల దుండగులు అతడిని కాల్చి చంపారు.

# హిందువులు కెనడాను వీడండి వేర్పాటువాది బెదరింపు



**ఒట్టావా,సెప్టెంబరు 21:** కెనడా- భారత్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేల నిషేధిత సంస్థలకు చెందిన నేతల బెదిరింపు ప్రకటనలు ఆందోళనకు గురి చేస్తున్నాయి. తాజాగా న్యూయార్క్ కేంద్రంగా పనిచేస్తున్న సిక్కు వేర్పాటువాది గుర్‌పత్వంత్ సింగ్ పన్నూ సంచలన వ్యాఖ్యలు చేశాడు. కెనడాలో నివసిస్తున్న హిందువులు దేశం విడిచి వెళ్లిపోవాలని వార్నింగ్ ఇవ్వడం కలకలం రేపుతోంది. ' కెనడా వ్యతిరేక చర్యలకు పాల్పడుతోన్న కొంతమంది ఇండో-హిందువులు కెనడా పట్ల నిబద్ధతను చాటడం లేదు. కెనడా నుంచి ఆర్థిక ప్రయోజనాలు పొందుతున్నప్పటికీ, భారత్‌కు మద్దతు పలుకుతున్నారు. ఏ దేశ ప్రయోజనాలు, రక్షణ కోసం ఆసక్తి చూపుతున్నారో అటువంటి వారు తిరిగి భాతర్‌కు వెళ్లాలి' అని గురుపత్వంతన పన్నూ చెబుతున్నట్లు ఓ విడియో వైరల్‌గా మారింది. హార్‌దీప్‌సింగ్ నిజ్జర్ మృతిని కొందరు వేడుక చేసుకున్నారని ఆరోపించిన అతడు, ఖలిస్థానీ వ్యతిరేక శక్తులకు కెనడాలో చోటు లేదన్నాడు. ఇలా పన్నూ బెదిరింపులపై కెనడాలో హిందూ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. సిఖ్ ఫర్ జస్టిస్ అనే వేర్పాటువాద సంస్థను భారత్ 2019లోనే నిషేధించింది. 2007లో ఈ సంస్థను స్థాపించగా, వ్యవస్థాపకుల్లో గురుపత్వంతన సింగ్ పన్నూ కూడా ఒకడు. చట్టవ్యతిరేక కార్యకలాపాల చట్టం కింద భారత్ ప్రభుత్వం అతడిని 2020లో ఉగ్రవాదిగా ప్రకటించింది. తాజాగా కెనడాలో జరుగుతోన్న పరిణామాలపై పన్నూ సందించాడు., కెనడా ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఇండో-కెనడియన్ హిందువులు వ్యవహరిస్తున్నారని ఆరోపించిన అతడు, అటువంటి వారు తిరిగి భారత్ వెళ్లిపోవాలని బెదిరించాడు. కెనడా ప్రధాని జస్టిన్ ట్రుడో వ్యాఖ్యలతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొన్న వేళ, హిందువులపై బెదిరింపులకు పాల్పడడంపై అధికార పార్టీ సభ్యులే తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భావప్రకటనా స్వేచ్ఛ పేరుతో దేశంలోని హిందువులను లక్ష్యంగా చేసుకోవడంపై అధికారపార్టీ చట్టసభ సభ్యుడు చంద్రఆర్య విస్మయం వ్యక్తంచేశారు.

# జి20కోసం వచ్చి ప్రెసిడెన్షియల్ సూట్‌ను తిరస్కరించిన ట్రూడో!

**టొరంటో, సెప్టెంబరు 21:** జి20 సదస్సులో భాగంగా భారత్‌కు వచ్చిన కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రెసిడెన్షియల్ సూట్‌లో ఉండేందుకు నిరాకరించినట్లు తెలుస్తోంది. దీనిపై అప్పట్లో భారత నిఘా వర్గాలు ఆందోళన వ్యక్తం చేసినట్లు సమాచారం. జి20 సదస్సులో పాల్గొనేందుకు ప్రపంచ దేశాలకు చెందిన అధినేతలు భారత్‌కు వచ్చిన విషయం విదితమే. ఈ సందర్భంగా కెనడా ప్రధాని కోసం భారత ప్రభుత్వం ఢిల్లీలోని ' ది లలిత్' హోటల్‌లో ప్రెసిడెన్షియల్ సూట్‌ను బుక్ చేసింది. కానీ ఆయన అందులో ఉండేందుకు నిరాకరించారు. దానికి బదులుగా సాధారణ గదిలో బస చేశారని ప్రెసిడెన్షియల్ సూట్ భద్రతను పర్యవేక్షించిన ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. జి20 సదస్సు అతిథుల కోసం ఢిల్లీలోని 30 ప్రముఖ హోటళ్లలో గదులను ఏర్పాటు చేసిన విషయం విదితమే. ముఖ్యంగా దేశాధ్యక్షులు, ప్రధానుల కోసం భద్రతా వర్గాల సూచనల మేరకు ప్రెసిడెన్షియల్ సూట్‌లను సిద్ధం చేశారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఐటిసి మౌర్య షెరటాన్‌లో, చైనా ప్రధాని లీ చియాంగ్ తాజ్ ప్యాలెస్‌లో బస చేశారు. సదస్సు ముగిని తర్వాత కూడా కెనడా ప్రధాని ఆలస్యంగా స్వదేశానికి బయల్దేరిన విషయం విదితమే. సెప్టెంబరు 10న భారత్ నుంచి బయల్దేరాల్సి ఉండగా, విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో భారత ప్రభుత్వం కెనడా ప్రధాని కోసం ఎయిరిండియా వన్‌ను ఆఫర్ చేసింది. అయితే కెనడా బృందం మాత్రం దీనిని తిరస్కరించి, తమ విమానంలో తిరిగి వెళ్లేందుకు మొగ్గు చూపింది. భారత్-కెనడా మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతల నేపథ్యంలో భారత పౌరులకు కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన హెచ్చరికలను కెనడా తోసిపుచ్చింది. అన్ని దేశాల ప్రజలకు కెనడా సురక్షితమైందని ఆ దేశ ప్రజా భద్రతా వ్యవహారాల మంత్రి డిమినిక్ లెబ్లాంక్ అన్నారు. కెనడాలో పర్యటించే, నివసించే భారతీయులకు కేంద్ర ప్రభుత్వం హెచ్చరికలు జారీచేసింది. కెనడాలో కొన్ని చోట్ల భారత వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్న దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సూచించింది. అంతకుముందు కెనడా ప్రభుత్వం కూడా భారత్‌లో పర్యటిస్తున్న తమ దేశ పౌరులు జాగ్రత్తగా ఉండాలని సూచించింది.



# రాజ్యసభ, కౌన్సిళ్లలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలి

## మహిళా రిజర్వేషన్ బిల్లుపై చర్చలో విజయసాయి రెడ్డి విజ్ఞప్తి

**విశాఖపట్నం, సెప్టెంబర్ 21 , ప్రభాతవార్త ప్రతినిధి** రాజ్యసభ, రాష్ట్రాల శాసన మండళ్లలో కూడా మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించాలని వైఎస్సార్సీపి సభ్యులు వి.విజయసాయి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాజ్యసభలో గురువారం మహిళా రిజర్వేషన్ బిల్లుపై జరిగిన చర్చలో పాల్గొంటూ సీఎం జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలోని ఈ బిల్లుకు విస్పష్టంగా మద్దతు తెలుపుతోందన్నారు. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ఉద్దేశించిన ఈ బిల్లు రాజ్యసభ, రాష్ట్రాల శాసన మండల్లలో మహిళల రిజర్వేషన్ ను విస్మరించడం తగదని అన్నారు. రాజ్యసభ, శాసన మండలిల్లో సభ్యులు తమ టర్మ్ పూర్తికాగానే రిటైర్‌అవుతుంటారని, అందువల్ల రెండేళ్లకు ఒకసారి ఖాళీలు ఏర్పడుతుంటాయన్నారు.



కాబట్టి రాజ్యసభ, శాసన మండలిల్లో కూడా మహిళలకు రిజర్వేషన్లు కల్పించేందుకు రాజ్యాంగంలో ఆర్టికల్ 80,171 లను సవరించాలని నాయ్యశాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మాదిరిగానే చరిత్రలో మహిళాల ఔనత్యాన్ని చాటి చెప్పేలా సెప్టెంబర్ మాసాన్ని చారిత్రక మహిళా మాసంగా జరుపుకునేలా ప్రకటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఏపీలో మహిళలకు 50శాతానికి మించే రిజర్వేషన్స్ ఉన్నాయనాన న్నరు. రాష్ట్రంలో 13 జిల్లాపరిషత్ చైర్మన్ పదవుల్లో ఏడుంటిని మహిళలకు, 26 వైస్‌చైర్మన్‌పోస్టులకు 15 పోస్టులను మహిళలకు, మున్సిఫల్ కార్పొరేషన్స్‌లో 36మేయర్ , డిప్యూటీ మేయర్ పోస్టులలో 50 శాతం అంటే 18 పోస్టుల్లో మహిళల నియామకం జరిగిందన్నారు. 671 మున్సిపల్ కార్పొరేషన్ , వార్డు సభ్యుల పదవుల్లో 53.8శాతం మహిళలకే చైర్‌పర్సన్‌లుగా ఎన్నికయ్యారన్నారు. గ్రామ సర్పంచుల్లో 57శాతం, ఎపీటీసీలలో 54శాతం,మండల అధ్యక్షుల్లో 53శాతం , జెడ్‌పీటీసీలలో 53శాత ం మహిళ సభ్యులే ఉన్నారని ఆయన వివరించారు. అలాగే, వార్డు, గ్రామ వాలంటీర్లు లలో 53 శాతం, వార్డు, గ్రామ సచివాలయ అధికార్లులో 51శాతం మంది మహిళలే ఉన్నారని ఆయన తెలిపారు.

# రూ.10వేలు లంచంతో పట్టుబడిన టాంగెడ్కో ఇంజనీరు

**కోయంబత్తూరు, సెప్టెంబరు 21:** విజిలెన్స్, అవినీతినిరోధక డైరెక్టరేట్ అధికారులు గురువారం 10వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా టాంగెడ్కో ఇంజనీరును వలపన్ని పట్టుకున్నారు. తన ఇంటికి త్రీఫేస్ కనెక్షన్ ఇచ్చేందుకుగాను జూనియర్ ఇంజనీరు బాలకృష్ణన్ 40 వేల రూపాయలు లంచం డిమాండ్‌చేసారని, అడ్వాన్సుగా పదివేల రూపాయలు ఇవ్వాలని పట్టుబట్టినట్లు ఫిర్యాది ఆర్ కృష్ణకుమార్ తెలిపాడు. భారీ ఎత్తున లంచం సొమ్ము చెల్లించుకునే స్తోమతలేక అవినీతి నిరోధక శాఖను ఆశ్రయించాడు. దీనితో విజిలెన్స్ ఎసిబి అధికారులు చాకచక్యంగా వలపన్ని ఇంజనీరును పట్టుకున్నారు. చెన్నైలోని బీసెంట్‌నగర్ కార్యాలయంలోనే పదివేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నట్లు ఎసిబి అధికారులు వెల్లడించారు. అడయార్‌లో కొత్తగా నిర్మించుకున్న ఇంటికి కనెక్షన్‌కోసం వెళితే 40వేల డిమాండ్‌చేసారని, ముందు పదివేల అడ్వాన్సును బలవంతంచేయడంతో విధిలేక ఎసిబి అధికారులను ఆశ్రయించాడు.

# సొమ్ముల ప్రలోభాలతోనే చట్టసభల్లోకి కోటీశ్వరులు

## అవినీతి వ్యతిరేక ప్రచారంలో అరుణాచల్ సిఎం పెమా ఖండూ

**ఇటానగర్, సెప్టెంబరు 21:** ఎన్నికల్లో సొమ్ముల సంస్కృతిని వీడాలని అరుణాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమాఖండూ ప్రజలకు విజ్ఞప్తిచేసారు. ఎన్నికల్లో సొమ్ములు ఎరవేసే ఓటుబ్యాంకు రాజకీయాలపై తాను రాష్ట్రంలో విస్తృతప్రచారం నిర్వహిస్తున్నట్లు పెమా ఖండు చెపుతూ ప్రజలు తన ప్రజారంలో కలిసిరావాలని ఆయన కోరారు. రాష్ట్రంలోని దిగువ శుభాన్‌శ్రీ జిల్లాలోని యాచులిలో జరిగిన బహిరంగసభలో ఆయన మాట్లాడుతూ పనితీరు ఆధారంగానే నాయకులను ఎన్నుకోవాలని, డబ్బులతో కాదని, సొమ్ము సంస్కృతిని వీడాలని అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిభకలిగిన పనితీరు మెండుగా ఉన్నవారికే పట్టం కట్టాలని కోరారు. అరుణాచల్‌ప్రదేశ్ ఎన్నికలు వచ్చే ఏడాదిజరగనున్నాయి. అవినీతిపై మనం తరచూ ఫిర్యాదులుచేస్తుంటామని,అ యితే అవినీతి ఎక్కడప్రారంభం అవుతున్నదనేది మాత్రం ఆలోచించడంలేదని, ఓటరు తన ఓటుహక్కును డబ్బుకు అమ్ముడుపోయిన చోటనే అవినీతి ప్రారంభం అవుతున్నదని ఆయన గుర్తుచేసారు. దురదృష్టం కొద్దీ మన రాష్ట్రంలో సొమ్ములు విరజిమ్మినవారే ఎన్నికవుతూ వస్తున్నారని అన్నారు. ఈ వ్యవస్థను ఇకపై నిలిపివేయాలని ఆయన కోరారు.

# భారతీయ వైద్య విద్యార్థులు ఇకపై విదేశాల్లోనూ ప్రాక్టీస్!



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** భారతీయ వైద్య విద్యార్థులు ఇకపై విదేశాల్లో కూడా ప్రాక్టీసప్ చేయొచ్చని కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఈ మేరకు వరల్డ్ ఫెడరేషన్ ఫర్ మెడిల్ ఎడ్యుకేషన్ (డబ్ల్యూఎఫ్ఎంఇ) నుంచి జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసి) వచ్చే 10 యేళ్ల కాలానికి గుర్తింపు లభించినట్లు ఒక ప్రకటనలో తెలిపింది. దీంతో భారత్‌లో వైద్య విద్య అభ్యసించిన వారు అమెరికా, కెనడా, ఆస్ట్రేలియాతో పాటు న్యూజిలాండ్‌లలో పీజీ కోర్సుల్లో చేరడంతో పాటు ప్రాక్టీస్ చేయొచ్చని వెల్లడించింది. 2024 నుంచి భారతీయ వైద్య విద్యార్థులు విదేశాల్లో విద్య, ప్రాక్టీస్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో ఉన్న రాబోయే పదేళ్లలో ఏర్పాటయ్యే వైద్య కళాశాలలు డబ్ల్యూఎఫ్ఎంఇ గుర్తింపు పొందుతాయని కేంద్ర వైద్య, ఆరోగ్యశాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. ప్రస్తుతం దేశంలో 706 వైద్య కళాశాలలు ఉన్న విషయం విదితమే.' ఈ వెసులుబాటుతో భారతీయ వైద్య కళాశాలలకు, నిపుణులకు అంతర్జాతీయంగా గుర్తింపు లభిస్తుంది. విదేశాల్లోని వైద్య విద్యాసంస్థలకు భారత్‌లోని కళాశాల మధ్య సంబంధాలు మెరుగుపడతాయి. వైద్య విద్యలో సరికొత్త ఆవిష్కరణలకు ఇది తోడ్పాటునందిస్తుంది. భారత్‌లో అందించే వైద్య విద్య అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉందనేందుకు డబ్ల్యూఎఫ్ఎంఇ గుర్తింపు నిదర్శనం. దీని వల్ల భారతీయ వైద్య విద్యార్థులు ప్రపంచంలో ఎక్కడైనా తమ కెరీర్‌ను కొనసాగించవచ్చు. అంతేకాకుండా విదేశీ విద్యార్థులను భారత వైద్య కళాశాలలు ఆకర్షిస్తాయి' అని ఎన్ఎంసి ప్రతినిధి డాక్టర్ యోగేందర్ మాలిక్ తెలిపారు.

# రాజకీయ నేత హామీలు ఇచ్చాడంటే అమలు చేయాలి



గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్

## డబ్బు లేక సిఎం హామీలను అమలు చేయడంలేదు
## మాజీ ఆర్థికమంత్రిగా చెబుతున్నా.. అమలుకాని హామీలు ఇవ్వొద్దు
## పన్నుల రూపంలో వచ్చే ఆదాయం ఎంత? ఎఫ్ఆర్‌బిఎం ద్వారా వచ్చేది ఎంత? : బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**హైదరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** ఏ రాజకీయ నాయకుడైనా హామీలు ఇచ్చా డంటే అమలు చేయాలని, కానీ సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీలన్నీ నీటి మూటల య్యాయని బిజెపి ఎమ్మెల్యే, రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ అన్నారు. ఎన్నికలముందు పేదలకు 10 లక్షల డబుల్ బెడ్ ఇళ్లు ఇస్తామన్నారు. దాని జాడలేదని, నిరుద్యోగభృతి ఇప్పటి వరకు జాడలేదన్నారు. గురువారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సమా వేశంలో డా.ప్రకాష్‌రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి తుల ఉమ, అశ్వద్ధామరెడ్డి, సుభాషిణిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ కేంద్ర పార్టీ తెలంగాణ మీద దృష్టిసారించిందని, బిజెపి, నరేంద్రమోడి మాట ఇస్తే తప్పరని అన్నారు. మహిళా బిల్లు తెచ్చినందుకు ప్రధానికి నరేంద్రమోడికి దన్యవాదాలు తెలిపారు. రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదువా? మనసు ఉంటే మార్గం ఉంటుందని అని చెప్పిన వ్యక్తి కెసిఆర్ అన్నారు. కానీ నిరుద్యోగ భృతి, లక్ష రూపాయల రుణమాఫీ, డబుల్ బెడ్ రూం ఇళ్లు 57 ఏళ్లకు పెన్షన్ ఇస్తా అని సంక్షేమంలో నెంబర్ వన్ అన్న కెసిఆర్ ఎందుకు అమలు చేయలేదు, మనసులేదా? అని ప్రశ్నించారు. మొదటి ఆర్థిక మంత్రిగా నేను అప్పుడే చెప్పినా హామీలు ఇవ్వడం కాదు, అమలు చేయడం ముఖ్యం అని అంటే అవహేళన చేశారు. మరి ఎందుకు మీరు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని అడుగుతున్నా అన్నారు. పేద ప్రజల మీద ఉన్న గౌరవం ఇదేనా అని అడుగుతున్నా. ఒట్టిపుప్పుడు ఉండే ప్రకటన చేతుల్లో ఎందుకు లేవు అని అడగాలన్నారు. 57 ఏళ్ల పెన్షన్ కాదు, భర్తలు చనిపోయిన వారికి కూడా నాలుగు ఏళ్లుగా దిక్కులేదన్నారు. డబ్బులు లేక కెసిఆర్ హామీలు అమలు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో అనేక హామీలు ఇచ్చిందన్నారు. నేను పేదల, అణగారిన వారి పక్షపాతిగా, ఆకలి దుఃఖాన్ని అర్థం చేసుకున్న వాదిగా సంతోషం వ్యక్తం చేస్తున్నా అన్నారు. కాని పాత ఆర్థిక మంత్రిగా అమలు కానీ హామీలు ఇవ్వోద్దని చెప్తున్నా, ప్రతి మహిళకు రూ.2500 ఇస్తా అన్నారు. కోటిన్నర మహిళలకు నెలకు రూ.2500 ఇవ్వగలరా అంటూ ప్రశ్నించారు. రూ.4000 పెన్షన్ ఇస్తా అన్నారు. ఇప్పుడే రెండు నెలలు పెండింగ్‌లో ఉంటుంది, ఎలా ఇస్తారో సమాధానం చెప్పాలన్నారు. టిఆర్ఎస్ మంత్రిగా ఉండి లక్ష రుణమాఫీ సాధ్యం కాని అని చెప్పా, రెండున్నర లక్షలు ఎలా చేస్తారన్నారు. పన్నుల రూపంలో వచ్చే ఆదాయం ఎంత? ఎఫ్ఆర్‌బిఎం ద్వారా వచ్చేది ఎంత? కేంద్రం ఇచ్చేది ఎంత అనే సంపూర్ణ అవగాహన ఉన్నవాడిని అన్నారు. అణగారిన వర్గాలకు ఏ పథకం అమలు చేయాలో డిజైన్ చేస్తాం, కేంద్రం సమన్వయంతో ఎక్కువ నిధులను తెస్తామన్నారు. నామీద తప్పుడు వార్తలు రాస్తున్నారు. బిజెపికి రాజీనామా చేయాలని కోరుతున్నారన్నారు. పార్టీలు మారడం అంటే బట్టలు మార్చినంత ఈజీ కాదు, కెసిఆర్ వెళ్లగొడితే బయటకు వచ్చానే తప్పా నేను బయటకు రాలేదన్నారు. మంత్రి పదవి కంటే జెపిఎంసి కార్యకులు ముఖ్యం అనుకున్న, మంత్రి పదవి కంటే ఆరిగ ముఖ్యం అన్నారు. కెసిఆర్ ఆంధ్రాలో టిడిపి పొత్తుపెట్టుకోవాలని, నేను బిజెపికి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరాలని, సొంత ఎజెండాతో పేపర్‌లో వార్తలు రాయొద్దన్నారు.

# సిఎం గారూ.. ఇంకెన్నాళ్లీ మోసాలు

## బిజెపి జాతీయ ప్రధానకార్యదర్శి, ఎంపి బండి సంజయ్

**హైదరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** సిఎం గారూ...ఇంకెన్నాళ్లీ ఈ మోసాలు అంటూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ ప్రశ్నించారు. ఈమేరకు పలు ప్రశ్నలను సంధించారు. పాలమూరును దత్తత తీసుకుంటానని ప్రకటించి ఆ జిల్లా ప్రజలను మోసం చేశారన్నారు. కరీంనగర్‌ను డల్లాస్, న్యూయార్క్ మాదిరిగా అభివృద్ధి చేస్తానని మోసం చేశారన్నారు. గజ్వేల్‌ను నెంబర్ వన్‌గా అభివృద్ధి చేస్తానని హామీలు ఇచ్చి వాళ్లను కూడా మోసం చేశావని అన్నారు. ఇప్పుడు ఓట్లు దండుకునేందుకు కామారెడ్డి ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమయ్యారంటూ మండిపడ్డారు. కామారెడ్డి అభివృద్ధికి నిధులు కేటాయించాలనుకోవడంలో అభ్యంతరం లేదు కానీ, మిగిలిన నియోజకవర్గాల ప్రజలు ఏం పాపం చేశారని ప్రశ్నించారు. మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే నేరుగా ప్రభుత్వ నిధులు మంజూరు చేయాలన్నారు. ఎములవాడ రాజన్నకు యేటా రూ.100కోట్లు చొప్పున రూ.400కోట్లు ఇస్తానని చెప్పి దేవుడికే శఠగోపం పెట్టావన్నారు. రాజన్న ఆలయానికి నయాపైసా ఇవ్వకుండా రాజన్నకు భక్తులు సమర్పించిన కానుకల నుంచి కామారెడ్డికి నిధులు మళ్లించాలనుకోవడం దుర్మార్గం అన్నారు.



క్రికెట్ మ్యాచ్ వివరాలు వెల్లడిస్తున్న హెచ్‌సిఎ పర్యవేక్షకుడు దుర్గాప్రసాద్, బిసిసిఐ మేనేజర్ గెర్హార్డ్ తదితరులు

# వరల్డ్‌కప్‌కు ఉప్పల్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం ముస్తాబు

## హెచ్‌సిఎ పర్యవేక్షకుడు దుర్గాప్రసాద్

**హైదరాబాద్ (ఉప్పల్), సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** వచ్చే నెల వరల్డ్‌కప్ క్రికెట్ మ్యాచ్‌కు ఉప్పల్ స్టేడియంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని స్టేడియం పర్యవేక్షకుడు ఐపిఎస్ దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో వరల్డ్‌కప్ మ్యాచ్ ట్రోఫీని ప్రదర్శించారు. అనంతరం జరిగిన సమావేశంలో దుర్గాప్రసాద్ మాట్లాడుతూ స్టేడియంలో జరిగే మ్యాచ్‌ల కోసం సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తున్నామని, పది వేల కొత్త చైర్లు వేయిస్తున్నామని తెలిపారు. స్టేడియంలో మొత్తం 39వేల కెపాసిటీ ఉందని, కొత్తగా రూఫ్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. క్రికెట్ అభిమానులకు ఇబ్బంది లేకుండా చల్లని మంచినీటి సదుపాయం కల్పిస్తున్నామని, పారిశుధ్య నిర్వహణకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తున్నామని తెలిపారు. ఉప్పల్ స్టేడియంతోపాటు జింఖానాలో కూడా ప్రాక్టీస్ చేసుకునే సదుపాయం కల్పించినట్లు తెలిపారు. వరల్డ్‌కప్‌ను చూసేందుకు పలువురు క్రీడాభిమానులు పోటీ పడ్డారు. ఫోటోలు దిగి సంబరపడిపోయారు. ఉప్పల్‌లో ఈనెల 29న జరిగే పాక్, న్యూజిలాండ్ వార్మప్ మ్యాచ్‌కు సంబంధించి రాచకొండ పోలీసులు కీలక సూచనలు చేశారు. ఈనెల 28, 29 తేదిలలో గణేష్ నిమజ్జనంతోపాటు, వచ్చేనెల 1న మిలాద్ ఉన్ నబీ ర్యాలీ ఉండడంతో ప్రేక్షకులు లేకుండా కేవలం ఇరు దేశాల ఆటగాళ్లలోనే సన్నాహక మ్యాచ్‌లు నిర్వహించాలని కోరారు. ఈనెల 28 నుంచి 29 సాయంత్రం వరకు పోలీసులు రహదారులపైనే విధులు నిర్వహించాల్సి ఉంటుందని హెచ్‌సిఏ దృష్టికి తీసుకుని వచ్చారు. ఈనెల 29న జరిగే సన్నాహక మ్యాచ్‌కు సంబంధించి మైదానంలో భద్రతపరమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, అందుకే కేవలం ఆటగాళ్లతోనే మ్యాచ్ నిర్వహించాలని సూచించారు.

# తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం గొప్పగౌరవం

## మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్

**హైదరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాలలో ఇంటి స్థలం ఇవ్వాలనే ప్రకటన కాంగ్రెస్ అధినేత సోనియాగాంధీ చేయడం ఉద్యమకారులకు ఇస్తున్న గొప్ప గౌరవంగా మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్ అన్నారు. గురువారం విలేఖరులతో గాంధీభవన్‌లో మాట్లాడుతూ సోనియాగాంధీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు సంక్షేమ రాజ్యం స్థాపనకు వీలవుతుందని అన్నారు. తెలంగాణ ఉద్యమకారులను గౌరవించిన సోనియాగాంధీకి అండగా ఉద్యమకారులు వుండాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం భౌగోళికంగా ఏర్పాటైనా అసలైన ఆకాంక్ష నెరవేరలేదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ వైపు నిలబడాలని ఆయన కోరారు. తెలంగాణ ఉద్యమాన్ని కెసిఆర్ స్వార్థ రాజకీయ ప్రయో జనాల కోసం వాడుకున్నారు. తెలంగాణ ప్రజలు కెసిఆర్‌కు తగిన బుద్ధి చెప్పాలి.




బిసి మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన దీక్షలో పాల్గొన్న శ్రీనివాసగౌడ్, పొన్నాల లక్ష్మయ్య, మధుసూదనాచారి

# బిసిలను మోసగించిన ఘనత ప్రధానిదే

## సెప్టెంబర్ 19 బిసిలకు పీడదినం: జాజుల శ్రీనివాస్‌గౌడ్

## బిసి మహిళా సంఘం ఆధ్వర్యంలో నిరసన దీక్ష

**హైదరాబాద్ (ధర్నాచౌక్), సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** మహిళా బిల్లులో బీసీ మహిళలకు ఉపకోటా కల్పించకుండా ప్రధాని మోదీ బీసీలను మోసం చేసిన రోజు సెప్టెంబర్ 19 బీసీలకు పీడదినమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాసగౌడ్ ధ్వజమెత్తారు. గురువారం దోమలగూడలోని బీసీ భవన్‌లో బీసీ మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళా బిల్లులో బీసీ మహిళలకు ఉపకోటా కల్పించాలని డిమాండ్ చేస్తూ పెద్దఎత్తున మహిళలతో కలసి ఆయన నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ తాను బీసీ వర్గానికి చెందిన వాడినని చెప్పుకుంటూ బీసీ లను నమ్మించి మోసం చేసిన ఘనత మోదీకే దక్కిందని విమర్శించారు. పీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ బీసీ ప్రధాని అని మోడీని చెప్పుకోవటానికి సిగ్గనిపిస్తోందని హేళన చేశారు. మాజీ స్పీకర్ మధుసూదనాచారి మాట్లాడుతూ మొదటి స్పీకర్‌గా బీసీలకు రాజకీయ రంగంలో 33శాతం రిజర్వేషన్లు కలినపంచాలని అసెంబ్లీలో తీర్మానం కేంద్రానికి పంపితే కేంద్రం పట్టించుకోకపోవటం దుర్మార్గమని ఆరోపించారు.

# హోంగార్డుపై దాడి కేసులో ఎనిమిది మందికి రెండేళ్ల జైలు

**హైదరాబాద్ (చార్మినార్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త :** విధి నిర్వహణలో ఓ హోం గార్డుపై దాడి చేసిన కేసులో పాతబస్తీ పార్థివాడకు చెందిన ఎనిమిది మందికి నాంపల్లి చీఫ్ మెట్రో పాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు 2 సంవత్సరాల 3 నెలలు జైలు శిక్ష విధించింది. హుస్సేనీఆలం పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సురేందర్ కథనం ప్రకారం.. 2018 సంవత్సరంలో హుస్సేనీఆలం పోలీస్ స్టేషన్ పరిధిలోని పార్థివాడలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డ శ్రీనివాస్‌పై కె.ధర్మ, కె.టీన, కె.అనికేత్, కె.రాజు, కె.బిబిచాంద్, సిహెచ్ శారద, బాబీ డియోల్, కె.సుశీల్ కుమార్ అలియాస్ టింకులు కలిసి దాడి చేశారు. అప్పటి ఎస్ఐ రామునాయుడు దర్యాప్తు చేశారు. కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ అయిన మహేందర్ గౌడ్, సీతారాముడు ,శ్రవణ్ కుమార్, నవీన్‌లు బలమైన సాక్ష్యాలను కోర్టుకు సమర్పించారు. ఈ కేసులో ఎ.పి.పి. ఎం. సుధాకర్ ఫిర్యాదుదారుని తరుపున ప్రతివాదనాలు విన్న నాంపల్లి కోర్టు చీఫ్ మెట్రో పాలిటన్ మేజిస్ట్రేట్ డి.దుర్గా ప్రసాద్ ఎనిమిది మంది నింది తులకు రెండేళ్ల మూడు నెలలుజైలుశిక్ష విధించారని ఇన్‌స్పెక్టర్ ఎస్.సురేందర్ తెలిపారు.

# పండితులకు పదోన్నతులు కల్పించాలి

## విద్యాశాఖ మంత్రి సబితకు ఎస్ఎల్‌టిఎ విజ్ఞప్తి

**హైదరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న ఉపాధ్యాయుల పదోన్నతుల సమయంలోనే పండితులకు కూడా పదోన్నతులు కల్పించాలని స్టేట్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్(ఎస్ఎల్‌టీఏ) డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు చక్రవర్తుల శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్రెం గౌరీశంకర్‌రావు విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డికి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత పదోన్నతుల షెడ్యూల్ సమయంలోనే కోర్టు తీర్పు వెలువడే విధంగా కృషి చేయాలని మంత్రిని కోరినట్టు వారు తెలిపారు. స్పందించిన మంత్రి అదే విషయం పట్ల నిరంతరం అధికారులతో సంప్రదిస్తున్నామని.. ఒకటి, రెండు రోజుల్లో తీర్పు వెలువడుతుందని పండితుల పదోన్నతులు జరుగుతాయని మంత్రి విశ్వాసంగా చెప్పారని అసోసియేషన్ నేతలు తెలిపారు. తాము ఎంతో కాలంగా పదోన్నతుల కోసం ఎదురు చూస్తున్నామని .. ప్రభుత్వం ఎప్పుడో ఉత్తర్వులను ఇచ్చినప్పటికీ వాటిపై కొందరు కోర్టును ఆశ్రయించడంతో పండితుల పదోన్నతులు వాయిదా పడ్డాయని.. అప్పటి నుంచి వాయిదా పడుతూనే వస్తున్నాయన్నారు. కనీసం ఈ షెడ్యూల్‌లోనైనా పదోన్నతులు కల్పించాలని వారు మంత్రిని కోరినట్టు తెలిపారు.

# ప్రజాభీష్టం ప్రతిఫలించేలా కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక

## మేనిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్‌బాబు వెల్లడి

**హైదరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో విజయం సాధించేందుకు ప్రజాభీష్టం ప్రతిఫలించేలా కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక రూపొందిస్తామని మేనిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్‌బాబు అన్నారు. గురువారం మేనిఫెస్టో కమిటీ సమావేశంలో మాజీ మంత్రులు పొన్నాల లక్ష్మయ్య, చిన్నారెడ్డి, కాంగ్రెస్ కిసాన్ సెల్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి పాల్గొన్నారు.

అనంతరం గాంధీభవన్‌లో మీడియా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రిని ఇప్పటికే పలు మార్లు టీచర్ పోస్టులు ఖాళీలు భర్తీ చేయాలని విన్నవించామని అయినా ఆయన ఆదిశగా నిర్ణయం తీసుకోలేదని నిందించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ ఇస్తామని తెలిపారు. రాష్ట్రప్రభుత్వం ఇప్పటి వరకు ఉన్న ఖాళీ లను భర్తీ చేయాలని కనీసం 13500 టీచర్ పోస్టులు భర్తీచేస్తే విద్యార్థులకు ఉపయో గకరంగా వుంటుందని అన్నారు.

త్వరలో జిల్లాలను పర్యటించి స్థానిక సమస్యలు కూడా అధ్యయనం చేసి ప్రతి గ్రామం మండలం, నియోజకవర్గం జిల్లా ప్రాతిపదికన సమగ్ర మ్యానిఫెస్టోను తయారించగలమని శ్రీధర్‌బాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ఐదు వేల టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీచేయడం మోసం అని ఆయన అభిప్రా యపడ్డారు. ఎన్నికల ముంగిట నోటిఫికేషన్ వేస్తే ఎపుడు నియామకాలు చేస్తారని ప్రశ్నించారు.

టిఆర్ఎస్ ప్రజలను మోసం చేసింది అని ఆరోపించారు. మాజీ పిసిసి అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే నమ్మకం మేము హామి ఇచ్చామంటే అమలు చేసి తీరుతామని అన్నారు. ఇపుడు ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేసే సత్తా కాంగ్రెస్‌కు ఉంది అని ఆయన అన్నారు. మేం హామి ఇస్తే అమలు పరుచుడే అని ధీమా వ్యక్తం చేశారు. సాగునీటి ప్రాజక్టుల విషయంలో అన్యాయం చేశారు. విద్యుత్ విషయంలో రూ.50కోట్లు భారం పెంచారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిపై చర్చలకురాకుండా ఫామ్‌హౌజ్‌లో పడుకొని మీ నేతలతో మాట్లాడిస్తావా కెసిఆర్ ?ఎందుకు ప్రజల ముందుకు రావు ? ముందు మాట మీద నిలబడటం కెసిఆర్ నేర్చుకో అని పొన్నాల హితవు పలికారు.



గురువారం మేనిఫెస్టో కమిటీ సమావేశంలో పాల్గొన్న కమిటీ చైర్మన్ శ్రీధర్‌బాబు, మాజీ మంత్రులు పొన్నాల లక్ష్మయ్య,చిన్నారెడ్డి తదితరులు

# కలిసే పోటీ చేస్తాం.. వచ్చే నెల 1న మళ్లీ సమావేశం

## సీట్లపై అప్పడే నిర్ణయం ప్రకటిస్తామన్న సిపిఐ, సిపిఎం నేతలు

**హైదరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాబోయే ఎన్నికల్లో సీపీఐ, సీపీఎం కలిసి పోటీ చేస్తాయని ఆయా పార్టీల రాష్ట్ర కార్యదర్శులు కూనంనేని సాంబశివరావు, తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. ఏ యే సీట్లలో పోటీ చేయాలనే సీట్లపై ఇరు పార్టీల నేతలు చర్చించామని..ఎవరు ఏ సీటులో అనేది మరోసారి జరిగే సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. సీపీఐ, సీపీఎం నేతల సమావేశం గురువారం సీపీఎం రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో జరిగింది.

ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్రకమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతీనేని సుదర్శన్, జాన్ వెస్లీ పాల్గొనగా.. సీపీఐ నుంచి ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేణి శంకర్, హేమంత్ కుమార్ పాల్గొన్నారు. తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ మహిళా బిల్లు వెంటనే అమలులోకి వచ్చేలా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జనగణన, నియోజకవర్గాల పునర్విభజన తర్వాత అమలు చేయడమంటే ఎన్నికల్లో లబ్ధి కోసమే మహిళా బిల్లును తెచ్చినట్టుగా ఉందని విమర్శించారు. మహిళలను ఉద్ధరించే ఉద్దేశం మోడీ ప్రభుత్వానికి లేదని విమర్శించారు. మహిళా బిల్లులో ఓబీసీ కోటా ఉండాలన్నారు. బీజేపీకి సహకరించేలా సీఎం కేసీఆర్ ఆలోచన విమర్శించారు.

కేసీఆర్ ఇండియా కూటమిలో గానీ, ఎన్‌డీయే కూటమిలో గానీ లేకుండా పరోక్షంగా బీజేపీకి మద్ధతునిలుస్తునానరని తమ్మినేని అన్నారు. బీజేపీని వ్యతిరేకించే పార్టీలు ఐక్యంగా ఉండాలన్నారు. కాంగ్రెస్‌తో పొత్తు అంశం చర్చకు రాలేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. కాంగ్రెస్‌తో పొత్తును తాము వద్దనుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ సీట్లు ఇస్తుందంటూ ఊహాగానాలు వద్దని.. కలిసి మాట్లాడినప్పుడు చర్చ వస్తుందన్నారు. ఇప్పటి వరకు అయితే రాబోయే ఎన్నికల్లో సీపీఐ, సీపీఎం కలిసి పోటీ చేయనున్నట్టు స్పష్టం చేశారు. సీట్ల విషయంలో అక్టోబర్ 1న జరిగే సమావేశంలో చర్చించి ఉమ్మడి అభ్యర్థులను ప్రకటిస్తామన్నారు.

# జిహెచ్‌ఎంలుగా పదోన్నతుల ఆప్షన్లకు నేడు తుదిగడువు

## గురువారం నుంచే ప్రారంభమైన ఆప్షన్ల ప్రక్రియ

**హైదరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గెజిటెడ్ హెడ్మాష్టర్లుగా పదోన్నతులు పొందడానికి ఆప్షన్లు ఇవ్వడానికి నేడు(శుక్రవారం) తుది గడువు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన ఆప్షన్లను గురువారం నుంచే స్వీకరిస్తున్నారు. నేడు తుది గడువుగా అధికారులు ప్రకటించారు. మల్టీజోన్-1లో ఉన్న 19 జిల్లాల్లోని జిల్లా పరిషత్, ప్రభుత్వ పాఠశాలలతోపాటు.. మల్టీజోన్-2లో ప్రభుత్వ పాఠశాలల్లోని స్కూల్ అసిస్టెంట్లు(ఎస్‌ఏ)గా ఉన్న వారిలో అర్హులైన వారు పదోన్నతుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. మల్టీజోన్-2లో 14 జిల్లాల్లోని జిల్లా పరిషత్ పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయుల పదోన్నతులకు బ్రేక్ పండింది. అక్టోబర్ 10 వరకు స్టే విధిస్తూ హైకోర్టు తీర్పు ఇవ్వడమే ఇందుకు కారణం. ఇతర జిల్లాల నుంచి పలువురు తమ జిల్లాకు రావడంతో జిల్లా కేడర్ సంఖ్య మారిపోయిందని.. దాంతో తమకు పదోన్నతులు, బదలీల్లో అన్యాయం జరిగిందని రంగారెడ్డి జిల్లాకు చెందిన ఎస్‌జీటీలు, స్కూల్ అసిస్టెంట్లు హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ నెల 19వ తేది వరకు స్టే విధించిన హైకోర్టు బుధవారం మరోసారి విచారణ జరిపి ఆ జిల్లాలోని పదోన్నతులపై అక్టోబర్ 10 వరకు స్టే పొడిగించింది. దీంతో మల్టీజోన్-2లో 14 జిల్లాలైన హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి, సూర్యాపేట, నల్గొండ, యాదాద్రి భువనగిరి, జనగామ, మహబూబ్‌నగర్, వనపర్తి, జోగులాంబ గద్వాల, నాగర్‌కర్నూల్, నారాయణపేట, వికారాబాద్ జిల్లాల్లోని స్థానిక సస్థల(మండల, జిల్లాపరిషత్) పాఠశాలల్లోని వారికి బదలీలు, పదోన్నతుల ప్రక్రియను నిలిపివేయాలని నిర్ణయించినట్టు విద్యాశాఖ అధికారులు ప్రకటించారు. అయితే పదోన్నతి పొందేందుకు ఆసక్తి లేని వారు తప్పకుండా నాట్ విల్లింగ్ ఆప్షన్ ఇచ్చుకోవాలని అధికారులు స్పష్టం చేశారు.

# మహిళా బిల్లులో బిసి మహిళలకు సబ్‌కోటా ఇవ్వాల్సిందే..

## జంతర్‌మంతర్ ధర్నాలో ఎంపి. ఆర్.కృష్ణయ్య డిమాండ్



జంతర్‌మంతర్ ధర్నాలో మాట్లాడుతున్న ఎంపి ఆర్.కృష్ణయ్య, చిత్రంలో ఎంపి బడుగుల లింగయ్యయాదవ్, వైసిపి ఎంపి బీద మస్తాన్‌రావు, గుజ్జ కృష్ణ తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** మహిళా బిల్లులో బిసిమహిళలకు సబ్‌కోటా కేటాయించాల్సిందేనని అప్పుడే సామాజిక న్యాయం లభిస్తుందని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద బిసిమహిళలకు సబ్‌కోటా కేటాయించాలని డిమాండ్ చేస్తూ పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, డాక్టర్ ఎన్.నారేష్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమానికి ఎంపిలు, ఆర్.కృష్ణయ్య, బీదమస్తాన్‌రావు, బిఆర్ఎస్ ఎంపి బడుగుల లింగయ్య యాదవ్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ మహిళాబిల్లుపై గొంతుచించుకుంటున్న పార్టీలు బిసిమహిళల గురించి, వారికి జరుగుతున్న అన్యాయాల గురించి కేంద్రాన్నిఎందుకు ప్రశ్నించడం లేదని మండిపడ్డారు. అలాగే మహిళా బిల్లులో రాజకీయ రిజర్వేషన్లతోపాటు విద్యా -ఉద్యోగాలల్లో కూడా 50శాతం రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. రాజకీయ రిజర్వేషన్లు పెడితే 180మంది మహిళలు ఎంపిలు అవుతారని కానీ ఉద్యోగాలల్లో రిజర్వేషన్లు పెడితే దేశంలోని 29రాష్ట్రాల్లో 90లక్షలమంది మహిళలకు ఉద్యోగాలు దక్కుతాయన్నారు. బిఆర్ఎస్ ఎంపి బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ మండల్ కమిషన్ 40 సిఫార్సులు చేస్తే కేవలం రెండు సిఫార్సులు మాత్రమే అమలు చేశారన్నారు. మిగతా 36సిఫార్సులు ఇంతవరకు అమలు చేయకపోవడం బాధాకరమని వాటిని కేంద్రం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈధర్నాలో దక్షణాధి రాష్ట్రాల అధ్యక్షులు జబ్బల శ్రీనివాస్, జాతీయ బిసిమహిళా అధ్యక్షురాలు పద్మలత, నీలం వెంకటేష్, భూపేష్‌సాగర్, రాజ్‌కుమార్, వేముల రామకృష్ణ, బెల్లం మాధవి, పితాని ప్రసాద్, మునిబాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాలో తప్పులు లేకుండా చూడాలి

## ఓటరు రోల్ అబ్జర్వర్ డా.జ్యోతి బుద్ధప్రకాష్

**హైదరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** రానున్న ఎన్నికల నేపథ్యంలో తప్పులు లేని ఓటరు జాబితాను సిద్ధం చేయాలని రోల్ అబ్జర్వల్ డా.జ్యోతి బుద్ధ ప్రకాష్ ఈఆర్‌ఓలను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన సికిందరా బాద్, కంటోన్మెంట్, అంబర్‌పేట, గోషామహల్ అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన ఓటరు జాబితాను పరిశీలించారు. ఈ సందర్భంగా డా.జ్యోతి బుద్ధ ప్రకాష్ మాట్లాడుతూ ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసిన నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాబితాలో తప్పులు లేకుండా తయారు చేయాలని, నిర్దేశించిన ప్రకారంగా తయారు చేయుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అక్టోబరు 4వ తేదిన తుది ఓటరు జాబితా విడుదల నేపథ్యంలో తప్పులు లేకుండా తయారు చేయుటకు అవకాశం ఉందని తెలిపారు.

# నేడు ఐసెట్ తుది విడత కౌన్సెలింగ్‌కు దరఖాస్తులు

## 23న సర్టిఫికెట్ వెరిఫికేషన్.. 24 వరకు వెబ్‌ఆప్షన్లకు అవకాశం

**హైదరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నిర్వహిస్తున్న ఐసెట్-2023 తుది కౌన్సెలింగ్‌కు నేడు(శుక్రవారం) దరఖాస్తులను స్వీకరించనున్నారు. 23న సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను చేపడతారు. ఇక వెబ్ ఆప్షన్లను ఈ నెల 22 నుంచి 24 వరకు ఇవ్వనున్నారు. సీట్ల కేటాయింపును ఈ నెల 28న చేపట్టనున్నట్టు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ వాకాటి కరుణ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో ఐసెట్ ఫైనలన ఫేజ్ కౌన్సెలింగ్‌లో 9945 ఎంబీఏ, 83 ఎంబీఏ(టూరిజం మేనేజ్‌మెంట్), 729 ఎంసీఏ, 5 ఎంబీఏ(టెక్నాలజీ మేనేజ్‌మెంట్) సీట్లు కలిపి మొత్తం 10,762 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.



బాపూజీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న కృష్ణమోహనరావు, రుద్ర శంకర్, దాసు సురేష్, విమలక్క

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

**హైదరాబాద్(సైఫాబాద్), సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారుడు ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ 11వ వర్ధంతి గురువారం ట్యాంక్‌బండ్ వద్దగల జలదృశ్యం లోని ఆయన విగ్రహం ఎదుట ఘనంగా జరిగింది. బిసి రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ బిసి కమిషన్ ఛైర్మన్ వి.కృష్ణమోహన్ రావు, సభ్యుడు కిషోర్‌గౌడ్, గల్ఫ్ తెలంగాణ ప్రవాస భారతీయుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రుద్ర శంకర్, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షుడు విమలక్క, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ తదితరులు పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భం గా కృష్ణమోహన్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వం బాపూజీ సేవలను గుర్తించి ప్రతి యేడాది జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారపూర్వకంగా నిర్వహిస్తున్నదని చెప్పారు. విమలక్క, పాశం యాదగిరి మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ కోరుకున్న సామాజిక తెలంగాణ కోసం కృషి చేద్దామన్నారు.

# జీనోమ్ వ్యాలీని మరో 250 ఎకరాల్లో విస్తరిస్తాం

## ● ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్



యూరోఫిన్స్ సంస్థ హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనున్న స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ బయో ఫార్మా సర్వీస్ క్యాంపస్ భూమి పూజలో పాల్గొన్న మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 21:** ప్రముఖ ఫార్మా హబ్ జీనోమ్ వ్యాలీని మరో 250 ఎకరాల్లో విస్తరించనున్నట్లు ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ప్రకటించారు. బెల్జియంకి చెందిన యూరోఫిన్స్ సంస్థ హైదరాబాద్‌ల ఏర్పాటు చేయనున్న స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ బయో ఫార్మా సర్వీస్ క్యాంపస్‌కి మంత్రి భూమి పూజ చేశారు. యూరోఫిన్స్ సంస్థ నగరంలో దాదాపు రూ.1000 కోట్ల పెట్టుబడులు పెడుతోందని కెటిఆర్ పేర్కొన్నారు.

ఫలితంగా సుమారు 2000 మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని హర్షం వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ మొదలు... ముఖ్యమంత్రి కెసిఆర్ వరకు ప్రతి ఒక్కరు ముందున్న సవాలు... ఉపాధి కల్పన, ఉద్యోగ కల్పన, సంపదను సృష్టించటమే అని కెటిఆర్ పేర్కొన్నారు. రాష్ట్రం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించాలంటే యూరిఫిన్స్ ల్యాబ్‌లో ప్రపంచ ఫార్మా సంస్థలకు కెమిస్ట్రీ, బయోలజీ, టాక్సి కాలజీ, బయో ఎనలిటికల్ సర్వీసెస్ విభాగాల్లో అవసరమైన ఫార్ములేషన్లను యూరిఫిన్స్ రూపొందించనుండటం విశేషం.

హైదరాబాద్ జినోమ్ వ్యాలీలో యూరిఫిన్స్ బయోఫార్మా సర్వీసెస్ క్యాంపస్ అని... సంస్థ స్థానిక ఎండీ నీరజ్ గార్గ్ అన్నారు. 15 ఎకరాల స్థలంలో దాదాపు లక్ష చదరపు అడుగులలో ప్రయోగశాల, కార్యాలయం ఉంటుందని చెప్పారు.

ఈ క్యాంపస్ ద్వారా ప్రపంచ ఔషధ కంపెనీలకు డిస్కవరీ కెమెస్ట్రీ, డిస్కవరీ బయోలజీ, సేఫ్టీ టాక్సి కాలజీ, బయో అనలిటికల్ సర్వీసెస్, ఫార్ములేషన్ డెవలప్‌మెంట్ సేవలను అందిస్తుందని తెలిపారు.



# నిజ్జర్ హత్యతో దెబ్బతిన్న భారత్ కెనడా మైత్రీబంధం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** భారత్‌కెనడాలమధ్య దౌత్యపరమైన వివాదాలు మరింతగా ముదురుతున్నాయి. ఖలిస్తాన్ టైగర్‌ఫోర్స్ చీఫ్ హార్‌దీప్‌సింగ్ నిజ్జర్ హత్యతో మొత్తం ఈ వైషమ్యాలు మరింత రచ్చకెక్కాయి. కెనడా వేర్పాటు వాదులకు భారత వ్యతిరేక శక్తులకు ఆశ్రయం ఇస్తోందంటూ భారత్ ఖలిస్తానీ నాయకుల జాబితాలను కూడా విడుదలచేసింది. అంతేకాకుండా వేర్పాటు వాదులకు ఆశ్రయం ఇస్తోందని కూడా ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ వివాదం ఇలా నడుస్తుండగానే మరో ఖలిస్తానీ సానుభూతిపరుడు హత్యకు గురయ్యాడు. పేరుమోసిన వాంటెడ్ మాఫియా డాన్ లారెన్స్ బిష్ణోయి తామే నిజ్జర్‌ను హత్యచేసినట్లు చెప్పడం, పైగా బిష్ణోయి కూడా విదేశాల్లోనే ప్రత్యేకించి కెనడాలోనే తలదాచుకుంటుండటంతో ఈ వివాదం మరింత రచ్చకెక్కింది. కెనడా ప్రధానిజస్టిన్‌ట్రుడో చేసిన వ్యాఖ్యలనుపరిశీలిస్తే నిజ్జర్ హత్యలో భారత్ ప్రభుత్వసంస్థలప్రమేయం ఉందని ఆరోపించారు. అంతేకాకుండా నిజ్జర్ హత్యపై దర్యాప్తుకోసం భారత్ సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. పైగా నిజ్జర్ హత్యకేసు దర్యాప్తుపరంగా భారత్‌కూడా సహకరించాలని అమెరికాసైతం విజ్ఞప్తిచేయడం వంటి సంఘటనలతో ఇపుడు భారత్ మరో అడుగు ముందుకేసింది. కెనడాలోని భారత రాయభార కార్యాలయం వీసాల జారీని నిలిపివేసింది. కెనడాలో నెలకొన్న ఉద్రిక్తపరిస్థితుల దృష్ట్యా వీసాల జారీని తదుపరి ఉత్తర్వులు అందేంతవరకూ నిలిపివేస్తున్నట్లు భారత రాయభార కార్యాలయం ప్రకటించింది. ఇప్పటికే ఇరుదేశాల దౌత్యవేత్తలను ఒకరినొకరు బహిష్కరణ వేటు వేసుకున్న తదుపరి ఇపుడు వీసాల జారీప్రక్రియపై ఈ వివాదం ప్రభావం పడుతోంది. కెనడాకు ప్రయాణించే భారతీయులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, భారత్ వ్యతిరేక కార్యకలాపాలు కెనడాలో ఎక్కువ జరుగుతున్నాయని, రాజకీయంగా విద్వేష నేరాలు మరింతగా ఉన్నాయని ఉత్తర అమెరికా దేశానికి వెళ్లే భారతీయులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలుకూడాచేసింది. దీనిపై కెనడా తీవ్రంగా ఖండించింది. కెనడా ఇమ్మిగ్రేషన్ మంత్రి మార్క్ మిల్లర్ స్పందిస్తూ కెనడాలోని భారతీయులకు పూర్తి రక్షణ, భద్రత ఉంటుందని, సిక్కు వ్యతిరేక ఉద్యమకారులపై భారత్‌లోనిషేధం ఉన్నప్పటికీ కెనడా నగరాల్లో ఈ వేర్పాటువాద నేతలు ర్యాలీలునిర్వహించినప్పటికీ భారతీయులకు ఎలాంటి అభద్రత ఉండదని భరోసా ఇచ్చే వ్యాఖ్యలుచేసారు. కెనడా సురక్షిత దేశమని ప్రతి ఒక్కరికీ తెలుసునని, గడచిన రెండుమూడురోజులుగా తీవ్రస్థాయి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయని, ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా ఉండాలని మిల్లర్ విజ్ఞప్తిచేసారు. ప్రపంచంలోనే అత్యంత సురక్షిత దేశం అయిన కెనడాలో వేర్పాటువాదం, భారత్ వ్యతిరేకశక్తులకు ప్రోత్సాహం ఇస్తున్నట్లు వ్యాఖ్యలుచేయడం మంచిది కాదన్నారు. ఖలిస్తాన్ నేత హత్యలోభారత్ ప్రభుత్వ ఏజెంట్ల హస్తం ఉందన్న ఆరోపణలపైనే ఈ ఉద్రిక్తతలు మరింత పెరిగాయని ఆయన కూడా అంగీకరించారు. ఈ ఆరోపణలు తీవ్రస్థాయికి చెందినవని వీటిపైనే భారత్‌తో చర్చలు జరపాల్సి ఉందన్నారు. అదేసమయంలో భావోద్వేగాలు పెరుగుతున్నాయని అన్నారు. గృహనిర్మాణం, మైలికవనరులు శాఖమంత్రి సీన్ ఫ్రేజర్‌మాట్లాడుతూ నిజ్జర్ హత్యలో ప్రత్యేకఅంశాలను తానుప్రస్తావించబోనని, అయితే దర్యాప్తుకు సంబంధించి రాజీపడే ప్రశ్నేలేదన్నారు. సెక్యూరిటీఏజెన్సీలపై కెనడా ప్రజలకు ఎంతో నమ్మకం ఉందన్నారు. వలసల ఆధారంగా నిర్మితమైనదేశం కెనడా అని మీరు స్వదేశీ జాతికి చెందని వారు అయితే మరెక్కడినుంచి అయినా వచ్చినవారయితే వారిని ఎంతమాత్రం సిక్కులు, హిందు లేదా ముస్లిం మతాల తేడాతో చూడలేమని, సమిష్టిగా వారంతా కెనడా వాసులుగానే భావిస్తామన్నారు. శాంతియుత చర్చలకే తాము ప్రాధాన్యతనిస్తామని కెనడా మంత్రి ఫ్రేజర్‌స్పష్టంచేసారు. నిజ్జర్ హత్యను రాజకీయకోణం నుంచి కాకుండా ఒకప్రవాసభారతీయుడి హత్యకేసుగా పరిశోధన చేస్తున్నట్లుతెలిపారు. అన్నింటికంటేముందు కెనడా వాసులభద్రత తమకు ముఖ్యమని ఆదిశగానే తాము ప్రాధాన్యం ఇస్తామన్నారు. కొన్ని తరాలనుంచి ఇక్కడ నివసిస్తున్న వారయినా, లేదా ఒకనెలక్రితమే వచ్చినవారయినా సరే కెనడా వారికి భద్రత కల్పించడంప్రధాన కర్తవ్యంగా భావిస్తుందని చెప్పారు. ఈవివాదాలు ఇలా కొనసాగుతుంటే కెనడాలోమరో ఖలిస్తాన్ సానుభూతిపరుడి హత్యజరిగింది. విన్నిపెగ్‌లో ప్రత్యర్థుల గ్యాంగ్‌జరిపిన దాడిలో గ్యాంగ్‌స్టర్ సుఖ్‌దోల్‌సింగ్ అలియాస్ సుఖా దెనెకె మరణించినట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. ఈ హత్యతమపనేనని లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ సోషల్‌మీడియాలో ప్రకటించుకుంది. సుఖాదునెకే పూఐ భారత్‌లోపలుక్రిమినల్‌కేసులు కూడా ఉన్నాయి. ఖలిస్తానీ ఉద్యమంలో సుఖా కీలకంగా ఉన్నాడు. మొత్తం 30 మంది గ్యాంగ్‌స్టర్లు పంజాబ్‌నుంచి వివిధ దేశాలకు పారిపోయారని నిఘా ఏజెన్సీలుచెపుతున్నాయి. వీరిలో ఎనిమిది మంది కెనడాలో ఉన్నారని అంచనా. మొత్తంగాచూస్తే ఇపుడు కెనడా, భారత్‌లమధ్య భారత్ దౌత్యబంధం మరింత దెబ్బతిన్నదని తెలుస్తోంది.

## ● చంద్రబాబుపై ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసు

# హైకోర్టు విచారణ 26కు వాయిదా



**విజయవాడ,సెప్టెంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో అసెంబ్లీ విపక్షనేత చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ ఈ నెల 26కు వాయిదా పడింది. రాజధాని నగరానికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ డిజైనింగ్, ఇన్నర్ రింగ్ రోడ్డు,ఆ దారిని అనుసంధానించే రహదారులు అలైన్‌మెంట్ వ్యవహారంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని మంగళగిరి శాసనసభ్యుడు ఆళ్ల రామకృష్ణారెడ్డి 2022 ఎప్రిల్ 27న ఫిర్యాదు చేసారు. ఆ ఫిర్యాదు ఆధారంగా అదే ఏడాది మే 9న సిఐడి పలువురిపై కేసు నమోదు చేసింది.

చంద్రబాబును ఈ కేసులో మొదటి నిందితుడిగా సిఐడి పేర్కొంది.ఈ కేసులో తనకు బెయిల్ మంజూరు చేయాలని హైకోర్టులో చంద్రబాబు హైకోర్టుల పిటిషన్ వేసారు.

ఈ కేసులోని ఇతర నిందితులకు బెయిల్ వచ్చిందని చంద్రబాబు తరపు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకుని వెళ్లారు.ఈ కేసులో చంద్రబాబు కీలక నిందితుడైనందున ఆయనకు బెయిల్ మంజూరు చేయడం వలన కేసు విచారణకు ఇబ్బందులు కలిగిస్తారని ప్రభుత్వ తరపు న్యాయవాదులు తమ వాదనలు విన్పించారు.ఇరువురి వాదనలు విన్న న్యాయస్దానం తదుపరి విచారణను వచ్చే మంగళవారానికి వాయిదా వేసింది.

**సిఐడి కస్టడీపై తీర్పు నేటికి వాయిదా**

స్కిల్ స్కామ్‌లో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును తమ కస్టడీకి అయిదు రోజుల పాటు అప్పగించాలంటూ సిఐడి దాఖలు చేసిన పిటిషన్‌పై ఎసిబి కోర్టులో గురువారం తీర్పు వెలువడలేదు. ఈ తీర్పును శుక్రవారం ఉదయం 10:30గంటలకు వెలవరించాలని నిర్ణయించుకున్నట్లు విజయవాడ ఎసిబి కోర్టు న్యాయమూర్తి ప్రకటించారు.

ఈ కేసులో వాదనలు బుధవారం ముగిసాయి.చంద్రబాబు తరపు న్యాయ వాదులు సిద్దార్ధ లూత్రా,సిద్దార్ధ అగర్వాల్‌లు వాదనలు విన్పించారు.ఆయనను ఏ కారణాలతో కస్టడీకి అనుమతించకూడదో న్యాయస్థానంలో వివరించారు.కేసు పరిధిలో ఇంకా పలు అంశాలు తెలియాలని అందు వలన ఆయనను తమ కస్టడీకి అప్పగించాలని సిఐడి తరపున ఎఎజి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి న్యాయస్థానం దృష్టికి తీసుకుని వచ్చారు.

చంద్రబాబు క్వాష్ పిటిషన్ హైకోర్టులో ఉన్న దృష్ట్యా తీర్పును ఈ రోజు కాకుండా రేపు వెలువరిస్తామని తెలిపారు. శుక్రవారం హైకోర్టులో క్వాష్ పిటిషన్ లిస్ట్ అయితే తీర్పు వాయిదా వేస్తానని న్యాయమూర్తి స్పష్టం చేసారు.లిస్ట్ గాని పక్షంలో శుక్రవారం తీర్పు వెలువరిస్తామని వెల్లడించారు. ఇన్నర్‌రింగ్ అవినీతి వ్యవహారంలో కస్టడీని కోరుతూ ఎసిబి కోర్టులో సిఐడి పిటిషన్ వేసినట్లు సమాచారం.

# ఇద్దరు మహానటులు ఎఎన్నార్, ఎన్టీఆర్

## తమిళనాడు మాజీ గవర్నర్ పిఎస్ రామ్మోహన్‌రావు

## నటనతోపాటు అక్కినేనిలో ఎన్నో సలక్షణాలు: టి.సుబ్బరామిరెడ్డి

**హైదరాబాద్ (రవీంద్రభారతి), సెప్టెంబరు 21, ప్రభాతవార్త :** క్రికెట్‌లో హంటింగ్ ఇన్‌పేర్స్‌గా తెలుగు చలనచిత్ర రంగంలో హాటింగ్ ఇన్‌పేర్స్ అక్కినేని నాగేశ్వరరావు, ఎన్.టి.రామారావులని, ఒకరు నటసమ్రాట్ అయితే మరొకరు నటసార్వభౌమ అయ్యారన్న తమిళనాడు పూర్వ గవర్నరు పి.ఎస్.రామ్మోహనరావు ఎన్టీఆర్ అంటే దేవుళ్లు, చారిత్రక పాత్రలు గుర్తొస్తే



రసమయి-డా.అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి పురస్కార స్వీకర్తలతో రామ్మోహన్‌రావు, సుబ్బరామిరెడ్డి, యార్లగడ్డ, జస్టిస్ చంద్రకుమార్ తదితరులు

ఎఎన్ఆర్ విషయానికొస్తే ఆయన నటించి మెప్పించని పాత్రేలేదని, నటనలో ఆయనకి మరొకరు సాటిరారని, ఆయనకాయనే సాటని, పంచెకట్టులో తెలుగుతనానికి నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. డా. టి.సుబ్బరామిరెడ్డి అక్కినేని తిరుగులేని నటనతోపాటు సలక్షణాలన్నీ మూర్తీభవించిన మహోన్నతవ్యక్తి, స్థితప్రజ్ఞుడు, ఆత్మీయతకు మారుపేరని, భారతదేశంలో జయంతి ఇంతగొప్పగా జరుగుతున్న వ్యక్తి నాగేశ్వరరావేనని అభిప్రాయపడ్డారు. సూర్యచంద్రాదులున్నంతకాల అక్కినేని నటన, సినిమాలు, పాత్రలు తెలుగుజాతి హృదయాల్లో నిలిచి జీవించే ఉంటారన్నారు.

ప్రముఖ సాంస్కృతిక సంస్థ రసమయి, వ్యవస్థాపక అధ్యక్షుడు డా. ఎం.కె.రాము ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో గురువారం రాత్రి డా. యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ సభాధ్యక్షతన జరిగిన జరిగిన దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత, పద్మవిభూషణ్, నటసమ్రాట్ డా. అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి మహోత్సవానికి ముఖ్యఅతిథిగా పి.ఎస్.రామ్మోహన్‌రావు, సభాప్రారంభకుడుగా పార్లమెంటు పూర్వసభ్యుడు డా. టి.సుబ్బరామిరెడ్డి, ప్రత్యేక అతిథులుగా జస్టిస్ బి.చంద్ర కుమార్, ఎం.నర సింహప్ప, బి.సిహెచ్. వి.సుబ్బారావు, డా. ఎ.ఎస్. నారాయణ, వ్యాఖ్యాత ఎం.కె.ఆర్. ఆశాలత, అక్కినేని నాగసుశీల తదితరులతో కలిసి డా. ఎం.కె.రాము సభకు స్వాగతం పలికిన అనంతరం ముందుగా ప్రముఖ చలనచిత్ర నటుడు, నిర్మాత, పార్లమెంటు పూర్వసభ్యుడు ఎం.మురళీ మోహన్‌ను ఘనంగా సత్కరించి రసమయి-డా. అక్కినేని శతజయంతి పురస్కారం; అనంతరం అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ అమెరికా కమిటీ కార్యవర్గ సభ్యులు తోటకూర ప్రసాద్, వి.మురళి, కె.రవి, ఎ.శారదలను ఘనంగా సత్కరించి రసమయి-డా. అకినేని శతజయంతి పురస్కారాలను ప్రదానంచేసి ఎంతగానో అభినందించారు. యార్లగడ్డ అధ్యక్షోపన్యాసంలో అక్కినేని నాగేశ్వరరావు విద్యా తదితర రంగాలకు అందించిన ఎనలేని ధాతృత్వాన్ని, విశిష్టతలను, గుప్తదానాలను, మహోన్నత వ్యక్తిత్వాన్ని వివరించారు. సభకుముందు అక్కినేని నాగేశ్వరరావుపై డా. ఎం.కె.రాము రచించిన గీతాలకు కళాకారులు అద్భుత నృత్యాభినయం కావించి ఆహుతులకు నయనానందకరం కావించారు.

## మొదటి రోజునే

# దద్దరిల్లిన ఏపి అసెంబ్లీ

● సభా సంప్రదాయాలు విస్మరిస్తే తీవ్ర చర్యలంటూ స్పీకర్ హెచ్చరిక ● తొడగొట్టి, మీసం తిప్పిన బాలకృష్ణకు ఫస్ట్ వార్నింగ్ ఇచ్చిన స్పీకర్ ● నేటికి సమావేశాలు వాయిదా



స్పీకరు పోడియం వద్ద గందరగోళం సృష్టిస్తున్న టిడిపి ఎంఎల్‌ఎలు

**విజయవాడ,సెప్టెంబరు21, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి అసెంబ్లీ సమావేశాలు గురువారం ఆరంభం నుంచే తీవ్ర ఉద్రిక్తత నడుమ ఆరంభమయ్యాయి. సభలో మీసాలు తిప్పడాలు,తొడలు కొట్టడాలు,రా చూసుకుందామంటూ సవాళ్లు చోటు చేసుకు న్నాయి. గత కొన్ని సమావేశాల్లో అనురిస్తున్న రోటిన్ విధానం,శాసనసభా స్పీకరును అవమానిం చడం అనే వ్యూహాన్ని అమలు పరిచి,ఒక రోజు సస్పెన్షన్‌కు గురయ్యారు.వారిఆందోళనలో పాల్గొన్న అధికార పార్టీ రెబల్ అభ్యర్థులు జతకలిసారు.సభ ప్రారంభంలోనే చంద్రబాబుపై స్కిల్‌స్కామ్ వ్యవహా రంలో అక్రమ అరెస్ట్‌పై వాయిదా తీర్మానాన్ని కోరారు టిడిపి శాసనసభ్యులు.అందుకు స్పీకరు తమ్మినేని సీతారామ్ అంగీకరించలేదు.దీంతో టిడిపి సభ్యులు లేచి నినాదాలు చేస్తుండటంతో శాసన సభా వ్యవహారాల మంత్రి బుగ్గన రాజేంద్రనాధ్ ఈ విషయంలో టిడిపి సభ్యులు ఆందోళన పడాల్సిన అవసరంలేదని. కచ్చితంగా చంద్రబాబు వ్యవహా రాలపై సభలో చర్చ ఉంటుందన్నారు. అయిన ప్పటికి అధికార పార్టీ రెబల్ ఎంఎల్ఏ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి స్పీకరు పోడియం వద్దకు దూసుకుని వెళ్లారు.వాయిదా తీర్మానంపై చర్చ జరగాలంటూ స్పీకరుపై కాగితాలు చింపివేసారు.స్పీకర్ టేబుల్‌పై ఉన్న మైక్, ఇతర వస్తువులన్నింటిని ధ్వంసం చేసారు.స్పీకరు మౌనంగానే ఆయన చేష్టలు గమ నించారు. టిడిపి సభ్యులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్‌లు సభాస్థానంపైకి చేరి స్పీకరుపై తీవ్ర వ్యాఖ్యలు చేసారు.ఇది సరైన చర్య కాదని,చంద్రబాబు బాగోతంపై చర్చపెడాతామంటే గొడవ ఏంటని మరోసారి మంత్రి బుగ్గన వ్యాఖ్యా నించారు.మంత్రి జోగిరమేష్ లేచి కోటంరెడ్డిపై తీవ్ర పదజాలంతో విరుచుకుని పడ్డారు.

తల్లిపాలు తాగి రొమ్ములు గుద్దే నీచుడు కొటంరెడ్డి అని వ్యాఖ్యానించారు.సభలో స్పీకరు పట్ల గౌరవ భావం లేకుండా టిడిపి వ్యవహరిస్తోందన్నారు. ఆయన బిసి కావడం వలనే ఇలా వ్యవహరి స్తోంద న్నారు. టిడిపి నాయకుడు నేరం చేసాడు,చర్చ జరిగితే ఆయన అవినీతి ఒక్కొక్కటిగా బయటపడు తుందన్నారు.నిజాలు ప్రజలకు తెలుస్తాయి,అందుకే సభను టిడిపి అడ్డుకుంటుందన్నారు. జరుగుతున్న తంతుపట్ల స్పీకరు తీవ్ర అసహనం ప్రకటించారు.స్కిల్ స్కామ్‌లో చంద్రబాబు దుర్మార్గం బయటపడుతుందనే శాసనసభా సమావేశాలు జరుగనివ్వడం లేదని మండిపడ్డారు. సిఎం జగన్ ఆదేశాలపై స్పందించిన సభా వ్యవహారాల మంత్రి బుగ్గన స్పీకరుపై అనుచితంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్పీకరును కోరారు.ఈ పరిణామాల నడుమ వారి ముగ్గురిని శాసనసభా సమావేశాలు పూర్తయ్యే వరకు సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకరు తమ్మినేని సీతారామ్ ప్రకటించారు.ఆ క్రమంలో టిడిపి శాసనసభ్యులు,వైకాంగ్రెస్ రెబల్ అభ్యర్ధి ఉండవల్లి శ్రీదేవి స్పీకరు పోడియం చేరి నానా గందరగోళం సృష్టించారు.చంద్రబాబుపై కేసు ఎత్తివేయాలని, ఆయనకు సభాముఖం క్షమాపణలు చెప్పాలని కోరారు.

## సింగరేణి ఉద్యోగులకు రూ.1,450 కోట్లు విడుదల

**హైదరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** సింగరేణి తమ సంస్థల్లో పని చేస్తున్న ఉద్యోగులకు వేతన సవరణ బకాయిల కింద 1,450 కోట్ల రూపాయలను విడుదల చేసింది. ఈ మేరకు ఈ మొత్తాన్ని గురువారం 39,413 మంది ఉద్యోగుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపింది. ఈ నేపథ్యంలో సగటున ఒక్కో ఉద్యోగికి 3.70 లక్షల రూపాయల మేర ప్రయోజనం చేకూరింది. అలాగే త్వరలో దసరా, దీపావళి బోనస్‌ల చెల్లించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించింది.

# పత్తికి గడ్డు కాలం .. వానకాలంలో తగ్గిన సాగు

● నాలుగేళ్లుగా పడిపోతున్న దిగుబడి

● తెగుళ్లు, ప్రకృతి వైపరీత్యాలతో దెబ్బతింటున్న చేలు


**హైదరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త :** తెలంగాణలో పత్తి సాగుకు గడ్డు కాలం ఏర్పడింది. రాష్ట్రంలో వానాకాలం సీజనులో అన్ని పంటల కంటే పత్తి సాగే అగ్ర స్థానంలో ఉండేది. అయితే ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు, భారీ వర్షాల కారణంగా పత్తి సాగు తగ్గిపోయింది. ఇప్పటికే గత నాలుగేళ్లుగా ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్ల వంటి కారణాలతో పత్తి చేలు దెబ్బతిని దిగుబడి భారీగా పడిపోయి రైతులకు నష్టాలు వస్తున్నాయి. మరోపక్క అంతర్జాతీయ మార్కెట్‌లో పత్తికి మంచి ధరలు వస్తున్నా, తోటలు దెబ్బతిని అంతంత మాత్రంగా వస్తున్న దిగుబడితో రైతులకు అంతగా కలసి రావడం లేదు. ఈ నేపథ్యంలో ప్రస్తుత వానాకాలంలో రాష్ట్రం మొత్తం మీద 55 నుండి 60 లక్షల ఎకరాల్లోన పత్తిని సాగు చేయించేలా వ్యవసాయ శాఖ పట్టుదలతో ఉన్నా అది నెరవేరలేదు. పైగా గత ఏడాది కంటే పత్తి సాగు మరింత తగ్గింది. ఈ వానాకాలం సీజనులో తెలంగాణలో కేవలం 45,03,327 ఎకరాల్లో పత్తి సాగైంది. గత ఏడాది 49,96,272 ఎకరాల్లో సాగుకాగా, దాని కంటే ఈ సారి దాదాపు 5 లక్షల ఎకరాలు తగ్గింది. వ్యవసాయ శాఖ లక్ష్యంతో బేరీజు వేసుకుంటే సుమారు 15 లక్షల ఎకరాల వరకూ భారీగా తగ్గుదల నమోదైంది. సాధారణంగా వానా కాలం సీజనులో జూన్ నెలలో పత్తి సాగు మొదలై జూలై నెల చివరి నాటికి విత్తనాలు జల్లడం పూర్తి చేయాల్సి ఉంటుంది. అయితే జూన్, జూలై నెలల్లో అనావృష్టి, అతివృష్టి కారణంగా ఈ నెల వరకూ పత్తిని వేస్తూనే ఉన్నారు. అయినా లక్ష్యం కంటే దాదాపు 15 లక్షల ఎకరాల విస్తీర్ణం తగ్గింది. వర్షా భావ పరిస్థితుల్లో పత్తి విత్తనాలు నాటడం లేటు కాగా, తదుపరి జూలై నెలలో 15 రోజుల పాటు కురిసిన కుండపోత వర్షాలు, భారీ వరదలకు వేసిన పత్తి చేలు సైతం దెబ్బతినగా, ఇప్పుడు విత్తే సమయం కూడా ముగియడంతో రైతాంగంలో ఒకింత గందరగోళం నెలకొంది. కాగా ఈ సీజనులో నాట్లు వేసిన రైతులకు గత నెలలో కురిసిన వర్షాలతో మరోసారి విత్తనాలను నాటాల్సిన దుస్థితి నెలకొంది. ఈ వానాకాలం సీజను ప్రారంభంలో జూన్ మొదటి వారంలో వర్షా భావ పరిస్థితుల్లో బోరుబావులు, చెరువులు, కుంలు, సాగు నీటి వనరుల పరిధిలో వివిధ జిల్లాల్లో పలువురు రైతులు పత్తి వ్రితనాలను నాటారు. అయితే జూన్ చివరి వారం నుండి జూలై మొదటి వారం వర్షాలు లేక ఉష్ణోగ్రతలు భారీగా నమోదు కావడంతో పత్తి మొలకలు, చేలు సైతం ఎండిపోయాయి. తదుపరి జూలై నెలలో అడపాదడపా కురిసిన వర్షాలతో మళ్లీ పలువురు రైతులు పత్తి విత్తులు నాటారు. అయితే జూలై రెండో వారం నుండి మళ్లీ వర్షాలు కురవడంతో రైతులు రెండోసారి మళ్లీ పత్తి విత్తనాలను నాటారు. మళ్లీ వారం రోజుల పాటు రాష్ట్రంలో భారీగా కురిసిన వర్షాలకు మరోసారి రైతులకు పెద్ద చిక్కు ఏర్పడింది. ఈ భారీ వర్షాలకు రెండోసారి నాటిన విత్తనాలు, మొలకెత్తిన పంట పూర్తిగా నీటి పాలుకావడంతో పాటు, ఇసుక, బురద మేటలు వేసి పెద్ద ఎత్తున పత్తి చేలు దెబ్బతిన్నాయి. విత్తిన, మొలక దశలో ఉన్న వివిధ రకాల పంటలు నీటిలో నానిపోయాయి. మొలక దశలో ఉన్న సమయంలో కుండపోత వర్షాలతో పత్తి పంటలో వరద నీరు నిలిచిపోయింది. పత్తి పైర్లు ప్రస్తుతం చిన్న మొక్కల దశలో ఉండలంతో ఎక్కువ రోజులు నీటిలో మునిగి ఉన్న కారణంగా అధిక తేమను తట్టుకోలేక అవి చనిపోయాయి. అచోట్ల ఇసుకు మేటలు వేసి వేసిన పత్తి పూర్తిగా నాశనం అయింది. అలాగే అధిక తేమకు తెళ్లు వ్యాపిస్తున్నాయని రైతులు వాపోతున్నారు. ఈవిధంగా రాష్ట్రంలోని ఆదిలాబాద్, వరంగల్, నిర్మల్, నిజామాబాద్, మెదక్, సంగారెడ్డి, కరీంనగర్, పెద్దపల్లి, ఆసిఫాబాద్, సిరిసిల్లా, జగిత్యాల, మంచిర్యాల తదితర జిల్లాల్లో దాదాపు 8 లక్షల ఎకరాల వరకూ పత్తి పంట దెబ్బతింది. ఒక్కో ఎకరానికి ఇప్పటి వరకూ రైతులు దాదాపు 10 వేల రూపాయల నుండి 18 వేల రూపాయల వరకూ పెట్టుబడి పెట్టారు. వర్షాలు తగ్గాక దక్కిదున్ని వేయాలంటే కనీసం 10 రోజులకు పైగా సమయం పట్టింది. ఈ నేపథ్యంలో ఈ వానాకాలంలో పత్తి దిగుబడి భారీగా తగ్గే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు. కాగా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారుల వివరాల ప్రకారం మూడేళ్లుగా రాష్ట్రంలో పత్తి సాగు పరిస్థితి పరిశీలిస్తే అధిక వర్షాలు, వరద ముంపునకు గురికావడం, గులాబీ రంగు పురుగు ప్రభావం తదితర కారణాల వల్ల దిగుబడి దారుణంగా పడిపోయింది. ఎకరానికి సాధారణంగా సగటున 10 క్వింటాళ్లు రావాల్సి ఉండగా, గత వానాకాలం సీజనులో 5 క్వింటాళ్లు కూడా రాలేదని అధికారులు లెక్క తేల్చారు. 2022-23లో 33 లక్షల బేళ్ల పత్తి దిగుబడి కాగా, 2021-22 వానాకాలం సీజనులో రాష్ట్ర వ్యాప్తంగా 36 లక్షల బేళ్ల పత్తి దిగుబడి అయ్యింది. ఒక బేలుకు 5.50 క్వింటాళ్లు చొప్పున మొత్తం 1.98 కోట్ల క్వింటాళ్ల పత్తి ఉత్పత్తి అయ్యింది. అదే 2020-21 వానాకాలంలో 45 లక్షల బేళ్లు, 2019-20 వానాకాలంలో 55 లక్షల బేళ్ల పత్తి ఉత్పత్తి అయ్యింది. ఈ విధంగా తెలంగాణలో గత మూడేళ్లుగా పత్తి దిగుబడి తగ్గుతుండడం విశేషం.



# శర్వాకు జోడీగా కృతిశెట్టి

## కృతికి బర్త్‌డే విషెస్ తెలియజేసిన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ

టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థల్లో ఒకటైన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వరుస సక్సెస్‌ఫుల్ చిత్రాలను నిరి ్మస్తోంది.. ఈసంస్థ నిర్మిస్తున్న చిత్రాల్లో శర్వానంద్ 35వ సినిమాఒకటి.. భలే మంచి రోజు , శమంతకమణి, దేవ్ దాస్,హీరో వంటి చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న శ్రీరామ్ ఆదిత్య ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తు న్నారు..



మొదటి చిత్రం ఉప్పెనతోనే స్టార్ హీరోయిన్‌గా ఎదిగిన కృతిశెట్టి ఈచిత్రంలో శర్వానంద్35వ సినిమా ఒకటి.. భలే మంచి రోజు, శమంతకమణి, దేవ్ దాస్, హీరో వంటి చిత్రాలతో మంచి గుర్తింపు పొందిన శ్రీరామ్ ఆదిత్య ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తునానరు.. మొదటి చిత్రం ఉప్పెన తోనే స్టార్ హీరోయిన్‌గా ఎదిగిన కృతిశెట్టి ఈచిత్రంలో శర్వా నంద్‌కు జోడీగా నటిస్తోంది.. తాజాగా ఆమెపుట్టినరోజు సందర్భంగా ఆమెకు శుభా కాంక్షలు చెబుతూ స్పెషల్ వీడియోను రిలీజ్ చేశారు. ఈ వీడియోలో కృతిశెట్టి అందంగా ,క్యూట్‌గా కన్పిస్తూ అందరినీ ఆకట్టుకుంటోంది.. ప్రస్తుతం ఈచిత్రం షూటింగ్ వేరవేగంగా జరుగుతోంది.. ఒక షెడ్యూల్ మినహా మిగతా షూటింగ్ మొత్తం పూర్తయింది.. అక్టోబర్ నుంచి ప్రచార కార్య క్రమాలు వేగం పెంచనున్నారు.. ఇంట్రెస్టింగ్ పాత్రలో శర్వానంద్ ఈచిత్రంలో కన్పించనున్నారు.. హేషమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నారు.

# మనసులను గెల్చుకునే ...'మట్టికథ'

అజయ వేద్, మాయ, కనకవ్వ, దయానంద్‌రెడ్డి, బలగం సుధాకర్‌రెడ్డి ప్రధానపాత్రల్లో నటించిన అసినిమా మట్టికథ.. ఈచిత్రాన్నిమైక్ మైవీస్ బ్యానర్‌పై అప్పిరెడ్డి నిర్మిస్తున్నారు.. సహనిర్మాత సతీష్ మంజీర , పవన్ కడియాల దర్శకత్వం వహించారు. మట్టి కథ సినిమా ఇండో ఫ్రెంచ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో మూడు కేటగిరీల్లో అవార్డులతోపాటు 9 అంతర్జాతీయ ఫిల్మ్‌ఫెస్టివల్స్ లో అవార్డులను గెల్చుకుంది.. చరిత్ర సృష్టించిఆంది.. ఈమూవీ ఈనెల 22న థియేటర్లలో విడుదల



కానుంది.. ఈసందర భంగాహైదరాబాద్‌లో స్పెషల్ ప్రివ్యూను ఏర్పాటు చేశారు. హీరో అజయ్ వేద్ మాట్లాడారు.. మట్టి కథకు వస్తున్న స్పందన చూస్తేటే చాలా సంతోష ంగాఉందన్నారు. మా మూవీకి సంబంధించిన ఏ చిన్న వీడియోలు అయినా వైరల్ అవుతున్నాయని అన్నారు. ఇపుడు థియేటర్లదాకా రావటం హ్యాపీగాఉందన్నారు. ఈనెల 22న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నామని అన్నారు. ఈచిత్రం కచ్చితంగా అందరికీ నచ్చితీరుతుందన్నారు.కార్యక్రమంలో దర్శకుడ పవన్ కడి యాల,రుచిత, నటుడు అక్షయ్, యాక్టర్ రాజు ఆలూరి, నిర్మాత అప్పిరెడ్డి మాట్లాడారు.

# 'నరకాసుర' లిరికల్ సాంగ్

పలాస ఫేమ్ రక్షిత్ అట్లూరి హీరోగా నటిస్తున్న సినిమా నరకాసుర.. అపర్ణ జనార్ధన్, సంకీర్తన విపిన్ హీరోయిన్లుగా కన్పించబోతున్నారు. ఈసినిమాను సుముఖ క్రియేషన్స్ ఐడియల్ ఫిలిం మేకర్స్ బ్యానర్స్‌పై డాక్టర్ అజ్జా శ్రీనివాస్ నిర్మిస్తున్నారు. సెబాస్టియన్ నోవా అకోస్టా జూనియర్ దర్శకత్వం వహిస్తున్నారు. త్వరలో తెలుగుతోపాటు హిందీ, తమిళ, మలయాళ,కన్నడ భాషల్లో



ఈచిత్రం విడుదల కానుంది.. తాజాగా నరకాసుర చిత్రం నుంచి నిన్ను వదిలి.. అనే లిరికల్ సాంగ్‌ను స్టార్ డైరెక్టర్ అనిల్ రావిపూడి విడుదల చేశారు. పాట చాలా బాగుందన్న ఆయన మూవీ టీమ్‌కు ఆల్‌దిబెస్ట్ తెలిపారు. శ్రీరామ్ తపస్వి సాహిత్యం అందించారు. ప్రేమలోని ఎమోషన్ బాండింగ్ చూపిస్తూ సాగుతుందీ పాట... అందమైన ఈ పాటను అంతే ఆనందంగా పిక్చరైజ్ చేసినట్టు లిరికల్ సాంగ్‌లోని విజువల్స్ ద్వారా తెలుస్తోంది..

# పెద్దహిట్ అవ్వాలని కోరుకుంటున్నా

సంతోష్ శోభన్, ఫల్గుణి ఖన్నా హీరో,హీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం జోరుగా హుషారుగా షికారు పోదమ.. స్టోరీ క్యాట్ ఎంటర్‌టైన్‌మెంట్‌స, ఎస్ఒరిజినల్స్ అసోసియేషన్ విత్ ఎంఆర్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై సుభాష్‌చంద్ర దర్శకత్వంలో ప్రవీణ్ నంబారు, సృజన ఎరబోలు



నిర్మిస్తున్నారు. తాజాగా మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు. ముఖ్యఅతిథిగా ప్రముఖ దర్శకుడు క్రిష్ పాల్గొని పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈచిత్రం పెద్దహిట్ అవ్వాలని కోరుకుంటున్నానని టీంకు ఆల్‌దిబెస్ట్ విషెస్ తెలిపారు. కార్యక్రమంలో నిర్మాత ప్రవీణ్, దర్శకుడు సుభాష్ చంద్ర, హీరో సంతోష్‌శోభన్, హీరోయిన్ ఫల్గుణి, కెమెరామెన్ సాయిసంతోష్, మ్యూజిక్ డైరెక్టర్ నాగవంశీ తదితరులు మాట్లాడారు.




# సూర్యతేజ 'భరతనాట్యం'

పాపులర్ పబ్లిసిటీ డిజైనర్ ధని ఏలే తనయుడు సూర్యతేజ ఏలే, తన తొలి సినిమా దొరసాని తో ప్రశంసలు అందుకున్న కెవిఆర్ మహేంద్ర దర్శకత్వం వహిస్తున్న చిత్రంతో హీరోగా పరిచయం అవుతున్నారు. సూర్యతేజ హీరోగా నటించటమేకాకుండా దర్శకుడు కెవిఆర్ మహేంద్రతో కలిసి కథ, స్క్రీన్‌ప్లే, డైలాగులు కూడ రాశారు.. పీఆర్ ఫిల్మ్స్ బ్యానర్‌పై పాయల్ సరాఫ్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. మీనాక్షి గోస్వామి హీరోయిన్‌గా నటిస్తోంది. మేకర్స్ తాజాగా



గురువారం టైటిల్,ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. చిత్రానికి భరతనాట్యం అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. ఫస్ట్‌లుక్ పోస్టర్ యూనిక్‌గా డిజైన్ చేశారు.. క్రైమ్ కామెడీగా రూపొందుతోంది.. పోస్టర్‌లో సూర్యతేజ షేడ్స్‌తో ట్రెండీ, స్టైలిష్‌ఆ కన్పిస్తున్నారు. అతన్ని పూలతీగ చుట్టుకోటం ఆసక్తికరంగా మారిం ది.. పోస్టర్ ప్లజెంట్ బ్యాక్‌డ్రాప్‌లో ఉంది.. మీనాక్షిగోస్వామి, వైవా హర్ష, హర్షవర్ధన్, అజయ్ ఘోష్, సలీం ఫేకు,టెంపర్ వంశీని కూడ పోస్టర్‌లో చూడవచ్చు.. చాలా మంది ప్రముఖ హాస్యనటులు నటిస్తున్నారు.. హిలేరియస్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందని తెలుస్తోంది. భరతనాట్యానికి సినిమాకు కనెక్ట్ ఉంటుందని తెలిసింది.. షూటింగ్ పూర్తిచేసుకుని పోస్ట్‌ప్రొడక్షన్ పనుల్లో ఉంది.. వివేక్‌సాగర్ సంగీతం అందిస్తున్నారు.

# భావోద్వేగాలతో కూడిన ఓ అందమైన ప్రయాణం

కన్నడలో ఘన విజయం సాధించిన సప్త సాగర దాచే ఎల్లో చిత్రాన్ని సప్తసాగరాలు దాటి పేరుతో టాలీవుడ్ సంస్థ పీపుల్‌మీడియా ఫ్యాక్టరీ తెలుగు ప్రేక్షకులకు అందిస్తోంది.. రక్షిత్‌శెట్టి హీరోగా నటిస్తూ నిర్మించిన చిత్రమిది.. హేమంత్‌ఎంరావు దర్శకత్వం వహించారు. రుక్మిణీ వసంత్ హీరోయిన్‌గా నటించింది. ఈనెల 22న ఈచిత్రం విడుదల కానుంది. ఈనేపథ్యంలో హీరో



రక్షితశెట్టి మీడియాతో మాట్లాడారు. ఆయన మాట ల్లోనే... దర్శకుడు హేమంత్‌తో ఇది నాకు రెండో సినిమా. తన మొదటి సినిమాలో నేను నటించాను.. తన రెండో సినిమా కూడ నాతో చేయాలని అనుకున్నారు.. కానీ అపట్లో కుదరలేదు. ఇపుడు మూడో సినిమాకు కుదిరింది.. దర్శకుడిగా ఆయనది ఒక విభిన్నమైన శైలి. ఈచిత్రాన్నిమొదట రెండు భాగాలుగా అని అనుకో లేదు.. అయితే షూటింగ్ సమయంలో ప్రధాన పాత్రలు మను–ప్రియ మధ్య కెమిస్ట్రీ చూసి హేమంత్ రెండు భాగాలుగా చెప్పాలని అనుకు న్నారు.. ఆయనకు ఏం చేయాలిఅనేది క్లారిటీ ఉంటుంది.. కొంత భాగం షూటింగ్ అయ్యాక రెండు భాగాలుగా విడుదల చేయాలని ఆయన భావించారు. 2010లో జరిగే కథ ఇది.. క్యాసెట్లతో ముడిపడి ఉంటుంది.. గత దశాబ్దంలో నటుడిగా బలమైన ఉనికిని ఏర్పరచుకోవటానికి నేను దర్శకత్వం వహించటం మానుకున్నాను.. ఇపుడు నేను కథల సంపదను పోగుచేసుకుని దర్శకత్వం , రచనకు తిరిగిరావాలని ప్లాన్‌చేస్తు న్నాను.. పీపుల్‌మీడియా ఫ్యాక్టరీకి చెందిన దివ్య నాకు చాలా కాలంగా తెలుసు.. నటుడిగా స్ట్రైట్ తెలుగు సినిమా చేయటానికి సిద్ధంగా ఉన్నాను.. కానీ చిత్రనిర్మాతగా, నాకు తెలుగు భాషపై దాని సాహిత్యం, జానపదాలపై లోతైన అవగాహన అవసరమని నేను నమ్ముతున్నాను.. ఈచిత్రానికి సంబంధించి క్లైమాక్స్‌కు దారితీసేసన్నివేశాలు హేమంత్ కథనంలో ఒక అద్భుతమైన సందర్భం.. నా క్యారెక్టర్‌లో లైనమై, నేరేషన్‌లో ఎమోషనల్‌గా పయనించాను.

# అక్కినేని పాన్‌ఇండియా అవార్డులు

## 10 రాష్ట్రాలకు చెందిన సినీ,సామాజిక ప్రముఖులకు ఘనసత్కారం

దివంగత అక్కినేని నాగేశ్వరరావు శతజయంతిని పురస్కరించుకుని ఎఫ్‌టిపిసి ఇండియా, తెలుగు సినిమా వేదిక సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన ఏఎన్నార్ సెంటినరీ పాన్‌ఇండియా అవార్డుల వేడుక ప్రసాద్ ల్యాబ్స్‌లో వైభవంగా జరిగింది.. సీనియర్ నటుడు మురళీమోహన్, నిర్మాతలు రమేష్ ప్రసాద్, దామోదర్ ప్రసాద్, తమ్మారెడ్డి భరద్వాజ, వైవిఎస్ చౌదరి, ప్రసన్నకుమార్, సామాజికవేత్త



వరలక్ష్మి ,ఫిట్నెస్ ట్రైనర్ అను ప్రసాద్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.. ఈవేడుకలో సినీ సామాజిక వర్గాలకు చెందిన వారిని ఘనంగా సత్కరించారు.. సంస్థ వ్యవస్థాపకుడు చైతన్య జంగా, వీస్ విజయ్‌వర్మ పాకలపాటి వివిధ రంగాలకు చెందిన ఇంతమందిని ఒక్క చోటకు చేర్చి సత్కరించటం అభినందనీయమని మురళీమోహన్ అన్నారు.. నిత్య విద్యార్థిగా ఉండే ఆయన తత్వం ఎంతో ఆదర్శప్రాయమని తమ్మారెడ్డి అన్నారు.. దామోదరప్రసాద్ మాట్లాడుతూ, మా అందరికీ ఆయన ఓ టీచర్‌లాంటి వారని అన్నారు. సినిమా పరంగా కుటుంబ పరంగా ఆయనతో తమ సాన్నిహిత్యం ఎంతో మధురమైందని రమేష్ ప్రసాద్ అన్నారు. చైతన్య జంగా మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా మరోసారి ఆయన్ని స్మరించుకునేలా చేయాలనేఉద్దేశ్యంతో 10 రాష్ట్రాలకు చెందిన ప్రముఖులను సత్కరించుకునే ఈకార్యక్రమాన్నిచేపట్టామని అన్నారు.. తెలుగు సినిమా వేదిక అధ్యక్షుడు వీస్ విజయ్ వర్మ పాకలపాటి, తదితరులు మాట్లాడారు.

# అమ్మమ్మ పాత్రలూ చేస్తాను..అయితే..

హీరో విరాట్ కర్మ హీరోగా శ్రీకాంత్‌అడ్డాల దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం పెదకాపు–1. ద్వారకా క్రియేషన్స్ పై మిర్యాల రవీందర్‌రెడ్డి నిర్మించిన ఈచిత్రానిన ప్రతిష్టాత్మకంగా రూపొంది స్తున్నారు. ఈచిత్రం ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వస్తోంది.. సెప్టెంబర్ 29న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసందర్భంగా ఈచిత్రంలో కీలకపాత్రలో నటించిన అనసూయ భరద్వాజ్ మీడియాతో మాట్లాడారు. ఆమె మాటల్లోనే.. ఈచిత్రంలో చాలా ముఖ్యమైన పాత్రలో



కన్పిస్తాను.. ఇపుడే ఆ పాత్ర పేరు, స్వభావం గురించి పూర్తిగా చెప్పకూడదు.. ప్రేక్షకులు పెదకాపుతో కచ్చితంగా కనెక్ట్ అవుతారు.. సినిమాచూసిన తర్వాత నా పాత్ర ఇంకా ఇంపాక్ట్‌ఫుల్‌గా ఉంటుంది.. ఇందులో నాపేరు నాకు చాలా కొత్తగా అన్పించింది.. సినిమా విడుదల తర్వాత అందరూ ఆ పేరుతోనే పిలుస్తారనే నమ్మకం ఉంది. రంగస్థలం తర్వాత నన్ను రంగమ్మత్తగా ఎక్కువగా గుర్తుపెట్టుకున్నారు. ఆ పాత్ర ఒక బారసెట్ చేసింది.. అయితే నేను మాత్రం విభిన్నమైన పాత్రలు చేయ టానికి నా వంతుగా ప్రయత్నిస్తున్నాను.. విమానం లో సుమతి పాత్రలో విభిన్నంగా కన్పిం చాను.. ఇపుడు పెదకాపులోచేసిన పాత్ర కూడ చాలా బలంగా, వైవిధ్యంగా ఉంటుంది.. పెదకాపు చాలా రాఫిల్మ్.. నా పాత్రలోకొన్ని బోల్డ్ డైలాగులు కూడ ఉన్నా యి. శ్రీకాంత్‌గారు ఇందు లో నటించటం బిగ్ సర్‌ప్రైజ్.. నిజంగా ఆయన నటిస్తున్నారని మొదట్లో తెలియదు.. శ్రీకాంత్ గారు చాలా ఈజ్‌తో ఆ పాత్రనుచేశారు. ప్రేక్షకులు కూడ సర్‌ప్రైజ్ అవుతారు.. ఈచిత్రంలో ప్రతి పాత్రను చాలా జాగ్రత్తగా ప్రత్యేకంగా డిజైన్ చేశారు.

ప్రతి పాత్రకు ఒక మేకోవర్ ఉంది.. ఈసినిమా చాలా మంచి అనుభవం.. విరాట్ కర్ణ ఈచిత్రం కోసం చాలా కష్టపడ్డాడు.. షూటింగ్‌లో చాలా దెబ్బలు కూడతగిలాయి.. తనది చాలా మంచి మనస్తత్వం.. ఇందులో ప్రతిపాత్ర ఫెరోషియస్‌గా ఉంటుంది. ద్వారకా క్రియేషన్స్ నాకు ఇష్టమైన సంస్థల్లో ఒకటి.. మిర్యాల రవీంద్రరెడ్డిగారు ఎక్కడా రాజీప డకుండా అత్యున్నత ప్రొడక్షన్ వాల్యూస్‌తో ఈచిత్రాన్ని భారీగా నిర్మించారు.. అన్నిరకాల పాత్రలు చేస్తాను. అమ్మమ్మ పాత్ర కూడ చేస్తాను. అయితే ఆపాత్ర చూసిన తర్వాత అమ్మమ్మగురించి మాట్లాడుకునేలా ఉండాలి.

# సుహాస్ 'కేబుల్‌రెడ్డి' ఫస్ట్‌లుక్

వరుస విజయాలతో దూసుకుపోతున్న వెరీ టాలెంటెడ్ సుహాస్ తన చిత్రాల ఎంపికతో సర్‌ప్రైజ్ చేస్తున్నారు.. కెరీర్ ప్రారంభం నుంచి యూనిక్ కథలను ఎంచుకుంటున్నారు.. ప్రస్తుతం సుహాస్ చేస్తున్న చిత్రం కేబుల్‌రెడ్డి.



ఈచిత్రానికి శ్రీధర్‌రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. ఫ్యాన్ మేడ్ ఫిలింస్ బ్యానర్‌పై బాలు వల్లు, ఫణి ఆచార్య, మణికంఠ జెఎస్ నిర్మిస్తు న్నారు.. ఇపుడు విడుదలైన ఈసినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో సుహాస్‌ని కేబుల్‌రెడ్డిగా టైటిల్ రోల్‌లో ప్రజెంట్ చేసింద. టైటిల్ ఫస్ట్‌లుక్ పోస్టర్ సుహాస్ కేబుల్ డిష్ ఓనర్‌గా నటిస్తున్నట్టు తెలు స్తోంది. పోస్టర్‌లో 2000 శకం ప్రారంభం లో వాడిన చాలా పోర్ట బుల్ టివిలు కన్పిస్తునానయి.. ఈసినిమాలో సుహాస్‌కుజోడీగా షాలిని కొండేపూడి నటిస్తోంది... స్మరణ్‌సాయి సంగీతం అందిసు _న్నారు.. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జరుగుతోంది.

# 'నీ వెంటే నేను..అంటున్న 'సినీబజార్'

ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు హీరోహీరోయిన్లుగా పరిచయం అవుతున్న విభిన్న ప్రేమకథాచిత్రం నీ వెంటే నేను.. శ్రీవెంకట సుబ్బలక్ష్మి మూవీస్ పతా కంపై అన్వర్ దర్శకత్వంలో వెంట్రావు మోటుపల్లి నిర్మిస్తున్న ఈచిత్రంతో బాలు, స్నేహ హీరోహీరో యిన్లుగా పరిచయం అవుతున్నారు. వీరిద్దరూ స్వతహాగా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు కావటం విశేషం.. ప్రేమలోని కొత్త కోణాన్ని ఆవిష్కరిస్తూ క్లీన్ లవబుల్ ఎంటరటైనర్‌గా రూపొందిన చిత్రం సినీబజార్.. అనే డిజిటల్ థియేటర్‌లో అక్టోబర్ 6న ప్రపంచ వ్యాప్తంగా 177 దేశాల్లో విడుదల కానుంది.. ఈసందర్భాన్ని పురస్కరించుకుని హైదరా



బాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో యూనిట్ మీడియాతో మాట్లాడింది.. నిర్మాత వెంకట్రావు, హీరో బాలు, హీరోయిన్ స్నేహ, సినీబజార్ అధినేత రత్నపురి వెంకటేష్ భాస్కర్ పాల్గొ న్నారు. నిత్యానా యుడు వ్యాఖ్యాతగా వ్యవహరిం చారు. వెంకటేష్ భాస్కర్ మాట్లా డుతూ, నీ వెంటే నేను. చిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తుం డటం చాలా హ్యాపీగా ఉందన్నారు. క్లీన్ ఎంటర్‌టైనర్ తో పరిచయం అవుతుండటంపట్ల హీరో బాలు, హీరోయిన్ స్నేహ సంతోషం వ్యక్తం చేశారు. వెంకట్రావు, గణేష్ ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు.



# మతసామరస్యానికి ప్రతీకగా..

**నేడు ఊరూరా గణపయ్య విగ్రహాలు కొలువుదీరతాయి. వాటి తయారీలో మహిళలూ పాలు పంచుకోవడం చూస్తున్నాం అయితే కర్ణాటకలో ఓ ముస్లిం మహిళ వినాయకులను తీర్చిదిద్దుతూ మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తోంది.**

సుమన్ హావేరిది పేదకుటుంబం. పెరిగిందేమో కర్ణాటకలోని హంగల్. పెళ్లయ్యాక బతుకుదెరువు కోసం వీళ్ల కుటుంబం హుబ్బళ్లికి మారింది. భర్తకు సాయంగా ఉండటం కోసం ఏదైనా పనిలో కుదురుకోవాలి. అనుకుంటున్న తనకు గణపతి విగ్రహాలు తయారుచేసే చోట అవకాశమొచ్చింది. మొదట నేను చేయనన్నా. హిందూ దేవుళ్లను తయారు చేయడానికి సంకోచించి కాదు. నాకు దానిపై పూర్తి అవగాహన లేదన్న భయం. శిక్షణ ఇస్తామన్నాక సరేనన్నా. తొలిరోజుల్లో అందరూ విచిత్రంగా చూసినా నేను పట్టించుకునే దాన్ని కాదు. ఎంత సేపూ నా దృష్టి అందమైన దేవుని ప్రతిమను తీర్చిదిద్దడంపైనే ! రోజుకు 1-2 బొమ్మలను స్వయంగా చేస్తా. ఇతరుల వాటికీ రంగులను అద్ది, అందంగా ఎలా మలచాలా అని ఆలోచిస్తా. అందరూ బాగుందని ప్రశంసిస్తోంటే ఆనందమేస్తుంది. మతాలు వేరైనా మనమంతా ఒకటే అని చాటడమే నా ఉద్దేశమనే సుమన్ నాలుగేళ్లుగా వినాయక విగ్రహాలను తయారు చేస్తోంది. అన్నట్టూ ఈమె బృందం రూపొందించేది మట్టి విగ్రహాలు. వాటిని తీర్చిదిద్దడానికి సహజ రంగులనే వాడతారట. దీనికోసం పోరుబందర్ నుంచి మట్టి తెప్పించుకుంటారు. 'గణపతి పూజంటేనే ప్రకృతి హితం, స్థాయి, లింగ భేదాల్లేకుండా అందరూ కలిసి చేసుకునేదని అర్థం. ఆ రెంటినీ మేం పాటిస్తున్నా'మని గర్వంగా చెబుతోందీమె. వీళ్ల తయారు చేసే విగ్రహాలు దేశం మొత్తానికీ పంపిణీ అవుతున్నాయి. ❑

# చట్టసభల్లో మగువ పాగా!





సృష్టికి మూలం ఆమె. కానీ రాజకీయ యవనికపై చరిత్ర సృష్టించడానికి ఆమెకు మూడు దశాబ్దాలు పట్టింది. అవనిని అమ్మగా భావించే ఈ దేశంలో ఇంతి పాత్ర కొంతే. ఎలాగైతేనేం ఎట్టకేలకు ప్రజా సేవలో ఆమెకు మరింత ప్రాతినిధ్యం కట్టబెట్టే చట్టానికి ముందడుగు పడింది. అమ్మగా ఇంటిని చక్కబెట్టిన ఆమెకు పాలనలోనూ విస్తృతావకాశాలు కల్పిస్తే దేశమూ బాగుపడుతుంది. పాశ్చాత్య దేశాల చట్టసభల్లో ఏనాడో పాగా వేసిన మగువ అక్కడి రాజకీయాల్లో తెగువ చూపించిన సందర్భాలు అనేకం.

దేశంలోని మెజారిటీ పార్టీల మద్దతున్నప్పటికీ, చట్టసభల్లో మహిళలకు 33 శాతం సీట్లు ఇవ్వడానికి ఉద్దేశించిన ఈ బిల్లు 27 ఏళ్లగా ఎదురు చూస్తూనే ఉంది. ఇది అమలయితే ప్రపంచ వ్యాప్తంగా చట్టసభల్లో స్త్రీలకు రిజర్వేషన్ కల్పిస్తోన్న 64 దేశాల్లో భారత ఒకటిగా నిలబడనుంది.

1951-2009 మధ్య లోకసభలో మహిళా సభ్యుల సంఖ్య రెండంకెల శాతాన్ని దాటలేదు. ఆ తర్వాతే ఇది 10 శాతానికి చేరుకుంది ఆపైనా.. మందకొడిగానే ఉంది.

గతేడాది వరల్డ్ ఎకనామిక్ ఫోరంవిడుదల చేసిన గ్లోబల్ జెండర్ గ్యాప్ రిపోర్ట్ జాబితాలో మొత్తం 146 దేశాలకుగానూ భారత్ 135వ స్థానంలో ఉండటం లింగ అసమానతకు నిదర్శనం.

దేశ రాజకీయ చరిత్రలో మహిళల్లో ఒక ప్రధాని (ఇందిరాగాంధీ), ఇద్దరు రాష్ట్రపతులు (ప్రతిభాపాటిల్, ద్రౌపది ముర్ము) మాత్రమే ఉన్నారు. 15మంది మహిళలు ముఖ్యమంత్రులయ్యారు. మమతాబెనర్జీ (పశ్చిబంగ), షీలాదీక్షిత్ (ఢిల్లీ), జయలలిత (తమిళనాడు) అత్యధిక కాలం పాలించిన ముఖ్యమంత్రులు. 17 రాష్ట్రాల్లో ఇంతవరకూ సారథ్యం వహించలేదు.

సామాజికంగా వెనుకబడిన వారికి స్వాతంత్ర్యానంతరం రిజర్వేషన్ల రూపంలో కొత్త అవకాశాలు వస్తే భారతీయ మహిళలు మాత్రం ఉన్న రిజర్వేషన్లను కోల్పోయారు. అదెలాగంటే, 1935-భారత ప్రభుత్వ చట్టం రాష్ట్రాల చట్టసభల్లో 41 సీట్లు, సెంట్రల్ లెజిస్లేచర్‌లో పరిమిత సీట్లను మతాల వారీగా వివాహిత మహిళలకు కేటాయించింది. అయితే, ఈ అవకాశం స్త్రీలను స్వాతంత్రోద్యమం నుంచి దూరం చేయడానికి బ్రిటిషర్లు చేసిన కుట్రగా భావించిన మహిళాసంఘాలు దీన్ని వ్యతిరేకించాయి. అప్పటి పెద్దల సభ లక్ష్యం 'భారత మహిళలకు కావాల్సింది సమానత్వమే తప్ప రిజర్వేషన్లు కాదంటూ పూర్తిణ బెనర్జీ, సరోజిని నాయకుడు, రేణుకా రేలు వాదించారు. అందుకే స్వాతంత్ర్యానంతరం జరిగిన రాజ్యాంగ నిర్మాణంలో దీన్ని పరిగణనలోకి తీసుకోలేదు.

**మన దేశంలో ఇలా...** ప్రస్తుతం లోక్‌సభ 543 మంది సభ్యులుంటే మహిళాఎంపీల సంఖ్య 82 మాత్రమే! త్రిపుర అసెంబ్లీలో అత్యధికంగా 15% మంది ఉంటే మిజోరంలో ఒక్క మహిళా ఎమ్మెల్యే కూడా లేరు. ఇక, ఈ మహిళా రిజర్వేషన్ బిల్లుతో అన్ని రాష్ట్రాల్లోనూ సమీకరణాలు మారు నున్నాయి. లోక్‌సభలో 181 సీట్లు స్త్రీలకే దక్కుతాయి. తెలుగు రాష్ట్రాల్లో.. తెలంగాణ అసెంబ్లీలో 119 సీట్లకు 40, ఏపిలో 175 సీట్లకు 58 అతివలకే కేటాయించాల్సి వస్తుంది.



యూఎన్‌విమెన్ రిపోర్టు ప్రకారం ప్రస్తుతం ప్రపంచ రాజకీయ వేదికపై మహిళల శాతం 24.3గా ఉంటే, అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో ఇది 15 శాతమే. సౌదీ అరేబియా వంటి ఇస్లామిక్ దేశాల్లో మాత్రం ఈ పర్సెంటేజ్ మెరుగ్గా ఉండటం విశేషం. మన పొరుగునున్న బంగ్లాదేశ్, పాకిస్థాన్ సహా 30 దేశాలు అతివలకు గరిష్ఠ పాలనావకాశాలు కల్పించడానికి ప్రత్యేక చట్టాలను రూపొం దించుకున్నాయి. ఫ్రాన్స్, ఇటలీ, అర్జెంటీనా వంటి 70 దేశాలు ప్రత్యేక కోటా అమలు చేస్తున్నాయి. ❑



# ఇంగువతో అందం..

**ఇంగువ వంటల్లో వాడే మంచి సుగంధ ద్రవ్యం ఇది. ఆసఫోటిడా అని కూడా దీన్ని పిలుస్తారు.** మన దేశీ వంటకాల్లో ఇంగువని చాలా విరివిగా వాడుతుంటాం. దీనిలోని సహజ లక్షణాలు అనేక వ్యాధులను నయం చేయడానికి శక్తివంతంగా పనిచేస్తాయి. ఇంగువను పూరాతన కాలం నుంచి అజీర్తికి ఇంటివైద్యంగా ఉపయోగిస్తున్నారన్న విషయం తెలిసిందే. అయితే ఇంగువను చర్మ సంరక్షణలోనూ ఉపయోగిస్తారన్న విషయం మీకు తెలుసా? మృతకణాలు తొలగించి ముఖం కాంతివంతంగా మారడానికి ఇంగువ ఉపయోగిస్తారు.

◆ రెండు స్పూన్ల ముల్తానీ మట్టిలో స్పూను తేనె, చిటికెడు ఇంగువ, స్పూను రోజ్‌వాటర్ వేసి చక్కగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి పూతలా వేసి ఇరవై నిమిషాలపాటు ఆరబెట్టాలి. తరువాత చల్లని నీటితో కడిగేయాలి. ఈప్యాక్‌ను వారంలో రెండుసార్లు వేయడం వల్ల మొటిమలు, నల్లమచ్చలు, ముడతలు పోతాయి. చర్మం పొడిబారడం తగ్గ ముఖం పట్టి కాంతిమంతమవుతుంది.

◆. తేనె ఇంగువ సూపర్ కాంబినేషన్. ఈ రెండింటిలోనూ యాంటీబాక్టీరియల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. దీన్ని క్లెన్సర్‌గా ఉపయోగించడం వల్ల ముఖంపై ఉన్న ఆక్టీరియాను తొలగించవచ్చు.

ఈ ఫేస్‌ప్యాక్ వల్ల చర్మంపై ముడతలు, మచ్చలు తగ్గి యవ్వనంగా కనిపిస్తారు. ❑

# పరిష్కరించుకునే నేర్పు కావాలి !

**భార్యాభర్తల బంధం బాగుండాలంటే ఒకరిపై మరొకరికి ప్రేమ ఉంటేనే సరిపోదు. సర్దుబాట్లు కావాలి. సమస్యల్ని అర్థం చేసుకునే ఓర్పు, వాటిని చాకచక్యంగా పరిష్కరించుకోగలిగే నేర్పు ఉండాలి. అప్పుడే కలకాలం సంతోషంగా ఉండొచ్చు.**

◗ ఉద్యోగాలు, పిల్లల చదువులు, ఇంటి పనులు.. చక్కపెట్టుకోవడంతోనే ఏళ్లు గడిచిపోతుంటాయి. ఈ క్రమంలో కొన్నాళ్ల జీవితం యాంత్రికంగానే సాగుతుంది. ఇలాంటప్పుడు అభద్రతతో పాటు, అలకలూ, గొడవలూ ఏర్పడుతుంటాయి. మరి ఈ పరిస్థితిని అధిగమించి సంతోషంగా ఉండాలంటే బాధలకీ, బాధ్యతలకీ దూరంగా కాసేపైనా ఏకాంతంగా గడపడానికి ప్రయత్నించండి. అప్పుడు కేవలం మీకోసం మీరే మాట్లాడుకోండి. ఇది మీ మధ్య ఉన్న అసంతృప్తులను దూరం చేస్తుంది.

◗ భార్యాభర్తలు అయినంత మాత్రాన ప్రతీది డిమాండ్ చేస్తూ మాట్లాడటం సరికాదు. అలాగని ప్రతిసారీ ఒకే విషయాన్ని ఎత్తిచూపడమూ సరికాదు. ఇద్దరి మధ్యా చోటు చేసుకున్న వాదన ఏదయినా సరే. అది నిజాయతీగా సాగాలి. స్పష్టత ఉండాలి. అయినప్పటికీ వాదన పెరుగుతోందనుకుంటే దానికి కొంత విరామ ఇవ్వండి. అప్పుడు మీకు ఆలోచనా శక్తి పెరుగుతందని.



ఈ గొడవల్ని ఇతరులతో చర్చించం కంటే ఏకాంతంగా కూర్చుని ఆలోచించడం వల్లే సులువుగా పరిష్కారమవుతాయి.

◗ సమస్య చిన్నదైనా.. భాగస్వామి చెబుతుంటే వినండి. పరిష్కారానికి సాయం చేయండి. పట్టించుకోకపోతే అది అహంగా మారొచ్చు. ఎదుటివారి బాధ మరింత పెరిగే ప్రమాదం ఉంది. అందుకే అవతిలివారు చెప్పేది పూర్తిగా వినడం మంచిది. ❑

# గోళ్లు పొడవుగా పెరగాలంటే..

గోళ్లు.. పొడవుగా అందంగా ఉండాలని ప్రతి అమ్మాయి కోరుకుంటుంది. కానీ కొందరిలో కొద్దిగా పెరగగానే విరిగిపోతుంటాయి. కొంతమందికి అసలు పెరగవు. దీంతో నెయిల్ పెయింట్ వేసుకోవలంటే ఇబ్బంది, గోళ్లను చక్కగా పెంచే ఈ ఐదు చిట్కాలు పాటించి చూడడి. గోళ్ల పెరుగుదలను ప్రోత్సహించడంలో ఆలివ్ ఆయిల్ ముందుంటుంది. దీనిలోని విటమిన్ 4 గోళ్లకు పోషణ అందించి చక్కగా పెరిగేలా చేస్తుంది. రాత్రి పడుకోబోయే ముందు కొద్దిగా ఆలివ్ ఆయిల్‌ను గోళ్లమీద రాసి



మర్దన చేయాలి. రోజూ ఇలా చేయడం వల్ల గోళ్లకు రక్తప్రసరణ చక్కగా జరిగి గోళ్లలో పెరుగుదల కనిపిస్తుంది.

టీస్పూను యాపిల్ సైడర్ వెనిగర్‌లో టీస్పూను వెల్లుల్లి తరుగు వేసి చక్కగా కలపాలి. ఈ మిశ్రమాన్ని గోళ్లపై రాసి పదినిమిషాల తరువాత కడిగేయాలి. క్రమం తప్పకుండా ఇలా చేస్తే గోళ్ల విరగకుండా చక్కగా పెరుగుతాయి.

వెల్లుల్లి రెబ్బను రెండు ముక్కలు చేసి గోళ్లపై పదినిమిషాలపాటు రుద్దాలి. కొద్ది రోజుల్లోనే గోళ్ల పెరుగుదల కనిపిస్తుంది. ఆరెంజ్ జ్యూస్‌ను గోళ్లకు పూతలా అప్లైచేసి పదినిమిషాలపాటు రుద్దాలి. తరువాత గోరువెచ్చని నీటితో కడిగేయాలి. ఇది గోళ్లను అందంగా పెరిగేలా చేస్తుంది. ఇవన్నీ చేయలేకపోతే కొబ్బరినూనెను గోళ్లపై రాసి రోజూ మర్దన చేయాలి. కొబ్బరినూనెలోని ఫ్యాటీ ఆమ్లాలు, ఇతర పోషకాలు గోళ్ల పెరుగుదలకు దోహద పడతాయి. ❑



# దోమల బెడదా !

**ఈ కాలంలో దోమలు బాగా పెరుగుతాయి. అవి కుట్టాయంటే డెంగీ, మలేరియా వంటివి వస్తాయని భయం. తరిమికంట్టే చిట్కాలివిగో..**

❖ నిమ్మకాయను కట్‌చేసి కొన్ని లవంగాలను అందులో గుచ్చాలి. వాటిని గదిలో లేదా హాల్‌లో పెట్టాలి. ఆ వాసనకు దోమలు ఇంట్లోకి రాకుండా ఉంటాయి.

❖ వెల్లుల్లి రెబ్బలను నీటిలో కొద్దిసేపు నానబెట్టాలి. మెత్తగా పేస్ట్‌చేసి, దాని రసాన్ని బాటిల్‌లో పోసి గదిలో స్ప్రే చేస్తే సరి. వెల్లుల్లిలో ఉండే సల్ఫర్ దోమలనే కాదు ఈగలు, కీటకాలను లోపలికి రానివ్వకుండా చేస్తుంది.

❖ కొన్ని కర్పూరం ముక్కలను వెడల్పాటి గిన్నెలో నీరు పోసి అందులో వేయండి. ఆ వాసనకు దోమలు బయట నుంచి ఇంటిలోనికి వచ్చే అవకాశం ఉండదు.

❖ పుదీనా మొక్కలను గదిలో కానీ, హాల్‌లోగానీ ఉంచండి. కూరలకు గూభాళింపు తెచ్చే దీని సువాసన దోమలకు గిట్టదు. మింట్ ఆయిల్‌ను తెచ్చుకొని కొబ్బరినూనెలో కలిపి ఒంటికి రాసుకున్నా మంచిదే. ❑



# పెసరపప్పుతో కాంతిమంతంగా..

పొట్టు ఉన్న పెసర పప్పుని నాలుగు టీస్పూన్లు తీసుకుని రెండు గంటలు నానబెట్టి పేస్టు చేయాలి. ఈ పేస్టులో టీస్పూను ఆరెంజ్ పీల్ పొడి, టీస్పూను గంధం పొడి వేసి చక్కగా కలపాలి. ఈ పేస్టుని ముఖానికి పూతలా వేసి పదినిమిషాలు ఆరనివ్వాలి. తరువాత కొద్దిగా నీటితో తడిచేసి మర్దన చేసి కడిగేయాలి. వారానికి మూడు సార్లు ఈ ప్యాక్ వేసుకుంటే ముఖం కాంతిమంతంగా అదంగా కనిపిస్తుంది. ❑



# ఇద్దరు భార్యలు ఎందుకంటే..

వినాయకుని వివాహం గురించి చక్కటి పౌరాణిక గాథ.. ప్రళయవేళ శ్రీ మహావిష్ణువు నాభినుండి వచ్చి తామరపువ్వుపై బ్రహ్మ అవతరించాడు. ప్రళయానంతరం విష్ణువు మేల్కొని జీవనసృష్టి కార్యకలాపాన్ని ప్రారంభించమని తన కొడుకైన బ్రహ్మను ఆదేశించాడు. బ్రహ్మ సృష్టి ఆరంభిచాడు. కానీ అంతా వక్రంగా వుంది. అప్పటికి ఎన్నో కల్పాలలో సృష్టి చేస్తూ వస్తున్న బ్రహ్మకు ఈ పరిణామం ఆశ్చర్యం కలిగించింది. ఆలోచనలో పడ్డాడు. అప్పుడు నారదుడు కార్యారంభానికి ముందు వినాయక పూజ చేయనందువల్లే ఈ వైకల్పికము వచ్చిందని గణేశ అర్చనం చేయమని బ్రహ్మకు బోధించాడు. బ్రహ్మ వినాయకునికై కఠోర తపస్సు చేశాడు. ప్రత్యేకమైన వినాయకుడు బ్రహ్మ అంతర్యాన్ని గ్రహించి జ్ఞానం, క్రియలనే శక్తులను ఉపాసించమని బోధించాడు. బ్రహ్మ ఆ ఉపాసన చేశాడు. అప్పుడు ఆ రెండు శక్తులు సిద్ధి, బుద్ధి అనే రూపాలతో ప్రత్యక్షమయ్యాయి. బ్రహమ్మ కోరిక మేరకు వారిరువురూ ఆయన కుమార్తెలుగా జన్మించారు. ఆ తరువాత బ్రహ్మ చేసిన సృష్టి సక్రమముగా కొనసాగింది. సిద్ధి బుద్ధులు యౌమనవతుల య్యారు. వారి వివాహం చేయాలని బ్రహ్మ సంకల్పించాడు. ఈఓగా నారదుడు కథ నడిపి సిద్ధిబుద్ధులు గణేవుని కోరుతున్నారని ఆయనకు చెప్పాడు. వినాయకుడు అంగీకరించాడు. తరువాత గణేశుడు మిమ్మల్ని కోరుతున్నాడని వారిద్దరికీ చెప్పాడు. బ్రహమ్మ సమక్షంలో వినాయకుడికి పెళ్లి జరిగింది. నూతన వధూవరులను ఆశీర్వదించి నారదుడు వినాయకునివైపు ఆశ్చర్యంగా చూశాడు. అతని అంతర్యాన్నిగ్రహించిన వినాకుడు నారదా! మా మధ్య కలహం వస్తుదని నీవు భావించావు. ఈ సిద్ధిబుద్ధి ఎవరోకాదు, నా అంతరంగిక శక్తులైన జ్ఞానం, క్రియ, అందుకే మేము మళ్ళీ ఒకటయ్యాం. నీ కలహ చింతన లోకోపకారమైంది. భవిష్యత్ మానవుడు సిద్ధిబుద్ధి సమేతుడనైన నన్ను ఆరాధిస్తే వారికి సమస్త విఘ్నాలు తొలగి సఖశాంతులు కలుగుతాయని చెప్పాడు. ఇది వినాయకుడి పెళ్ళికథ అంతర్యం.



ఆధ్యాత్మికం

# కళ్లు ఉబ్బినట్లుగా కనిపిస్తుంటే..



కొంత మందికి ఉదయం నిద్రలేవగానే కళ్లు ఉబ్బినట్లుగా కనిపిస్తాయి. అయితే చల్లటి నీటితో ముఖం శుభ్రం చేసుకోగానే ఉబ్బిన కళ్లు మళ్లీ మామూలుగా అయిపోతాయి. అయితే ఇలా చేసిన తర్వాత కూడా కళ్లు ఉబ్బినట్లుగానే ఉంటే ఏదో సమస్య ఉందని భావించాలంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో కొన్ని చిట్కాలు పాటించడం ద్వారా ఈ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చని వారు సూచిస్తున్నారు.

**. ఈ చిట్కాలతో...**

◗ నీటి శాతం అధికంగా ఉండేకూరగాయలు, పండ్లను ఆహారంలో భాగం చేసుకోవాలి.

◗ టీ, కాఫీ, కార్బొనేటెడ్ ఎనర్జీ డ్రింకులు, ఆల్కహాల్.. తదితర పానీయాలను తరచుగా తీసుకోవడం వల్ల కళ్లు ఉబ్బిపోయి అందవిహీనంగా తయారవుతాయి. కాబట్టి వాటికి సాధ్యమైనంత దూరంగా ఉండడం మంచిది.

◗ కొత్తిమీరను డైట్‌లో చేర్చుకోవడం వల్ల వేగంగా ఈ సమస్య నుంచి బయటపడచ్చు. ఎందుకంటే కొత్తిమీర మూత్ర పిండాల ద్వారా వ్యర్థ పదార్థాలు. మలినాలను వడపోసి బయటకు పంపించేస్తుంది. సూప్స్, సలాడ్లలో కొత్తిమీరను కలిపి తీసుకుంటే మరికొన్ని ఆరోగ్య ప్రయోజనాలు కూడా సొంతం చేసుకోవచ్చు. ఈ క్రమంలో దోసకాయ, కొత్తిమీర, టొమాటో.. తదితర పదార్థాలతో తయారుచేసిన జ్యూస్ తీసుకోవడం వల్ల ఉబ్బిన కళ్లనుంచి వేగంగా ఉపశమనం పొందవచ్చు. మరి ఆ జ్యూస్ తయారీ గురించి తెలుసుకుందాం.

**జ్యూస్‌కు కావాల్సిన పదార్థాలు :** దోసకాయ, వాము ఆకులు, టొమాటో, కొత్తిమీర-కొంచెం, నిమ్మరసం-టీస్పూన్

**తయారీ :** పైన పేర్కొన్న కూరగాయలన్నింటినీ ముందుగా శుభ్రంగా కడిగి చిన్న చిన్న ముక్కలుగా చేసుకోవాలి. అనంతరం మిక్సీలో వేసి జ్యూస్ లాగా తయారుచేసుకోవాలి. దీనికి నిమ్మరసాన్ని కలిపి వెంటనే తాగాలి.

ఇలా కొద్ది రోజుల పాటు క్రమం తప్పకుండా తాగితే ఉబ్బిన కళ్లు తిరిగి సాధారణ స్థితికి చేరుకుంటాయి. ఈ చిట్కాలు పాటించినా సమస్య తగ్గకపోగా. దురద, మంట, ఎరుపెక్కడం.. లాంటి సమస్యలు ఎదురవుతుంటే మాత్రం ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలి. ❑



# హైదరాబాద్ చేరిన వన్డే వరల్డ్‌కప్‌ట్రోఫీ



**హైదరాబాద్:** ప్రపంచదేశాలను చుట్టివచ్చిన వన్డే వరల్డ్‌కప్‌ట్రోఫీ హైదరాబాద్‌కు చేరుకుంది. కొన్ని రోజులక్రితమే భారత్‌లోకి వచ్చిన ట్రోఫీ ముందుగాచెన్నై వెళ్లింది. అక్కడ ట్రోఫీని తమిళనాడు సీఎం స్టాలిన్ ఆవిష్కరించారు. అక్కడినుంచి ఈట్రోఫీ హైదరాబాద్ వచ్చింది. ఇక్కడిప్రముఖ కట్టడం చార్మినార్‌ద్ద ట్రోఫీని ప్రదర్శించారు. చార్మినార్‌ముందుట్రోఫీ ఉన్న ఫోటోలు సోషల్‌మీడియాలో మరింత వైరల్ అయ్యాయి. పూర్తి భారత్ వేదికగా ఈ మెగా టోర్నీ జరుగుతోంది.

ఈ టోర్నీపై ఫ్యాన్స్ కూడా భారీ అంచనాలుపెట్టుకున్నారు. భారత్‌లో జరుగుతున్న ప్రపంచకప్‌లో టీమిండియా చెలరేగాలని, ట్రోఫీముద్దాడాలని ముచ్చటపడుతున్నారు. ఈక్రమంలోనే వరల్డ్‌కప్‌కోసం టీమిండియా కొత్తజెర్సీని కూడా తాజాగా ఆవిష్కరించారు. ఇక ట్రోఫీపరంగా హైదరాబాద్ వచ్చిన ట్రోఫీని వరల్డ్‌కప్ మ్యాచ్‌లుజరిగే వేదికలన్నింటిలోను తిప్పుతున్నారు. మొత్తం పదినగరాల్లో ప్రపంచకప్ మ్యాచ్‌లు జరుగుతున్న సంగతి తెలిసిందే. వచ్చేనెల ఐదునుంచి ప్రపంచకప్‌మ్యాచ్‌లు ప్రారంభం అవుతున్నాయి. తొలిమ్యాచ్‌లో గత కప్ ఫైనలిస్టులు న్యూజిలాండ్, ఇంగ్లండ్‌జట్లు తలపడతాయి. ఆస్ట్రేలియాతో చెన్నై వేదికగాజరిగే మ్యాచ్‌తోభారత్‌జట్టు తమ ప్రపంచకప్ జర్నీ ప్రారంభిస్తుంది. 14వతేదీ పాకిస్థాన్‌తో భారత్ తలపడుతుంది.

# బాబర్ ర్యాంకుపై కన్నేసిన శుభ్‌మన్‌గిల్





**న్యూఢిల్లీ:** టీమిండియా యువటైగర్ శుభ్‌మన్‌గిల్‌మంచి ఫామ్‌లో ఉన్నాడు. భారత్ తరపున ఈ ఏడాది ఎక్కువసెంచరీలుచేసిన ప్లేయర్‌గా నిలిచాడు. బంగ్లాదేశ్‌పై చేసిన సెంచరీ ఈ ఏడాది ఆతనికి ఆరోశతకం. ఆసియాకప్‌లో చెలరేగిన గిల్ ఈటోర్నీ టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఈ టోర్నీలో 75.50 సగటుతో 302 పరుగులుచేసిన గిల్ ఐసిసి వన్డే బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో కెరీర్ అత్యుత్తమంగా రెండోర్యాంకు చేరుకున్నాడు. భారత జట్టు ఆసియాకప్ విజయంలో గిల్ రాణింపుకూడా కీలకమే. ఇపుడు గిల్‌వన్డే ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్న పాక్ కెప్టెన్ బాబర్ ఆజమ్ రికార్డుపై కన్నేసాడు. ప్రస్తుతం గిల్‌వద్ద 814 రేటింగ్ పాయింట్లున్నాయి. బాబర్ 857 రేటింగ్‌తో టాప్ బ్యాటర్‌గా ఉన్నాడు. ప్రపంచకప్‌కు ముందు ఆసీస్‌తో భారత జట్టు మూడు వన్డేలు ఆడుతుంది. కానీ పాకిస్థాన్ ఎలాంటి సిరీస్ ఆడటంలేదు. దీనితో బాబర్‌ను పక్కకునెట్టి వన్డే బ్యాటర్లలో ఫస్ట్‌ప్లేస్‌కు రావడం ఖాయం అన్న అంచనాలుపెరిగాయి. మూడు వన్డేల్లో గిల్ తనస్థాఆమేరకు రాణించి కనీసం 200 పరుగులుచేయాలి. అప్పుడే బాబర్‌ను వెనుక్కునెట్టి వన్డేబ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో టాప్ స్పాట్ అందుకుంటాడు. శుక్రవారంనాడు భారత్ ఆసీస్ తొలి వన్డే జరుగుతుంది. ఈ సిరీస్‌లో తొలతి రెండు వన్డేలకు సీనియర్లు లేరు. భవిష్యత్తు కెప్టెన్‌గా భావిస్తున్న గిల్ ఆసీస్ మూడు వన్డేల్లో చెలరగాలని ఫ్యాన్స్ మద్దతిస్తున్నారు.




## మూడు వన్డేల సిరీస్‌కు ఈ ఇద్దరు ఆసీస్ బ్యాటర్లు దూరం

**మొహాలి:** మూడు వన్డేల సిరీస్‌లోభాగంగా భారత్‌తో జరగనున్న తొలి వన్డేకు ముందు ఆస్ట్రేలియాకు బిగ్‌షాక్ తగిలింది. ఆ జట్టు స్టార్ ఆల్‌రౌండర్ గ్లెన్ మ్యాకర్స్‌వెల్,మిచెల్‌స్టార్క్ తొలివన్డేకు దూరం అయ్యారు. ఈ విషయాన్ని జట్టు కెప్టెన్ ప్యాట్‌కమిన్స్ స్వయంగా వెల్లడించాడు. ఫిట్‌నెస్ సమస్యల నేపథ్యంలో ఇద్దరూ తొలివన్డేకు రావడంలేదని కమిన్స్ చెప్పాడు. వన్డే ప్రపంచకప్‌కుముందు మూడు వన్డేల సిరీస్ రెండుజట్లకు సన్నాహకంగా ఉపకరిస్తోంది. ఈసిరీస్‌లోభాగంగా తొలిమ్యాచ్ మొహాలి వేదికగా శుక్రవారం జరుగుతుంది. ఈ ఏడాదిజులైలో ఇంగ్లండ్‌తోజరిగిన యాషెస్ సిరీస్ సందర్భంగా మిచెల్ స్టార్క్ భుజానికి గాయం అయింది. 23 వికెట్లతో ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్ అవార్డు అందుకున్న ఆతను భుజగాయంతో జట్టుకు దూరం అయ్యాడు. దక్షిణాఫ్రికా పర్యటనకు కూడా దూరంగానే ఉన్నాడు. ప్రపంచకప్ నేపథ్యంలో భారత్‌తో సిరీస్‌కు ఆతడిని ఎంపికచేయగా తొలి మ్యాచ్ ఆడటంలేదని ప్యాట్‌కమిన్స్ స్పష్టంచేసాడు. తొలతి వన్డేనేపథ్యంలో మాట్లాడిన కమిన్స్ ముందస్తు చర్యల్లోభాగంగానే స్టార్క్, మ్యాక్స్‌వెల్‌లను ఆడించడంలేదన్నాడు. తర్వాత మ్యాచ్‌ల్లో మాత్రమే ఆడించాలనుకుంటున్నట్లు చెప్పాడు. మ్యాచ్‌వెల్‌ది కూడా ఇదేపరిస్థితి అన్నాడు. ఇక స్టార్క్ నెట్‌లో కూడా బౌలింగ్‌చేస్తున్నాడని తెలిపాడు. భారత్ వేదికగాజరిగిన వన్డేసిరీస్‌లో స్టార్క్ అత్యంత ఎక్కువ వికెట్లుతీసిన కీపర్‌గా నిలిచాడు.

## డచ్‌జట్టు నెట్‌బౌలర్‌గా
# స్విగ్గీ డెలివరీబాయ్





**బెంగళూరు:** క్రికెటర్‌గా సత్తా చాటుకోవాలన్న కల సాకారంచేసుకునేందుకు స్విగ్గీడలో ఫుడ్ డెలివరీ ఏజెంట్‌గా పనిచేస్తున్న యువకుడి కల సాకారమైంది. 29 ఏళ్ల లోకేష్‌కుమార్ భారత గడ్డపై వరల్డ్‌కప్ ఆడనున్న నెదర్లాండ్స్ జట్టుకునెట్‌బౌలర్‌గా ఎంపికయ్యాడు. బెంగళూరు శివార్లలోని ఆలూరులో ప్రపంచకప్‌కోసం సన్నద్ధం అవుతున్న డచ్ జట్టుకు లోకేశ్ తనవంతు సాయం చేస్తున్నాడు. ప్రపంచకప్‌కోసం ప్రాక్టీస్ చేసేందుకు తమకు నెట్‌బౌలర్లు కావాలని డచ్‌జట్టుప్రకటన ఇచ్చింద.ఇ గంటకు 120 కిలోమీటర్లకుపైగా వేగంతో బంతులేసే పేసర్లు, మిస్టరీ స్పిన్నర్లు కావాలని నెదర్లాండ్స్ బోర్డు ఇచ్చినన రపకటనకుమంచి స్పందన వచ్చింది. భారత్‌నుంచి పదివేలమంది తమ బౌలింగ్ వీడియోలను డచ్‌టీమ్‌కోరినట్లుగా దరఖాస్తులతోపాటు పంపించారు. నెదర్లాండ్స్ మేనేజ్‌మెంట్ వాటన్నింటినీపరిశీలించి నలుగురిని నెట్‌బౌలర్లుగా ఎంపికచేసింది.చ వారిలో హేమంత్‌కుమార్, రాజమణిప్రసాద్ లెఫ్ట్ ఆర్మ్ పేసర్లు కాగా హర్షశర్మ లెఫ్ట్ ఆర్మ్‌ఆర్థోడాక్స్ బౌలర్. చెన్నైకి చెందిన లోకేష్ కుమార్ మిస్టరీ స్పిన్నర్. ఎనిమిదేళ్లక్రితం పేసర్‌గా కెరీర్‌ప్రారంభించిన లోకేష్ అనంతరం మిస్టరీ స్పిన్నర్‌గా మారాడు. ఐపిఎల్‌లో ఆడాలనే పట్టుదలతో తమిళనాడు క్రికెట్ అసోసియేషన్ తరపున నాలుగేళ్లుగా ఐదో డివిజన్‌కు ఆడుతున్నాడు. ఫోర్త్ డివిజన్‌లో ఆడేందుకు ఇటీవలే రిజిస్టరుచేసుకున్నాడు. నెదర్లాండ్స్ బోర్డు తనను నెట్‌బౌలర్‌గా ఎంపికచేయడంపై లోకేష్ సంతోషం వ్యక్తంచేసాడు. తన ప్రతిభకు గుర్తింపు లభించిందని, డచ్‌జట్టులోచేరిన తనను నెదర్లాండ్స్ సభ్యులు సాదరంగా ఆహ్వానించారన్నాడు. నెట్స్‌లో బౌలింగ్ సెషన్ ప్రారంభానికి ముందు ఇండక్షన్ సెషన్ జరిగిందన్నాఆడు. ఇది నీజట్టు స్వేచ్ఛగా ఉండమని డచ్‌క్రికెటర్లు తనకు సూచించారన్నారు.

## ఆసియా క్రీడల్లో సెమీస్‌కు చేరిన
# మహిళా క్రికెట్ జట్టు



**హ్యాంగ్జౌ:** ఆసియాగేమ్స్‌లోభారత మహిళా క్రికెట్‌జట్టు సెమిఫైనల్‌కు చేరింది. మలేసియాలో గురువారం జరగాల్సిన క్వార్టర్‌ఫైనల్‌మ్యాచ్ వర్షం కారణంగా రద్దవడంతో ఇరుజట్లకు చెరోపాయింట్ లభించింది. మలేసియాకంటే భారత జట్టు ర్యాంక్‌మెరుగ్గా ఉండటంతో సెమీఫైనల్ బెర్త్ దక్కింది. ఆదివారం పాకిస్థాన్ జట్టుతో భారత్ సెమీఫైనల్‌వన్ ఆడే ఛాన్స్ ఉంది. ఇండోనేసియా వమిళలతోజరిగే మ్యాచ్‌లో పాకిస్థాన్ మహిళల టీమ్ విజయం సాధిస్తే సెమిఫైనల్‌చేరుతుంది. ఓడితేమాత్రం ఇండోనేసియా సెమీఫైనల్‌కు వస్తుంది. వర్షం కారణంగా భారత్‌మలేసియా జట్లమ్యాచ్‌ను 15 ఓవర్లకు కుదించారు. మ్యాచ్‌లో టాస్‌గెలతిచినమలేసియా టీమ్ ఫీల్డింగ్ ఎంచుకోగా భారత్‌ముందుగా బ్యాటింగ్‌చేసింది. షెఫాలీవర్మ 39 బంతుల్లో నాలుగుఫోర్లు ఐదు సిక్స్‌లతో 67 పరుగులుచేసింది. అర్థసెంచరీతో సత్తా చాటడంతో భారత్ నిర్ణీత 15 ఓవర్లలో రెండు వికెట్లకు 173 పరుగులుచేసింది. షెఫాలీకి తోడుగా జెమీమా రోడ్రిగ్స్ 29 బంతుల్లో ఆరుఫోర్లతో 47 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచింద.ఇ రిచాఘోష్ ఏడు బంతుల్లో మూడుఫోర్లు సిక్స్‌తో 21 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచింది. స్మృతి మంధాన 16 బంతుల్లో ఐదు ఫోర్లతో 27 పరుగులుచేసి పర్వాలేదనిపించింది. మలేసియా బౌలర్లలో మహిరా ఇజ్జాతీ, ఇస్మాయిల్‌మాస్ ఎలీసా తలో వికెట్‌తీసారు. అనంతరం బ్యాటింగ్‌చేపట్టిన మలేసియా జట్టుకు వర్షం అడ్డంకిగా మారింది. ఎంతకు తగ్గకపోవడంతో అంపైర్లు ఆటను రద్దుచేసి చెరొకపాయింట్‌కేటాయించారు.

## ఆర్సీబీ మహిళా జట్టుకోచ్‌గా
# ల్యూక్ విలియమ్స్

**బెంగళూరు:** రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వుమన్స్‌ప్రీమియర్ లీగ్ 2024 సీజన్‌కుముందు తమ మహిళాజట్టుకోచ్‌గా ఆసీస్ మాజీ ఫస్ట్‌క్లాస్‌క్రికెటర్ ల్యూక్ విలియమ్స్‌ను నియమించుకుంది. అంతర్జాతీయ క్రికెట్ అనుభవం లేకపోయినాల్యూక్ విలియమ్స్‌కు కోచ్‌గా మంచి రికార్డుఉంది. ప్రపంచ వ్యాప్తంగా అనేక ఫ్రాంచైజీలకు కోచ్‌గా సేవలందించాడు. ఆసీస్ వేదికగా జరిగే మహిలల బిగ్‌బాష్ లీగ్ అడిలైడ్‌స్ట్రైకర్స్‌కు నాలుగుసీజన్లపాటు విలియమ్స్ కోచ్‌గా వ్యవహరించాడు. ఇంగ్లండ్ వేదికగాజరిగే ది హండ్రెడ్ లీగ్‌లోనూ సదరన్‌బ్రేవ్ జట్టుకు అసిస్టెంట్‌కోచ్‌గాపనిచేసాడు. ఆసీస్ జాతీయ మహిళల క్రికెట్‌లీగ్‌లో సౌత్ ఆస్ట్రేలియాన్ స్కార్పియన్స్ జట్టుకోచ్‌గాపనిచేసాడు.డబ్ల్యుపిఎల్ అరంగేట్రసీజన్‌లో స్మృతి మంధాన సారథ్యంలోని ఆర్సీబీ దారుణంగా విఫలం అయింది. 8 మ్యాచ్‌ల్లో రెండు మాత్రమే గెలిచింది. చెత్తప్రదర్శనవల్ల తొలిసీజన్‌లో టీమ్ హెడ్‌కోచ్‌గా ఉన్న బెన్ సాయర్‌పై ఆర్సీబీ వేటువేసింది. ఆతనిస్థానాన్ని ల్యూక్ విలియమ్స్‌తో భర్తీచేసింది. తొలి టైటిల్‌ను ముంబయి ఇండియన్స్ మహిళా టీమ్ గెలిచింది. హర్మన్‌ప్రీత్ కెప్టెన్సీలోనిముంబయి ఇండియన్స్ టీమ్ అసాధారణప్రదర్శనతో ట్రోఫీనిముద్దాడింది. తొలిసీజన్‌పరాజయం నేపథ్యంలో టీమ్‌ప్రక్షాళనకు దిగిన ఆర్సీబీ ముందుగా హెడ్‌కోచ్‌పైవేటువేసింది.



# ఇఎంఎస్ లిస్టింగ్ భేష్

**ముంబై, సెప్టెంబరు 21:** ఇఎంఎస్ లిమిటెడ్ గురువారం మార్కెట్లోకి అడుగుపెట్టింది. దాదాపు 33శాతం ప్రీమియం ధరకు దూకుడు లిస్టింగ్ నమోదైంది. ఇన్వెస్టరులన తొలిరోజు మంచి సంపదను పొందారు. ఎన్ఎస్ఇలో కంపెనీ షేర్లు రూ.282.05 ధరకు లిస్ట్ అయ్యాయి. కంపెనీ ఐపిఒలో షేర్లను రూ.211 రేటుకు కేటాయించింది. 33.7శాతం ప్రీమియంధరకు లిస్టింగ్ కావడంతో ఇన్వెస్టర్లు ఒక్కో షేరుపై రూ.71.05 భారీ లాభాన్ని పొందారు. కంపెనీ నీటి సరఫరా, వ్యర్థ జలాల సేకరణ, శుద్ధి వ్యాపారంలో నిమగ్నమై ఉంది. ఇఎంఎస్ ఐపిఒ సెప్టెంబరు 8-12 వరకు సబ్‌స్క్రిప్షన్ కోసం తెరిచి ఉంది. ఇన్వెస్టర్ల నుంచి విశేష స్పందన రావడంతో ఐపిఒ 76.21 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. ఇఎంఎస్ లిమిటెడ్ ఐపిఒ రిటైల్ కోటా 30.55 సార్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కొనుగోలుదారుల కోటా 149.98 రెట్లు, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోటా 84.39 రెట్లు సబ్‌స్క్రిప్షన్‌ను పొందింది. ఇఎంఎస్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూ మొత్తం పరిమాణం రూ.321.24 కోట్లుగా ఉంది. రిటైల్ ఇన్వెస్టర్లు ఇఎంఎస్ లిమిటెడ్ ఐపిఒలో కనీసం ఒకలాట్, గరిష్టంగా 13 లాట్‌ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఒక్కో లాట్‌లో కంపెనీ 70 షేర్లను విక్రయించింది. అంటే ఎవరైనా కంపెనీ ఐపిఒలో పాల్గొనాలంటే కనీసం రూ.14,770 ఇన్వెస్ట్ చేయాల్సి ఉంది. 33.43శాతం లాభం లెక్కన చూస్తే ఈ పెట్టుబడి రూ.19,708కి చేరింది. దీంతో ఒక్కో లాట్‌పై తొలి ట్రేడింగ్‌లోనే రూ.4,938 లాభాన్ని ఆర్జించారు. ఈ ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను నిర్వహణ మూలధనం సహా సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనున్నట్లు ఇఎంఎస్ లిమిటెడ్ వెల్లడించింది. మురుగు, నీటి శుద్ధి ప్లాంట్‌ల నెట్‌వర్క్‌ను నిర్మించడం సహా ఇతర సంబంధిత ప్రాజెక్టులను ఈ కంపెనీ చేపడుతుంటుంది. ఉత్తరప్రదేశ్, బీహార్, ఉత్తరాఖండ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో ఈ కంపెనీ ప్రాజెక్టులుచేపట్టింది. గత 13యేళ్లలో ఈ కంపెనీ 67 ప్రాజెక్టులను పూర్తిచేసింది. ప్రస్తుతం 18 ప్రాజెక్టులు నిర్మాణ దశలో ఉన్నాయి. వీటి విలువ రూ.1,775 కోట్లు, మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆస్తుల విలువ రూ.638 కోట్లు, ఆదాయం రూ.543 కోట్లు, పన్నుల తర్వాత లాభం రూ.108 కోట్లుగా నమోదైంది.

# సెన్సెక్స్, నిఫ్టీలకు కెనడా ఎఫెక్ట్

**ముంబై, సెప్టెంబరు 21:** వరుసగా దేశీయ స్టాక్ మార్కెట్లు మూడో సెషన్ అయిన గురువారం కూడా భారీ నష్టాలను చవిచూశాయి. ఈ క్రమంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ విలువ రూ.68వేల కోట్లు కరిగిపోయింది. మార్కెట్లు ముగిసే సమయంలో బెంచ్ మార్క్ సూచి సెన్సెక్స్ 571 పాయింట్లు క్షీణించి 66,230 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 159 పాయింట్లు నష్టపోయి 19,742.35 పాయింట్ల వద్ద నిలిచింది. ఇదే క్రమంలో అత్యధికంగా నిఫ్టీ బ్యాంకు సూచి 761 పాయింట్లు, నిఫ్టీ మిడ్ క్యాప్ సూచి 359 పాయింట్లను కోల్పోయాయి. ప్రస్తుతం రేట్లు పెంచనప్పటికీ, యేడాది చివరి నాటికి పెంపులు ఉంటాయని ఫెడ్ పంపిన సంకేతాలు ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లను అతలాకుతలం చేశాయి.




ఆ ప్రభావం దేశీయ మార్కెట్లలోనూ కనిపించింది. ఎన్ఎస్ఇలో అదానీ పోర్ట్స్, టెక్ మహీంద్రా, డాక్టర్ రెడ్డీస్, ఏసియన్ పెయింట్స్, ఎయిర్‌టెల్, బిపిసిఎల్, ఇన్ఫోసిస్, బ్రిటానియా, యుపిఎల్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఎల్అండ్‌టి, అపోలో హాస్పిటల్స్, హిండాల్కో, టైటాన్ కంపెనీ, టాటా కన్జూమర్ కంపెనీల షేర్లు లాభాల్లో ముగిసాయి. ఆటో, బ్యాంకింగ్, ఫార్మా రంగాల సూచీలు 1-2శాతం మేర నష్టాలను నమోదు చేశాయి. ఈ క్రమంలో మహీంద్రా అండ్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంకు, సిప్లా, ఎస్‌బిఐ, ఇండస్ ఇండ్ బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్, హీరో మోటో కార్ప్, కోటాక్ మహీంద్రా, బజాజ్ ఆటో, గ్రాసిమ్ ఇండియా, బజాజ్ ఫిన్ సర్వ్, టాటా మోటార్స్, కోల్ ఇండియా, ఎల్‌టిఐఎం, యాక్సిస్ బ్యాంకు, పవర్ గ్రిడ్‌కార్పొరేషన్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఐటిసి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఎన్‌టిపిసి వంటి కంపెనీల షేర్లు నష్టాలను చవిచూశాయి. కెనడాలో భారత్ వీసా సర్వీసులను నిలిపివేసింది. దీంతో కెనడాలో ఈ సేవలను అందిస్తున్న బిఎల్ఎస్ ఇంటర్నేషనల్ తాత్కాలికంగా తమ సేవలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఫలితంగా కంపెనీ షేర్లు గురువారం 2.43 శాతం క్షీణించి రూ.263.40 వద్ద నిలిచింది. ఎల్‌టిఐమైండ్‌ట్రీకి చెందిన అమెరికా అనుబంధ సంస్థ క్యాలాజిక్ టెక్ తమ కార్యకలాపాలను నిలిపివేసింది. దీంతో కంపెనీ షేరు 1.43 శాతం క్షీణించి రూ.5,395 వద్ద నిలిచింది. భవిష్యత్‌లో బలమైన వృద్ధి అంచనాల నేపథ్యంలో కెఎస్‌బి లిమిటెడ్ షేరు 13.45 శాతం పెరిగి రూ.3,120 వద్ద నిలిచింది.

# గూగుల్‌పై కోర్టుకెక్కిన మహిళ..

**వాషింగ్టన్, సెప్టెంబరు 21:** టెక్ దిగ్గజం గూగుల్‌కు ఈ యేడాది అంతగా బాగున్నట్లు లేదు. ఎన్నో రకాల కేసులతో ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఇప్పటి వరకు ప్రభుత్వాలు, ప్రత్యర్థి కంపెనీలు గూగుల్‌పై దావాలు వేశాయి. కాగా ఇప్పుడు ఓ వ్యక్తి మరణానికి ఆ సంస్థే కారణమంటూ మృతుడి కుటుంబం కోర్టు మెట్లెక్కింది. భారతీయులతో పాటు ప్రపంచవ్యాప్తంగా నావిగేషన్ సేవల కోసం గూగుల్ మ్యాప్స్ వినియోగిస్తూ ఉంటాం. ఒక్కోసారి గూగుల్ చూపించే దారులు చూసి పిచ్చెక్కుతుంది. అయితే అమెరికాలోని నార్త్ కరోలినాకు చెందిన ఓ వ్యక్తి, గూగుల్ మ్యాప్స్ ఫాలో అవుతూ కారు నడిపాడు. అదికాస్తా కూడిపోయిన వంతెనపైకి తీసుకెళ్లడంతో ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన ఆధారంగా మృతుడి కుటుంబం గూగుల్‌పై వేక్ కౌంటీ సుపీరియర్ కోర్టులో దావా వేసింది. సాంకేతిక దిగ్గజం నిర్లక్ష్యం కారణంగానే ఈ మరణం సంభవించిందని వాదిస్తోంది. వంతెన కూడిపోవడం గురించి గూగుల్‌కు సమాచారం అందినా, తన నావిగేషన్ సిస్టమ్‌ను అప్‌డేట్ చేయడంలో విఫలమైందని ఆరోపించింది. తొమ్మిదేళ్ల క్రితం కుప్పకూలి, మరమ్మతుకు నోచుకోని వంతెనను దాటమని గూగుల్ మ్యాప్స్ సూచించడంపై మృతుడి భార్య ఆవేదన వ్యక్తం చేసింది. ఈ రూట్‌కు సవరణ చేయాల్సిందిగా 2020లో మరో యూజర్ ఇ-మెయిల్ సైతం పంపించినట్లు దావాలో పేర్కొంది. దానిని స్వీకరించి, సమీక్షిస్తున్నట్లు గూగుల్ రిప్లై కూడా ఇచ్చినట్లు వెల్లడించింది. ప్రస్తుతం ఈ వ్యాజ్యాన్ని రివ్యూ చేస్తున్నట్లు గూగుల్ ప్రతినిధి తెలిపారు.

# ఇన్ఫోసిస్‌లో కొత్త వింగ్ టెక్ ఆర్మీ..

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** ఇప్పటి వరకు లేఆఫ్స్‌తో ఉద్యోగులను హడలెత్తించిన టెక్ కంపెనీలు, ఇప్పుడు సిబ్బంది స్కిల్ అప్‌గ్రేడేషన్‌పై దృష్టిసారించాయి. దేశీయ ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్ తన ఉద్యోగులకు గుడ్ న్యూస్ అందించింది. లేటెస్ట్ టెక్నాలజీపై ట్రైనింగ్ ఇచ్చేందుకు రెడీ అయింది. ప్రస్తుతం ఎక్కడ చూసినా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాజ్యమేలుతోంది. వివిధ కంపెనీలు ఏఐ వైపు అడుగులేస్తున్న తరుణంలో, ఇన్ఫోసిస్ కీలక నిర్ణయం తీసుకుంది. తన 50వేల మంది సిబ్బందికి ఏఐ సాంకేతికతపై శిక్షణతో పాటు సర్టిఫికేషన్ ఇవ్వనుంది. ఇందుకోసం ఎన్‌విఐడిఐఎతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. 'ప్రపంచవ్యాప్తంగా ఉన్న మా క్లయింట్ల అవసరాలకు తగిన విధంగా ఇన్ఫోసిస్ రూపాంతరం చెందుతోంది. సంక్లిష్టమైన ఏఐ యూజ్ కేసెస్ ద్వారా వారి వ్యాపార విలువను పెంచేందుకు ఉత్పాదక ఏఐ నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలని భావిస్తున్నాం' అని ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకులు నందన్ నీలేకని తెలిపారు. ఇందుకోసం ఎన్‌విఐడిఐఎ ఉత్పాదక ఏఐపై ఉద్యోగులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.



ఎన్‌విఐడిఐఎకు చెందిన ఏఐ సాంకేతికతతో మా టెక్నాలజీని కలపడం ద్వారా 50వేల మంది ఎండ్ టు ఎండ్ ఇండస్ట్రీ లీడింగ్ ఏఐ ఆర్మీని రూపొందించాలని భావిస్తున్నట్లు ఇన్ఫోసిస్ చైర్మన్ చెప్పారు. ఇది కాస్తా భవిష్యత్తులో ఇన్ఫోసిస్ లాభాలను పెంచడంతో పాటు తమ ఎంటర్‌ప్రైజెస్ వేగమైన అభివృద్ధికి తోడ్పడుతుందని ఎన్‌విఐడిఐఎ వ్యవస్థాపకులు జెన్సన్ హౌవాంగ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# అమెరికాతో ఇండియా భారీ ఆటోమోటివ్ డీల్..

**వాషింగ్టన్, సెప్టెంబరు 21:** సంప్రదాయ పెట్రోల్, డీజిల్ వాహనాల వినియోగం నుంచి ఎలక్ట్రిక్, హైడ్రోజన్ ఆధారిత వెహికల్స్ వైపుభారత్ శరవేగంగా దూసుకెళ్తోంది. ఇందులో భాగంగా అగ్రరాజ్యం అమెరికాలో ఓ భారీ ఒప్పందం చేసుకుంది. ఇండియన్ ఆటోమోటివ్ ఇండస్ట్రీలో ఇదో పెద్ద ముందుడగుగా నిపుణులు భావిస్తున్నారు. మేడ్ ఇన్ ఇండియా ఎలక్ట్రిక్ బస్సులు, భారతీయ రోడ్లపై త్వరలోనే విరివిగా చక్కర్లు కొట్టనున్నాయి. ఆటోమోటివ్ పరిశ్రమకు ఊతమివ్వడంలో భాగంగా తమతో కలిసి 10వేల ఇ-బస్సులను తయారు చేయనున్నట్లు యుఎస్ ఎంబసీ ఓ ప్రకటనలో తెలిపింది. తద్వారా ప్రజా రవాణా వ్యవస్థ మెరుగుపడడంతో పాటు కర్బన్ ఉద్గారాలు, పలురకాల కాలుష్యాలకూ చెక్‌పెట్టవచ్చని పేర్కొంది. గత నెలలో ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ ఎలక్ట్రిక్ బస్సుల గురించి చర్చ జరిగింది. 'పిఎం-ఇబస్' పేరిట పబ్లిక్ పార్టనర్షిప్ (పిపిపి) విధానంలో 10వేలఇ-బస్సులను సిటీల్లో తిప్పేందుకు నిర్ణయించారు. ఈ పథకం వ్యయం 57,613 కోట్లు కాగా, అందులో 20వేల కోట్లను కేంద్రం అందించనుంది. 10యేళ్ల పాటు ఈ సర్వీసులకు మద్దతు ఇవ్వడానికి కూడా మోడీ సర్కారు అంగీకరించింది. 3లక్షలు అంతకంటే ఎక్కువజనాభా ఉన్న నగరాలు, కేంద్రపాలిత ప్రాంతాలతో పాటు ఈశాన్య, కొండ ప్రాంత రాష్ట్రాల్లోని రాజధాని నగరాలను ఈ పథకం కవర్ చేస్తుంది. ఇందులో వ్యవస్థీకృత బస్సు సేవలులేని నగరాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఇక దీని ద్వారా సుమారు 55వేల మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా.



# ఎయిరిండియా సెక్యూరిటీ చీఫ్‌పై వేటు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** ప్రయాణికుల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తేలేదని తేల్చి చెబుతూ, ఎయిరిండియాకు డిజిసిఎ కఠిన సందేశం పంపింది. ఈ విషయంలో కొన్ని లోపాలను గుర్తించి ఎయిరిండియా భద్రతా విభాగాధిపతిపై నెలరోజుల పాటు సస్పెన్షన్ వేటు వేసింది. జులై 25-26 మధ్య ఎయిరిండియాలో తనిఖీలు నిర్వహించినట్లు డిజిసిఎ తెలిపింది. అంతర్గత ఆడిట్, ప్రమాద నివారణ, తగినంత మంది సాంకేతిక నిపుణులు వంటి అంశాల్లో ఎయిరిండియా ఏ మేరకు నిబంధనలు పాటిస్తుందో పరిశీలించినట్లు పేర్కొంది. ప్రమాదాల నివారణ విషయంలో కొన్ని లోపాలను గుర్తించింది. అలాగే సాంకేతిక నిపుణుల సంఖ్య కూడా నిబంధనలకు అనుగుణంగా లేదని వెల్లడించింది. మరోవైపు అంతర్గతంగా కంపెనీ చేపట్టాల్సిన కొన్ని తనిఖీల్లో కూడా బాధ్యతారాహిత్యంగా వ్యవహరించినట్లు గమనించింది. దీనిపై కంపెనీకి షోకాజ్ నోటీసులు జారీచేసినట్లు తెలిపింది. నోటీసులపై ఎయిరిండియాలోని ఆయా విభాగాధిపతులు స్పందించి నట్లు డిజిసిఎ వెల్లడించింది. వాటిని సమీక్షించిన తర్వాత ఎయిరిండియా సేఫ్టీ చీఫ్‌పై నెలరోజుల పాటు సస్పెన్షన్ వేటు వేసినట్లు పేర్కొంది. ప్రయాణికుల భద్రతకు డిజిసిఎ అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పౌరవిమానయాన శాఖ మంత్రి జ్యోతిరాధిత్య సింధియా గత యేడాది ఈ సందర్భంలో తెలిపారు. ఈ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.



# వాణిజ్యం

## కియా సెల్టోస్, కారెన్స్ ధరల పెంపు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** ప్రముఖ వాహన తయారీ సంస్థ కియా ఇండియా కొన్ని కార్ల మోడళ్ల ధరలను పెంచనుంది. కొత్త ధరలు అక్టోబరు 1 నుంచి అమల్లోకి రానున్నాయి. సెల్టోస్, కారెన్స్ ధరలను రెండుశాతం మేర పెంచుతున్నట్లు కంపెనీ ఓ ప్రకటనలో పేర్కొంది. ఎంట్రీ లెవెల్ మోడల్ అయిన సోనెట్ ధరను మాత్రం సవరించలేదు. కియా ఇండియా చివరిసారి ఈ యేడాది ఏప్రిల్‌లో ధరలను పెంచింది. కొత్త కర్బన ఉద్గారాలకు అనుగుణంగా కార్లను అప్‌గ్రేడ్ చేసిన నేపథ్యంలో అప్పుడు ధరలను సవరించింది. ముడి సరుకుల ధరలు పెరగడంతో పాటు కొత్త సెల్టోస్‌లో అదనపు



ఫీచర్ల కారణంగానే తాజాగా ధరలను పెంచాల్సి వస్తోందని కియా ఇండియా సేల్స్, మార్కెటింగ్ విభాగాధిపతి హర్దీప్ ఎస్ బ్రార్ తెలిపారు.

## భారీగా పెరిగిన కందిపప్పు ధరలు..



**ముంబై, సెప్టెంబరు 21:** పెరుగుతున్న నిత్యావసరాల ధరలు సామాన్య ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. మొన్నటి వరకు టమాట ధరలు పెరిగి చుక్కలు చూపించగా, తాజాగా కంది పప్పు ధరలు అమాంతం ఆకాశానికి పెరిగాయి. కేజీ కందిపప్పు 150 రూపాయలుగా ఉండగా, ఇప్పుడు ఏకంగా రూ.50 పెరిగి 200 రూపాయలకు చేరింది. దీంతో సామాన్య, పేద ప్రజలకు కందిపప్పు అందని ద్రాక్షలా మారి పోయింది. ఇప్పటికే కరెంట్ ఛార్జీలు, పెట్రోల్, నిత్యావసర సరుకుల ధరలు పెరుగుదలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు కందిపప్పు ధర పెరిగి షాక్ ఇచ్చిందనే చెప్పుకోవాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పెరుగుదలను ఎలా నియంత్రిస్తాయో వేచిచూడాలి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.